


www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక




సోమవారం 25 డిసెంబర్ 2023 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 06 సంచిక : 279 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## 18 గంటలు పని చేయండి..

# లేదంటే తప్పుకోండి..

### తెలంగాణ స్వేచ్ఛను హరిస్తే సహించం

### ఐఏఎస్, ఐపీఎస్‌లకు సీఎం రేవంత్‌రెడ్డి వార్నింగ్

**హైదరాబాద్, డిసెంబర్ 24 (అక్షరం న్యూస్)**
ప్రభుత్వం చాలా ఓపెన్ మైండ్‌తో ఉంది. అధికారులు ఇచ్చే సలహాలు, సూచనలు కూడా ప్రభుత్వం తీసుకుంటుంది. అలాగే, ప్రతీ ఒక్కరూ పని చేయాల్సిందే. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు రోజుకు 18 గంటలు పని చేయండి.. పని చేయడం కుదరదనుకుంటే బాధ్యతల నుంచి తప్పుకోండి.. పనిచేయడం ఇష్టం లేని వాళ్లు సీఎస్, డీజీపీకి చెప్పి తప్పుకోండి.. బాధ్యత తీసుకుంటే పూర్తి స్థాయిలో నిర్వర్తించాలి అని సి ఎం రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణలో కలెక్టర్లు, ఎస్పీలతో రేవంత్ రెడ్డి నేడు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా సీఎం రేవంత్ కీలక ఆదేశాలు జారీ చేశారు. అక్రమార్కులపై చర్యలు తీసుకునేందుకు పోలీసులకు పూర్తి స్వేచ్ఛను

➤ మిగతా 2లో..



#### ఆరు గ్యారెంటీలపై మంత్రి పొంగులేటి

## కీలక ప్రకటన



**హైదరాబాద్, డిసెంబర్ 24 (అక్షరం న్యూస్)**
రాష్ట్రంలో ఆరు గ్యారెంటీల అమలుపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కీలక ప్రకటన చేశారు. డిసెంబర్ 28 వ తేదీ నుంచి జనవరి 6వ తేదీ వరకు ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. వీటిలో ఆరు గ్యారెంటీలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలిపారు. అర్హత ఉన్న వారు గ్రామసభల్లో అధికారులకు దరఖాస్తులు అందజేయాలని సూచించారు. దరఖాస్తులు అందజేసిన తర్వాత ప్రజలకు అధికారులు ఒక రశీదు ఇస్తారని పేర్కొన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరి దగ్గర దరఖాస్తులు తీసుకుంటామని స్పష్టం చేశారు.మీకు ఇచ్చిన టైమ్‌లో అప్లికేషన్లు ఇవ్వలేకపోయినా.. ఆనాడు రద్దీ ఉండటం వల్ల దరఖాస్తులు ఇవ్వలేతే టెన్షన్ పడక్కర్లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆ గ్రామంలో సంపూర్ణంగా అర్హులైన ప్రతి ఒక్కరి నుంచి అప్లికేషన్ తీసుకుంటామని స్పష్టం చేశారు. గ్రామసభలకు వచ్చే వారి నుంచి చిత్తశుద్ధితో దరఖాస్తులు తీసుకుంటామని తెలిపారు. గ్రామసభలకు వచ్చే వారి కోసం అన్ని సౌకర్యాలు కల్పించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారని పేర్కొన్నారు. గ్రామ సభల నిర్వహణకు కావాల్సిన నిధులు విడుదల చేశారని పేర్కొన్నారు.

## ప్రభుత్వ శ్వేతపత్రం అంకెల గారడీ

### అప్పుల పేరుతో తప్పుడు లెక్కలు: కేటీఆర్

**హైదరాబాద్, డిసెంబర్ 24 (అక్షరం న్యూస్)**
రాష్ట్రంలో కొత్తగా కొలువైన ప్రభుత్వం అప్పుల పేరుతో తమపై అభాండాలు వేసిందని, శ్వేతపత్రం పేరుతో అంకెల గారడీ చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. వాస్తవానికి బీఆర్ఎస్ హయాంలో తెలంగాణలో పేదరికం బాగా తగ్గిందని చెప్పారు. NFHS డాటా ప్రకారం తెలంగాణ ఏర్పడే నాటికి రాష్ట్రంలో పేదరికం 21.92 శాతం ఉండగా, మేం దిగిపోయే నాటికి కేవలం 5.8 శాతానికి చేరిందని తెలిపారు. దేశంలోని మరే రాష్ట్రంలో ఇంత వేగంగా పేదరికం తగ్గలేదన్నారు. ఇలా అన్ని విషయాల్లో తెలంగాణ దేశానికే దిక్సూచిగా మారిందని, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ పథకాలకు నిధులు ఇవ్వాలని నీతి ఆయోగ్ సిఫారసు

➤ మిగతా 2లో..



## సైలెంట్‌గా సైబర్ నేరాలు.

### ఇ-చలాన్ పేరిట చీటింగ్

**హైదరాబాద్, డిసెంబర్ 24 (అక్షరం న్యూస్)**
సైబర్‌చీటర్స్ సామాన్య జనాలను దోచుకునేందుకు ఎప్పటికప్పుడు కొత్తపుంతలు తొక్కుతూనే ఉన్నారని సైబర్ నిపుణులు ముందస్తుగా హెచ్చరిస్తున్నారు. వినియోగదారుల సొమ్మును కాజేసేందుకు ఆర్థిక నేరాలలో ఆరితేరిన సైబర్ నేరస్తులు సైలెంట్‌గా కొత్త కొత్త మార్గాలను అన్వేషిస్తున్నారని వివరిస్తున్నారు. తాజాగా ఇటీవల కాలంలో పెండింగ్ చలాన్‌లను తగ్గిస్తూ ప్రభుత్వం ప్రకటించడంతో సైబర్ నేరస్తులు చీటింగ్ చేసేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. తాజాగా ట్రాఫిక్ చలాన్‌లకు సంబంధించి ఈ చలాన్ పేరిట కొత్తరకం మోసం మొదలైంది.
ఇ చలాన్ పేరుతో వాహన చోదకులకు వ్యక్తి గత సందేశాలు పంపి టోకరా వేస్తున్నారని, సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసు అధికారులు కోరుతున్నారు.

➤ మిగతా 2లో..



#### నారాయణపేట జిల్లాలో

## ఘోర రోడ్డు ప్రమాదం

### ఐదుగురు దుర్మరణం

● 2లో




#### తెలంగాణ ఉమ్మడి జిల్లాలకు

#### ఇన్‌చార్జి మంత్రుల

## నియామకం

● 2లో




## 24 గంటల్లో కొత్తగా 322 కేసులు..

### కేరళలో ఒకరి మృతి

న్యూఢిల్లీ: దేశంలో కోవిడ్-19 కేసులు పెరుగుతున్నాయి. గత 24 గంటల్లో కొత్తగా 322 కేసులు నమోదు కాగా, ఒకరు మృతి చెందినట్టు కేంద్ర కుటుంబ, ఆరోగ్య సంక్షేమ శాఖ తాజా గణాంకాలు వెల్లడించాయి. కొత్త కేసులతో మొత్తం కోవిడ్ కేసుల సంఖ్య 3,742కు చేరింది. కేరళలో అత్యధికంగా 128 కేసులు, కర్ణాటకలో 96, మహారాష్ట్రలో 35 కేసులు నమోదయ్యాయి. ఇదే సమయంలో ఢిల్లీలో 16 కొత్త కేసులు నమోదయ్యాయి. కేంద్ర ఆరోగ్య శాఖ గణాంకాల ప్రకారం, ఇండియాలో కోవిడ్‌తో ఇంతవరకూ మరణించిన వారి సంఖ్య 4,635కి చేరింది. 3,657 మంది అంటే 97.9 శాతం మంది కోలుకున్నారు. యాక్టివ్ కేసుల సంఖ్య 450గా (1.2 శాతం) ఉంది. ఒక్క శనివారంనాడే కేవలం 24 గంటల్లో కోవిడ్ కేసులు

➤ మిగతా 2లో..



# 18 గంటలు పని చేయండి.. లేదంటే తప్పుకోండి..

ఇస్తున్నట్టు తెలిపారు..
సమీక్ష సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ఆరు గ్యారంటీలు అమలు కావాలంటే ప్రజా ప్రతినిధులు, అధికారులు జోడెద్దులుగా పనిచేయాలి. ప్రజా ప్రతినిధులు, అధికారులకు సమన్వయం లేకపోతే టార్గెట్ రీచ్ కాలేం. సచివాలయంలో ఏ నిర్ణయం తీసుకున్నా క్షేత్ర స్థాయిలో అమలు చేసే బాధ్యత ప్రజా ప్రతినిధులు, కలెక్టర్లదే. ప్రజాపాలన పేరుతో గ్రామసభను నిర్వహించి లబ్ధిదారుల ఎంపిక చేయాలి. నిస్సహాయులకు సహాయం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. అభివృద్ధి అంటే అద్దాల మేడలు, రంగుల గోడలు కాదు. చివరి వరుసలో ఉన్న పేదవాడికి సంక్షేమం అందించే బాధ్యత అధికారులదే. గ్రామసభల్లో ప్రభుత్వ సందేశాన్ని ప్రజలకు అర్థం అయ్యేలాగా వినిపించాలి. అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమం అందించడమే మా లక్ష్యం.

పోలీసులకు ఫ్రీడమ్..

అక్రమార్కులపై చర్యలు తీసుకునేందుకు పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నాం. భూకబ్జాదారులపై కఠినంగా వ్యవహరించాలి. భూకబ్జా అనే పదం రాష్ట్రంలో వినిపించకూడదు. బుక్ మై షో, సన్‌బర్న్ నిర్వహణపైన పోలీసులు నిఘా పెట్టి అసలు విషయాలు తేల్చాలి. వీటి వెనకాల ఎవరున్నా వదిలిపెట్టకండి. గంజాయిపై పోలీసులు కఠినంగా వ్యవహరించాలి. గంజాయి విస్తరణ కాలేజీలకు చేరింది.. పోలీసులు వీటిపై నిఘా పెట్టాలి. నకిలీ విత్తనాల సరఫరాపై నిఘా పెట్టాలి. నిబంధనలు అతిక్రమిస్తే కఠినంగా చర్యలు తీసుకోవాలి.

ప్రతీ ఒక్కరికీ బాధ్యత అవసరం..జిల్లాలకు మంత్రులు, ప్రతీ సెగ్మెంట్‌కు స్పెషల్ ఆఫీసర్ నియామకం. గ్రామ సభల్లో ప్రభుత్వ సందేశాన్ని ప్రజలకు అర్థం అయ్యే విధంగా వినిపించాలి. అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమం అందించడమే మా లక్ష్యం. మాతో పనిచేయడానికి అధికారులు ఎవరికైనా ఇబ్బందులు ఉంటే వెంటనే సీఎస్, డీజీపీకి చెప్పి తమ బాధ్యతల నుంచి తప్పుకోవచ్చు. బాధ్యత తీసుకున్న ప్రతీ అధికారి వారి బాధ్యతను పూర్తిస్థాయిలో నిర్వర్తించాల్సిందే. రోజుకు 18 గంటలు పని చేయండి అని సూచించారు.

ఫ్రెండ్లీ ప్రభుత్వమే కానీ..ప్రతీ నాలుగు నెలలకు ఒకసారి గ్రామ సభలపై సమీక్షలు ఉంటాయి. ప్రభుత్వం చాలా ఓపెన్ మైండ్‌తో ఉంది. అధికారులు ఇచ్చే సలహాలు, సూచనలు కూడా ప్రభుత్వం తీసుకుంటుంది. ఎస్ఆర్ శంకర్‌ను ఆదర్శంగా తీసుకుని ప్రతీ ఒక్క అధికారి విధులను నిర్వర్తించాలి. మాది ఫ్రెండ్లీ గవర్నమెంట్ ప్రజల చేత ఫ్రెండ్లీగా ఉన్నంత వరకే ఫ్రెండ్లీ గవర్నమెంట్. అధికారులు సంక్షేమం అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠినంగా వ్యవహరించాల్సి ఉంటుంది. అధికారులు ప్రజల మనసును గెలిచి మంచి పేరు తెచ్చుకోవాలి. అధికారులు ఎలాంటి పరిస్థితుల్లోనైనా, ఎక్కడైనా పని చేయగలను అన్న ఆలోచనలో ఉండాలి. అధికారులకు మానవీయ కోణం అనేది ఉండాలి. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎంతోమంది అమరులయ్యారు. తెలంగాణ ప్రజల డీఎన్ఏ స్వేచ్ఛను హరిస్తే సహించదు. ప్రజల స్వేచ్ఛను హరిస్తే ఎంతటి వారైనా ఇంటికి పోవాల్సిందే. ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వాసం కలిగేలా మనందరం కలిసి పని చేద్దాం అని సూచించారు..

తెలంగాణ స్వేచ్ఛను హరిస్తే సహించమని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. ఆదివారం నాడు సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో జిల్లా కలెక్టర్లు, సీపీలు, ఎస్పీలతో సమావేశం అయ్యారు. ఈ సమావేశం కొద్దిసేపటి క్రితమే ముగిసింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. "6 గ్యారంటీలు అమలు కావాలంటే ప్రజా ప్రతినిధులు, అధికారులు జోడెద్దుల్లాగా పని చేయాలి. అధికారులకు ప్రభుత్వానికి ప్రజాప్రతినిధులకు సమన్వయం లేకపోతే టార్గెట్ రీచ్ కాలేం. సచివాలయంలో ఏ నిర్ణయం తీసుకున్న క్షేత్రస్థాయిలో అమలు చేసే బాధ్యత ప్రజాప్రతినిధులు కలెక్టర్లదే. ప్రజాపాలన పేరుతో గ్రామసభను నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేయాలి. నిస్సహాయులకు ప్రభుత్వం అండగా ఉండి సహాయం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలి" అని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈ భేటీకి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, సీఎస్ శాంతి కుమారి, డీజీపీ రవీ గుప్తా, వివిధ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

కుల గోడలు చూపించి అభివృద్ధి అని మభ్యపెట్టొద్దు



"అభివృద్ధి అంటే అద్దాలమేడలు రంగుల గోడలు కాదని.. కుల గోడలు చూపించి అభివృద్ధి అని చూపించి ప్రజలను మభ్యపెట్టొద్దు. అట్టడుగు వర్గంలో ఉన్న పేదవాడికి చివరి వరసలో ఉన్న వారికి కూడా సంక్షేమం అందించే బాధ్యత అధికారులది. అక్రమార్కులపై చర్యలు తీసుకునేందుకు పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నాం. కబ్జాదారులు, రక్ష సరఫరాదారులపై కఠినంగా వ్యవహరించాలి. భూ కబ్జా అనే పదం ఈ రాష్ట్రంలో వినిపించకూడదు. బుక్ మై షో సన్ బర్న్ నిర్వహణపైన పోలీసులు నిఘా పెట్టి అసలు విషయం తేల్చాలి. కొన్ని ఈవెంట్స్ భవిష్యత్తు తరాలకు ఇబ్బంది కలిగేలాగా నిర్వహిస్తున్నాయి వాటిపైన చర్యలు తీసుకోవాలి. సన్ బర్న్ ఈవెంట్స్‌ను మహారాష్ట్ర, కర్ణాటక ప్రభుత్వాలు నిషేధించాలి. వీటి వెనకాల ఎవ్వరు ఉన్న వదిలిపెట్టొద్దు. గంజాయిపై పోలీసులు కఠినంగా వ్యవహరించాలి. సరిహద్దు ప్రాంతాల్లో నిఘా పెంచాలి. గంజాయి విస్తరణ కాలేజీల వరకు చేరింది. పోలీసులు వీటిపై చర్యలు తీసుకోవాలి. నకిలీ విత్తనాలు సరఫరాపై నిఘా పెట్టాలి. నిబంధనలు అతిక్రమిస్తే కఠినంగా చర్యలు తీసుకోవాలి. నకిలీ విత్తనాలను కొన్ని కార్పొరేట్ వ్యవస్థలే అమ్ముతున్నాయి ఇలాంటి వాళ్ల లిస్టు తయారు చేసి ఉక్కు పాదం మోపాలి" అని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు.

శాంతి భద్రతల పర్యవేక్షణలో పోలీసులకు ఫుల్ పవర్

"మాది ఫ్రెండ్లీ గవర్నమెంట్ ప్రజల చేత ఫ్రెండ్లీగా ఉన్నంత వరకే ఫ్రెండ్లీ గవర్నమెంట్. అధికారులు సంక్షేమం అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠినంగా వ్యవహరించాల్సి ఉంటుంది. అధికారులు ప్రజల మనస్సును గెలిచి మంచి పేరు తెచ్చుకోవాలి. అధికారులు ఎలాంటి పరిస్థితుల్లోనైనా ఎక్కడైనా పని చేయగలను అనే ఆలోచనతో ఉండాలి. అధికారులకు మానవీయ కోణం ఉండాలి. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎంతోమంది అమరులయ్యారు. తెలంగాణ డీఎన్ఏ స్వేచ్ఛను హరిస్తే సహించం. ప్రజల స్వేచ్ఛను హరిస్తే ఎంతటి వారైనా ఇంటికి పోవాల్సిందే. ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వాసం కలిగేలా మనందరం కలిసి పని చేద్దాం. శాంతి భద్రతల పర్యవేక్షణలో పోలీసులకు ఫుల్ పవర్ ఇస్తున్నాం. అక్రమార్కులు, అవినీతి పరులను భూ కబ్జా దారులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఊపేక్షించం" అని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమం

"గ్రామ సభలను జిల్లాల్లో మంత్రులు, ప్రతి సెగ్మెంట్‌లో స్పెషల్ ఆఫీసర్ పర్యవేక్షించాలి. గ్రామ సభల్లో ప్రభుత్వ సందేశాన్ని ప్రజలకు అర్థం అయ్యేలాగా వినిపించాలి. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమం అందించడమే మా లక్ష్యం. 6 గ్యారంటీల అమలుకు మీరే మా సారథులు. పనిచేయడానికి ఇబ్బందికరమైన అధికారులు ఎవరైనా ఉంటే సీఎస్ డీజీపీకి చెప్పి తమ బాధ్యతలనుంచి తప్పుకోవచ్చు. బాధ్యత తీసుకున్న ప్రతి అధికారి తమ బాధ్యతను పూర్తిస్థాయిలో నిర్వర్తించాల్సిందే. ప్రతీ నాలుగు నెలలకు ఒకసారి గ్రామ సభలపై సమీక్షలు ఉంటాయి. ప్రభుత్వం చాలా ఓపెన్ మైండ్‌తో ఉంది. అధికారులు ఇచ్చే సలహాలు, సూచనలు కూడా ప్రభుత్వం తీసుకుంటుంది. ఎస్ఆర్ శంకర్‌ను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్క అధికారి విధులను నిర్వర్తించాలి" అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## తెలంగాణ ఉమ్మడి జిల్లాలకు ఇన్‌చార్జి మంత్రుల

# నియామకం

హైదరాబాద్, డిసెంబర్ 24 (అక్షరం న్యూస్)

తెలంగాణ ప్రభుత్వం ఉమ్మడి జిల్లాలకు ఇన్‌చార్జి మంత్రులన నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కరీంనగర్ ఉమ్మడి జిల్లాకు ఎన్. ఉత్తమ్‌కుమార్, మహబూబ్‌నగర్ జిల్లాకు దామోదర్ రాజనర్సింహ, ఖమ్మం జిల్లాకు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లాకు దుద్దిళ్ల శ్రీదర్‌బాబును నియమించింది. ఉమ్మడి వరంగల్ జిల్లాకు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, హైదరాబాద్‌కు పొన్నం ప్రభాకర్, మెదక్ జిల్లాకు కొండ సురేఖ, ఆదిలాబాద్‌కు సీతక్క, నల్గొండకు తుమ్మల నాగేశ్వరరావు, నిజామాబాద్ జిల్లాకు జూపల్లి కృష్ణారావును ఇన్‌చార్జి మంత్రులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇన్‌చార్జి మంత్రులు త్వరలో ప్రారంభం కానున్న ప్రజాపాలన అమలును సమీక్షిస్తారని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి వెల్లడించారు.

## నారాయణపేట జిల్లాలో

# ఘోర రోడ్డు ప్రమాదం

నారాయణపేట : నారాయణపేట జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. జిల్లాలోని మక్తల్ నియోజకవర్గంలోని జక్లేరు 167 జాతీయ రహదారిపై ఎదురెదురుగా వచ్చిన రెండుకార్లు బలంగా ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో ఒక వాహనంలో ఉన్న వారిలో ఇద్దరు, మరో వాహనంలో ఉన్న ముగ్గురు చనిపోయారు. తీర్థయాత్రలకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు ప్రాథమికంగా అంచనాకువచ్చారు. మరో నలుగురు క్షతగాత్రులను మక్తల్ ఆసుపత్రికి తరలించారు. మృతుల వద్ద ఉన్న ఆధార్ కార్డు, ఫోన్ల ఆధారంగా మహారాష్ట్ర, కర్ణాటక వాసులుగా గుర్తించామని పోలీసులు తెలిపారు.

## రన్నింగ్‌లోనే ఊడిపోయిన ఆర్టీసీ బస్సు చక్రాలు..

### ఓవర్‌లోడ్ కారణంగా ప్రమాదం!





హనుమకొండ జిల్లాలో ఆర్టీసీ బస్సుకు ఘోర ప్రమాదం తప్పింది. హుజూరాబాద్ నుంచి హనుమకొండ వెళ్తున్న పల్లె వెలుగు బస్సు వెనుక చక్రాలు ఒక్కసారిగా ఊడిపోయాయి. సమీపంలోని పంట పొలాలకు బస్సు చక్రాలు దూసుకెళ్లాయి. ప్రమాద సమయంలో ఎదురుగా ఎలాంటి వాహనాలు రాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. కరీంనగర్ - వరంగల్ జాతీయ రహదారిపై ఎల్కతుర్తి శివారులో ఈ ఘటన చోటు చేసుకుంది. వెనుక చక్రాలు ఊడిపోయి పెద్ద శబ్దం రావడంతో ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. టైర్లు ఊడిపోయి బస్సు ఓ పక్కకు ఒరగడంతో ప్రయాణికులు ఒకరిపై ఒకరు పడ్డాయి. ఈ సమయంలో పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. అయితే డ్రైవర్ వెంటనే అప్రమత్తమై బస్సును కంట్రోల్ చేశాడు. దీంతో ప్రయాణికులు ఊపిరిపీల్చుకున్నారు. కాగా, ఓవర్‌లోడ్ కారణంగానే బస్సు చక్రాలు ఊడిపోయాయని ప్రయాణికులు చెబుతున్నారు. 55 మంది వెళ్లాల్సిన ఈ బస్సులో దాదాపు 80 మంది వరకు ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది.

# ముంబైలో కాల్పులు.. ఒకరి మృతి.. ముగ్గురికి గాయాలు..!

మహారాష్ట్ర రాజధాని ముంబైలోని కుర్లా సబర్బన్ ప్రాంతంలో జరిగిన ఓపెన్ ఫైర్‌లో ఒక వ్యక్తి మరణించగా, మరొక ముగ్గురికి గాయాలయ్యాయని ఆదివారం పోలీసులు తెలిపారు. సుమారు మధ్యాహ్నం 3.15 గంటలకు చున్నాభట్టిలోని ఆజాద్ గల్లీ ప్రాంతంలో చోటు చేసుకున్నది. స్థానికులపై ఒక వ్యక్తి జరిపిన కాల్పుల్లో మరణించిన వ్యక్తిని సుమిత్ యెరుంకర్‌గా గుర్తించినట్లు చున్నాభట్టి పోలీసు అధికారి ఒకరు చెప్పారు. నిందితుడు 16 రౌండ్లు కాల్పులు జరిపారని తెలిపారు. ఈ సమాచారం తెలిసిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్ని క్షతగాత్రులను చికిత్స కోసం సమీప సియాన్ దవాఖానకు తరలించామని చెప్పారు. కాల్పులకు పాల్పడిన నిందితుడిని పట్టుకోవడానికి తొమ్మిది టీమ్‌లను ఏర్పాటు చేసినట్లు ముంబై 6వ జోన్ డీసీపీ హేమరాజ్ సింగ్ తెలిపారు. ఇది వ్యక్తిగత కక్షలతో జరిగిన దాడి అని చెప్పారు.



# ప్రభుత్వ శ్వేతపత్రం అంకెల గారడీ

చేసిందని ఆయన చెప్పారు. ఇతర రాష్ట్రాలు కూడా తెలంగాణ అభివృద్ధి కార్యక్రమాల పరిశీలనకు బృందాలను పంపాయని, వాళ్ల రాష్ట్రాల్లో కూడా వాటిని అమలు చేశాయని తెలిపారు. శ్వేతపత్రంలో ప్రభుత్వం చెప్పిన అప్పుల లెక్కల గురించి ఆయన మాట్లాడుతూ.. 'నిన్నగాక మొన్న కొలువదీరిన తెలంగాణ ప్రభుత్వం శ్వేత పత్రం పేరిట అంకెల గారడీ చేసింది. అప్పుల పేరుతో అభాండాలు వేసింది. వాళ్లు శ్వేతపత్రంలో చెప్పిన ప్రకారం FRBM పరిమితి లోపల తెలంగాణ అప్పులు రూ.3,89,673 కోట్లు. అంతకుముందు వాళ్ల ప్రభుత్వం మాకిచ్చి పోయిన అప్పులు72,658 కోట్లు. స్థూలంగా మా ప్రభుత్వం తెచ్చిన అప్పులు 3,17,015 కోట్లు మాత్రమే. ఈ అప్పును వాళ్లు రూ.6.71 లక్షల కోట్లుగా చూపించారు. అయితే రాష్ట్రంలో ప్రభుత్వ గ్యారంటీ ఉన్న %ఖాాం% అప్పులు రూ.1,27,208 కోట్లు కాగా, %ఖాాం% రుణాలు రూ.1,18,557 కోట్లు. ప్రభుత్వ హామీ లేని రుణాలు మరో రూ.59,414 కోట్లు. అయితే ఈ మూడు రకాల రుణాలు ప్రభుత్వ అప్పులు కావు. కానీ, కొత్త ప్రభుత్వం మాత్రం తాము తెచ్చిన రూ.3,17,015 కోట్ల అప్పులకు పై మూడు రకాల అప్పులను కూడా జతచేసి బీఆర్ఎస్ ప్రభుత్వం మొత్తం రూ.6,71,757 కోట్ల అప్పులు చేసినట్లుగా చూపించింది. కానీ, మేం దిగిపోయే నాటికి ఉన్న అప్పు మాత్రం కేవలం రూ.3,17,015 కోట్లు మాత్రమే. ప్రభుత్వం రూ.6.71 లక్షల కోట్లుగా చెప్పడం శుద్ధ అబద్ధం' అన్నారు. ప్రభుత్వం చూపించిన లెక్కలు తప్పుల తడకలుగా ఉన్నాయని చెప్పడానికి సివిల్ సప్లయ్ కార్పొరేషన్ అప్పులను ఉదాహరణగా తీసుకున్నారు. సివిల్ సప్లయ్ కార్పొరేషన్ అప్పుల గురించి ఆయన ఏమన్నారంటే.. 'సివిల్ సప్లయ్ కార్పొరేషన్‌లో రూ.56 వేల కోట్ల అప్పు ఉందని శ్వేతపత్రంలో ప్రభుత్వం చెప్పింది. అది పూర్తిగా తప్పు. వాస్తవానికి సివిల్ సప్లయ్స్ కార్పొరేషన్‌లో దాదాపు రూ.30 వేల కోట్ల విలువచేసే ధాన్యం ఉంది. ఆ ధాన్యం అమ్మితే రూ.30 వేల కోట్లు వస్తాయి. అమ్మిన ధాన్యానికి రావాల్సిన నిధులు రూ.16 వేల కోట్లు ఉన్నాయి. ఉన్న ధాన్యం విలువను, అమ్మిన ధాన్యానికి రావాల్సిన నిధులను లెక్కలోకి తీసుకోకుండా సివిల్ సప్లయ్ కార్పొరేషన్‌కు రూ.56 వేల కోట్లు అప్పులు ఉన్నయని ప్రభుత్వం చెబుతున్నది. ఇది చాలా దారుణం. కొత్త ప్రభుత్వం దొంగ లెక్కలు చెబుతున్నదనడానికి ఇదో గొప్ప ఉదాహరణ' కేటీఆర్ చెప్పారు.

హడావుడి చేసి పారిపోయింది..
'చివరకు శ్వేతపత్రాలు హడావుడి చేసి ఆఖరికి వాయిదా వేసుకొని ప్రభుత్వం పారిపోయిన విషయాన్ని మీరు చూశారు. అయితే, వాళ్లు లేవనెత్తిన కొన్ని సందేహాలు, చేసిన ఆరోపణలు ఇవన్నింటి విషయంలో బాధ్యత కలిగిన పార్టీగా, గతపదేళ్లు ప్రజలు మాకు అవకాశం ఇచ్చినప్పుడు ఏం జరిగింది ? ఎట్లా జరిగింది ? ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మా మీద ఉన్నది. అందుకే స్వేదపత్రాన్ని విడుదల చేస్తున్నాం. పదేళ్లు చమటోడ్చి, రక్తాన్ని రంగరించి.. వందల, వేల గంటలు పనిచేసి ఒక్క మా ప్రభుత్వంలోని మంత్రులు, ఎమ్మెల్యేలు, సీఎం మాత్రమే కాదు.. లక్షల మంది ఉద్యోగులు, కోట్ల మంది ప్రజలు తమ స్వేదంతో, తమ కష్టంతో ఈ రాష్ట్ర అభ్యున్నతికి తోడ్పడ్డారో.. ఏ రకంగా ముందుకు తీసుకెళ్లారో చెప్పాల్సిన బాధ్యత ఈ స్వేదపత్రం ద్వారా మీ మీద ఉన్నది. ఎక్కడికి చేరుకున్నమో తెలియాలి అంటే.. ఎక్కడ మొదలయ్యామో కూడా గుర్తుపెట్టుకోవాలి అంటారు' అన్నారు.

విధ్వంసం నుంచి వికాసం వైపు..
'అందుకే ఒక్క మాటలో చెప్పాలంటే విధ్వంసం నుంచి వికాసం వైపు.. సంక్షోభం వైపు సమృద్ధి వైపు జరిగిన ఈ ప్రయాణం.. కొత్త రాష్ట్రంలో గత పదేళ్ల ప్రగతి ప్రస్థానం ఏదైతే ఉందో భారతదేశ చరిత్రలోనే ఇది ఒక సువర్ణ అధ్యాయం. 60 సమైక్య పాలన.. 60 ఏళ్లలో జరిగిన జీవన విధ్వంసం ఒకవైపు అయితే.. మరి నేరపూరిత నిర్లక్ష్యంతో ఉద్దేశపూర్వకమైన నిర్లక్ష్యంతో మన రాష్ట్రాన్ని నాశనం చేసే, జీవన విధ్వంసం చేసే ప్రయత్నం అప్పటి పాలకులు చేశారు. అది కాంగ్రెస్ పాలకులు కావొచ్చు. ఇతరులు కావొచ్చు. వారి వివక్ష వల్ల శిథిలమైన ప్రాంతం.. పక్షపాతంతో చిక్కిశల్యమైన ప్రాంతం మన తెలంగాణ. అందుకే మాటల్లో కంటే కూడా.. ఆనాటి ఫ్రీ లాన్స్ జర్నలిస్ట్ ఆ రోజుల్లో తెలంగాణ ఉద్యమం నుంచి ప్రేరణ పొంది ఆయన 'తెలంగాణ స్టిల్ సీకింగ్ జస్టిస్' పేరుతో ఒక డాక్యుమెంటరీని రూపొందించారు. దాన్ని చూస్తే చూస్తే కళ్లకు కట్టినట్లు అర్థమవుతుంది' అన్నారు. కేటీఆర్. ఈ సందర్భంగా వేదికపై ఆ డాక్యుమెంటరీని కేటీఆర్ ప్రదర్శించారు.

# సైలెంట్‌గా సైబర్ నేరాలు.

తాజాగా సర్కరు ట్రాఫిక్ చలాన్‌లను తగ్గించడంతో సైబర్ నేరస్థులు ఇ చలాన్‌ల పేరుతో వ్యక్తిగత సందేశాలు పంపుతూ అందులోనే పేమెంట్ సైతం ఉంచుతున్నారు. ఈ సందేశం చూసిన వారు నిజమేననుకుని ఆ లింక్‌పై క్లిక్ చేస్తే వారి బ్యాంక్ ఖాతాల వివరాలు హాక్ కావడంతో పాటు ఖాతాలలోని నగదు మాయం ఖావడం జరుగుందని పోలీసులు ముందస్తు హెచ్చరికలు చేస్తున్నారు.

వాస్తవంగా ఇలా ఉంటాయి ..
ఇ-చలాన్‌ల పేరిట వచ్చే సందేశాలలో వాహనం నంబర్, ఇంజిన్, చాసిస్ నంబర్ వంటి వివరాలు ఉంటాయి. అయితే సైబర్ కేటుగాళ్లు పంపే మెసేజ్‌లలో ఈ వివరాలేమీ ఉండవని, అలాగే ఈ తరహా సందేశాలు మొబైల్ ఫోన్ల నుంచి రావన్న విషయాలను వాహన దారులు గుర్తించాలని సైబర్ నిపుణులు కోరుతున్నారు. అంతేకాకుండా ఈ తరహా సందేశాలు వచ్చిన సమయంలో పోలీసు అధికారులు సూచించిన అధికారిక వెబ్‌సైట్‌కు వె ళ్లి పరిశీలించుకోవాలని వివరిస్తున్నారు.
ప్రభుత్వం మరోసారి ట్రాఫిక్ విభాగంలో పెండింగ్ చలాన్‌ల తగ్గిస్తూ బంపర్ ఆఫర్ ఇవ్వడంతో సైబర్ కేటుగాళ్లు చలాన్‌ల పేరిట చీటింగ్‌లకు పాల్పడే అవకాశం ఉందని పోలీసు అధికారులు ముందస్తుగా హెచ్చరిస్తున్నారు. ఇ- చలాన్‌కు సంబంధించిన వెబ్ సైట్‌ను పోలిన వెబ్‌సైట్‌తో నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని, ఈ క్రమంలోఎవరైన వీరి బారిన పడి మోసపోతే వెంటనే క్రైం విభాగానికి, బ్యాంక్‌కు తొలుత సమాచారం ఇచ్చి ఆనంతరం సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సదరు సైబర్ నిపుణులు పేర్కొంటున్నారు.
ఇదో రకం మోసం
వినియోగదారులు క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేసే విషయంలో ప్రజలు అప్రతమ్తంగా ఉండాలని సైబర్ నిపుణులు హెచ్చరిస్తున్నారు. బాధితుల నుంచి నగదు కాజేసేందుకు స్కామర్లు నకిలీ క్యూ ఆర్‌కోడ్‌లను తయారు చేసి అమాయలకును దోచుకుంటున్నారని తెలిపారు. ముఖ్యంగా నగదు చెల్లింపులు, నగదు తీసుకునే సమయంలో స్కామర్లను పంపిన నకిలీ క్యూ ఆర్‌కోడ్‌ను స్కాన్ చేసి పలువురు ఆర్థికంగా మోసపోతున్న ఘటనలు చోట చేసుకుంటున్నాయి.
స్కామర్లు పంపిన కోడ్‌ను స్కాన్ చేసి ఒటిపి ఎంటర్ చేయగానే తమ ఖాతాల నుంచి డబ్బు డిడక్ట్ అయినట్లు మెసేజ్ వస్తుండటంతో మోసపోయిన వారు పోలీసులను ఆశ్రయిస్తున్నారు. ఇటీవల కాలంలో దాదాపు 60శాతం వినియోగ దారులు కేవలం క్యూ ఆర్‌కోడ్స్ ద్వారా, ఆన్‌లైన్ చెల్లింపులు చేపడుతుండటంతో సైబర్ నేరగాళ్లు ఆన్‌లైన్ వేదికగా నేరాలకు పాల్పడుతున్నారు.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

వినియోగదారులు యుపిఐ ఐడి, బ్యాంక్ ఖాతా వివరాలు, ఒటిపిలు కొత్త వ్యక్తులతో పంచుకోరాదని, ఆన్‌లైన్ ద్వారా చెల్లింపులు చేసే ముందు ఎవరికి చెల్లింపులు (విక్రేత) చేస్తున్నారో వారి వివరాలు పరిశీలించాలని సైబర్ నిపుణులు వివరిస్తున్నారు. అలాగే ఇదివరకే ఉన్న కోడ్స్‌పై అతికించిన స్టిక్కర్లు తదితర అనుమానిత క్యూ ఆర్‌కోడ్‌లను వినియోగించకపోవడమే మంచిదని వివస్తున్నారు.



# ప్రపంచ కాలాన్ని మారుస్తాం..

## మధ్యప్రదేశ్ సీఎం సంచలన వ్యాఖ్యలు

భోపాల్: రాష్ట్ర అసెంబ్లీ వేదికగా మధ్యప్రదేశ్ నూతన ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రైమ్ మెరిడియన్ మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినీ గుండా వెళ్తుందని, కాబట్టి ప్రస్తుతం ఉన్న ప్రపంచ కాలాన్ని మార్చడానికి తాను కృషి చేస్తానని తెలిపారు. ప్రైమ్ మెరిడియన్ గ్రీన్‌విచ్ గుండా వెళ్తుందని 1884లో ప్రతిపాదించారు. దీంతో ప్రస్తుతం ప్రపంచం మొత్తం ఈ విధానాన్నే అనుసరిస్తుంది. కానీ నిజానికి ప్రైమ్ మెరిడియన్ ఉజ్జయిని నుంచి వెళ్తోంది. కాబట్టి ఉజ్జయిని ప్రపంచ ప్రైమ్ మెడియన్.. కాబట్టి తాను ప్రపంచ కాలాన్ని సరిదిద్దడానికి ప్రయత్నిస్తానని మోహన్ యాదవ్ తెలిపారు. కాగా ప్రపంచ కాలానికి '0' డిగ్రీల రేఖాంశం అత్యంత ముఖ్యమైనది. దీనినే 'ప్రైమ్ మెరిడియన్' అని పిలుస్తుంటారు. ఈ రేఖాంశం నుంచి భూమిని నిలువుగా రెండు వైపుల సమానంగా విభజిస్తున్నారు. ఈ రేఖాంశం ఇంగ్లాండ్‌లోని గ్రీన్‌విచ్ అనే ప్రాంతం గుండా వెళ్తుంది. దీంతో ప్రస్తుతం ఈ విధానాన్నే కాలానికి ప్రామాణికంగా ఉపయోగిస్తున్నారు. ప్రస్తుతం దీనినే మోహన్ యాదవ్ మారుస్తానంటున్నారు.

"ఇది ప్రపంచంలోనే ప్రసిద్ధి చెందిన మన ఉజ్జయిని సమయం. కానీ పారిస్ సమయాన్ని నిర్ణయించడం ద్వారా ప్రపంచం మొత్తం దానినే అనుసరిస్తున్నారు. గ్రీన్‌విచ్‌ని ప్రైమ్ మెరిడియన్‌గా భావించి బ్రిటిషర్లు దీనిని స్వీకరించారు. దానినే ప్రధాన ప్రైమ్ మెరిడియన్‌గా పేర్కొన్నారు " అని మోహన్ యాదవ్ మధ్యప్రదేశ్ అసెంబ్లీలో పేర్కొన్నారు. అలాగే 300 ఏళ్ల క్రితమే ప్రపంచ ప్రామాణిక సమయాన్ని భారతదేశం నిర్ణయించిందని ఆయన తెలిపారు. మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినీలో సమయాన్ని నిర్ధారించే పరికరం ఇప్పటికీ ఉందని చెప్పారు. అర్ధరాత్రి 12 గంటల తర్వాత రోజు ప్రారంభం కావడాన్ని కూడా ఆయన ప్రశ్నించారు. సూర్యోదయం లేదా కొంత సమయం తర్వాతే ప్రజలు మేల్కొంటారని చెప్పుకొచ్చారు. కాగా కొన్ని హిందూ పురాణాల ప్రకారం.. సున్నా డిగ్రీల రేఖాంశం, కర్కాటక రేఖ



పరస్పరం ఉజ్జయిని వద్ద ఖండించుకుంటాయి. జ్యోతిషశాస్త్రంలో కూడా దీనికి అధిక ప్రాముఖ్యాన్ని ఇచ్చారు. వరాహమిహిర, బ్రహ్మగుప్తుడు, భాస్కరాచార్య వంటి ప్రాచీన ఖగోళ శాస్త్రవేత్తలు ఉజ్జయినిలో నివసించారని చెబుతున్నారు. భారత్‌లో గల పురాతన నగరాల్లో, ద్వాదశ జ్యోతిర్లింగాల్లో ఉజ్జియిని ఒకటి. 1720లో జైపూర్ మహారాజా సవాయ్ జై సింగ్ 2 ఉజ్జయినిలో అబ్జర్వేటరీని నిర్మించారు. వీటి ప్రకారమే ప్రపంచ కాలాన్ని మార్చేందుకు కృషి చేస్తానని మోహన్ యాదవ్ చెబుతున్నారు.

## మహిళపై పెట్రోల్ పోసి నిప్పంటించిన బావ.. తగులబెట్టినట్లు ఆమె సోదరుడికి ఫోన్



భోపాల్: ఒక వ్యక్తి మరదలుపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. ఆమెను సజీవంగా తగులబెట్టి చంపినట్లు సోదరుడికి ఫోన్ చేసి చెప్పాడు. మధ్యప్రదేశ్‌లోని రత్లామ్ జిల్లాలో ఈ దారుణం జరిగింది. నిర్మల భర్త ప్రకాష్ ఆరు నెలల కిందట ఆత్మహత్య చేసుకుని చనిపోయాడు. అయితే తన తమ్ముడి మరణానికి మరదలు కారణమని ప్రకాష్ అన్న సురేష్ ఆరోపించాడు. నాటి నుంచి నిర్మలపై పగ పెంచుకున్నాడు.

కాగా, భర్త మరణించిన తర్వాత తన ఇద్దరు పిల్లలతో కలిసి అత్త వారింట్లోనే నిర్మల ఉంటున్నది. ఈ నేపథ్యంలో సురేష్ శనివారం ఆమెను ఇంటి నుంచి బయటకు ఈడ్చుకొచ్చాడు. పెట్రోల్ పోసి నిప్పంటించాడు. దీంతో నిర్మల సజీవంగా కాలి చనిపోయింది. అనంతరం ఆమె సోదరుడికి సురేష్ ఫోన్ చేశాడు. నిర్మలను తగులబెట్టి చంపినట్లు చెప్పాడు.

మరోవైపు భర్త ఆత్మహత్యకు కారణమంటూ అత్తింటి వారు నిర్మలను వేధిస్తున్నారని, చంపుతామని బెదిరించారని ఆమె సోదరుడు ఆరోపించాడు. ఈ నేపథ్యంలో సోదరిని పుట్టింటికి తెచ్చేందుకు శనివారం ఆమె అత్తవారింటికి వెళ్లేందుకు సిద్ధమయ్యానని తెలిపాడు. అంతలోనే ఆమెను తగులబెట్టి చంపినట్లు ఫోన్ చేశారని చెప్పాడు. దీంతో నిర్మల సోదరుడి ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుడు సురేష్‌ను అరెస్ట్ చేశారు.

## ఎమ్మెల్యే సభ్యత్వాన్ని కోల్పోయిన కాంగ్రెస్ మాజీ మంత్రి



నాగ్‌పూర్: నాగపూర్ జిల్లా సెంట్రల్ కోఆపరేటివ్ బ్యాంకు లో నిధుల దుర్వినియోగానికి పాల్పడిన కేసులో దోషిగా నిర్ధారణ కావడంతో కాంగ్రెస్ సీనియర్ నేత, మహారాష్ట్ర మాజీ మంత్రి సునీల్ కేదార్ మహారాష్ట్ర అసెంబ్లీ నుంచి అనర్హతకు గురయ్యారు. రాష్ట్ర లెజిస్లేటివ్ సెక్రటేరియట్ ఈ మేరకు గెజిట్ ఉత్తర్వు జారీ చేసింది. భారత రాజ్యాంగంలోని 19(1) అధికరణ, ప్రజాప్రాతినిధ్య చట్టం, 1951 కింద... ఎమ్మెల్యేను దోషిగా నిర్ధారించిన డిసెంబర్ 22 నుంచి ఆయన సభ్యత్వంపై అనర్హత వేటు అమల్లోకి వచ్చినట్టు తెలిపింది. ఎమ్మెల్యే దోషిగా నిరూపణైన తేదీ నుంచి ఆయన ఎన్నికైన సావనేర్ నియోజకవర్గం ఎమ్మెల్యే సీటు ఖాళీ అయినట్టు స్పష్టం చేసింది.

2002 కేసు..

2002లో ఎన్‌డీసీసీబీ నిధుల దుర్వినియోగం కేసులో కేదార్, మరో ఐదుగురిని నాగపూర్ మెజిస్ట్రేట్ కోర్టు గత శుక్రవారంనాడు దోషులుగా నిర్ధారించింది. వారికి ఐదేళ్ల చొప్పున కఠిన కారాగార శిక్ష, రూ.10 లక్షల చొప్పున జరిమానా విధించింది. ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన కేదార్ ఎన్‌డీసీసీబీ ఛైర్మన్‌గా ఉన్నప్పుడు హోమ్ ట్రేడ్ సెక్యూరిటీస్ లిమిటెడ్ ద్వారా నిధులను పెట్టుబడి పెట్టేటప్పుడు నిబంధనలను ఉల్లంఘించారు. దీనితో ఎన్‌డీసీసీబీ ప్రభుత్వ సెక్యూరిటీలలో రూ.125 కోట్లను కోల్పోయింది.

## సీఎం 'లోకల్' మంత్రం...అలా చేస్తేనే..



బెంగళూరు: ఫ్యాక్టరీల్లో పనుల కోసం స్థానికులకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అన్నారు. మైసూరు, ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లోని ఫ్యాక్టరీల్లో స్థానిక ప్రజలకే ప్రాధాన్యత ఇవ్వాలని ఫ్యాక్టరీల యాజమాన్యాలకు సూచించారు. మైసూరులోని పలు ప్యాక్టరీల అధిపతులతో ఆదివారంనాడు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ, సాంకేతికంగా నిపుణులైన వ్యక్తులు స్థానికంగా లేనప్పుడు మాత్రమే బయట వ్యక్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని దిశానిర్దేశం చేశారు. స్థానికులకు ఉద్యోగాలు దొరకడం లేదనే అంశాన్ని సీఎం ప్రస్తావిస్తూ, రాష్ట్రంలో వృత్తి నైపుణ్యాలు కలిగిన మానవ వనరులకు కొదవలేదని, తప్పుడు కారణాలతో స్థానికులకు ఉద్యోగావకాశాలను నిరాకరించరాదని అన్నారు. ఫ్యాక్టరీలు ప్రశాంతంగా నడవాలని, తమ ప్రభుత్వం నిరుద్యోగ గ్రాడ్యుయేట్ల కోసం యువనిధి పథకాన్ని అమలు చేయనుందని, వచ్చే జనవరి 12న ఈ పథకాన్ని ప్రారంభిస్తామని చెప్పారు. ప్రొఫెషనల్ స్కిల్స్ అవసరమైన చోట అందుకు తగినట్టుగా గ్రాడ్యుయేట్లకు ప్రభుత్వం శిక్షణ ఇస్తుందని తెలిపారు. స్థానికులకు ఉపాధి కల్పించడం ద్వారా ఫ్యాక్టరీలను మరింత అభివృద్ధి చేసుకుంటే జీడీపీ పెరుగుతుందని, రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఫ్యాక్టరీల ఏర్పాటుకు ఎవరి భూములైతే తీసుకుంటారో వారి కుటుంబాలకు తప్పనిసరిగా ఉద్యోగాలివ్వాలని, స్థానికులకు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. వత్తిపరమైన నైపుణ్యాల కోసం వారికి శిక్షణ ఇచ్చి, రిక్రూట్ చేసుకోవాలని ఫ్యాక్టరీల యాజమానులకు సీఎం సూచించారు. స్థానికులకు ఉద్యోగాలకు కల్పించే పక్షంలో కొత్త ఫ్యాక్టరీలకు ఆమోదం తెలుపుతామని, ఉద్యోగాలు కల్పించనట్లయితే ప్రభుత్వం ఏ ఉద్దేశంతో ఫ్యాక్టరీలు మంజూరు చేసిందో ఆ ఉద్దేశం నెరవేరదని చెప్పారు. స్థానికులకు ఉద్యోగాలిస్తే ఫ్యాక్టరీలకు అవసరమైన సౌకర్యాలు, పరిశ్రమలకు సడలింపులు ఇస్తామని సీఎం స్పష్టం చేశారు.

## గొలుసులతో బంధించి, బ్లేడుతో కోసి.. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ దారుణ హత్య





ప్రియుడి చేతిలో ఓ 25 ఏళ్ల సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ దారుణ హత్యకు గురైంది. నమ్మినవాడే ఆమెను అత్యంత కిరాతకంగా హతమార్చాడు. గొలుసులతో బంధించి, బ్లేడుతో కోసి, బతికుండగానే ఒంటిపై పెట్రోల్ పోసి తగులబెట్టాడు. తమిళనాడు రాష్ట్ర రాజధాని చెన్నై సమీపంలోని తాలంబూర్‌లో ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది. ఈ దారుణ హత్య తమిళనాడు వ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది.

వివరాల్లోకి వెళ్తే.. సాఫ్ట్‌వేర్ ఉద్యోగిన నందిని (25), వెట్రిమారన్ (26) ప్రేమికులు. వీరిద్దరూ మధురైలోని ఒకే ఉన్నత పాఠశాలలో స్కూల్ ఎడ్యుకేషన్ పూర్తి చేసుకున్నారు. ఎనిమిది నెలల క్రితం ఇద్దరూ ఒకే కంపెనీలో ఉద్యోగంలో చేరారు. ఈ క్రమంలో నందిని మరెవరితోనో చనువుగా ఉంటున్నదని వెట్రిమారన్ అనుమానించాడు. ఆ అనుమానమే పెనుభూతమై అతడిని హంతకుడిని చేసింది.

అనుమానంతో నందినిని చంపాలని నిర్ణయించుకున్న వెట్రిమారన్ శనివారం రాత్రి ఆమె ఇంటికి వెళ్లాడు. ఇంట్లో ఒంటరిగా ఉన్న ఆమెపై ముందుగా బ్లేడుతో దాడి చేశాడు. తీవ్రంగా గాయపడి రక్తమోడుతున్న ఆమెను గొలుసులతో బంధించాడు. అనంతరం ఆమె బతికుండగానే పెట్రోల్ పోసి నిప్పంటించాడు. సగానికంటే ఎక్కువగా కాలిపోయి ఉన్న మృతదేహాన్ని చూసి స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు.


వెంటనే ఘటన ప్రాంతానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. నిందితుడు వెట్రిమారన్‌ను అదుపులోకి తీసుకుని జ్యుడీషియల్ కస్టడీకి పంపారు. అయితే నందిని హత్య వెనుక ఓ ట్రాన్స్‌జెండర్ పాత్ర కూడా ఉన్నట్టు పోలీసులు అనుమానిస్తున్నారు.

## డబ్ల్యూఎఫ్ఐతో నాకు ఎలాంటి సంబంధం లేదు: బ్రిజ్ భూషణ్



న్యూఢిల్లీ: రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా తో తనకు ఎలాంటి సంబంధం లేదని బీజేపీ ఎంపీ, డబ్ల్యూఎఫ్ఐ మాజీ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ చెప్పారు. డబ్ల్యూఎఫ్ఐ కొత్త బాడీని సస్పెండ్ చేస్తూ కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ ఆదివారం నిర్ణయం తీసుకోవడంతో పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాను బ్రిజ్ భూషణ్ కలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, తాను రెజ్లింగ్ నుంచి రిటైర్ అయ్యానని, ఎన్నికలు వచ్చాయని, ఇప్పుడు ప్రతీదీ కొత్త ఫెడరేషన్ చూసుకుంటుందని చెప్పారు. సంజయ్ సింగ్ తన బంధువేమీ కాదని చెప్పారు. రెజ్లింగ్ నేషనల్స్‌ను కనీసం ఢిల్లీలోనైనా జరపాలని తాను కేంద్రానికి విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. ఇందువల్ల పిల్లలు ఈ ఏడాది నష్టపోరని తెలిపారు.

## స్టేజ్‌పై ఉపన్యసిస్తూ ఐఐటీ కాన్పూర్ ప్రొఫెసర్ కన్నుమూత



కాన్పూర్: ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో విషాధ ఘటన చోటుచేసుకుంది. ఐఐటీ కాన్పూర్ సీనియర్ ప్రొఫెసర్ సమీర్ ఖండేకర్ శనివారంనాడు పూర్వవిద్యార్థుల సమ్మేళనంలో ఉపన్యసిస్తుండగా స్టేజ్‌పైనే కుప్పకూలిపోయారు. ఆసుపత్రికి తరలిస్తుండగానే ఆయన కన్నుమూశారు. ఖండకర్ ఐదేళ్ల క్రితమే హై కొలస్ట్రాల్ లెవల్స్‌తో బాధపడుతున్నట్టు వైద్యులు గుర్తించారని కాలేజీ ప్రొఫెసర్ ఒకరు తెలిపారు.

ప్రొఫెసర్ ఖండేకర్ ఆకస్మిక మృతిపై ఐఐటీ కాన్పూర్ మాజీ డైరెక్టర్ అభయ్ కరాండికార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 53 ఏళ్ల ఖండేకర్ టీచర్‌గా, రీసెర్చర్‌గా అసమాన ప్రతిభావంతులని చెప్పారు. ఖండేకర్ వేదికపై ప్రసంగిస్తుండగా తీవ్రమైన ఛాతీనొప్పికి గురై విపరీతంగా చమటలు పట్టాయని, దీనిని గుర్తించేలోపే ఆయన స్టేజీపై కుప్పకూలిపోయారని కరాండికర్ తెలిపారు. మృతదేహాన్ని ఐఐటీ హెల్త్ కేర్ సెంటర్‌లో ఉంచామని, కేంబ్రిడ్జి యూనివర్శిటీలో చదువుతున్న ఖండేకర్ కుమారుడు ప్రవాహ్ ఖండేకర్ రాగానే అంత్యక్రియులు నిర్వహిస్తామని ఆయన చెప్పారు.

## దాతృత్వంలోనే ఐఐటీ-బాంబే పూర్వ విద్యార్థులు భేష్..

### సంస్థ అభ్యున్నతి కోసం రూ.57 కోట్ల విరాళం..!



విద్య నేర్పిన గురువు.. చదువుకున్న విద్యా సంస్థ పట్ల విద్యార్థులకు ఎనలేని ప్రేమాభిమానాలు ఉంటాయి. తాము చదువుకున్న విద్యా సంస్థ మరింత సమున్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షిస్తుంటారు. ఆ కోవలోకే వస్తారు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బాంబే (ఐఐటీ-బీ) పూర్వ విద్యార్థులు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా భవిష్యత్‌లో విద్యార్థులకు విద్యాబోధన కోసం 1998' బ్యాచ్ విద్యార్థులు రూ.57 కోట్ల విరాళం అందజేశారు. ఇప్పటి వరకు దేశంలోని ఐఐటీల్లో పూర్వ విద్యార్థులు అందజేసిన విరాళాల్లో ఇదే గరిష్టం. ఇంతకుముందు 1971వ బ్యాచ్ విద్యార్థులు తమ స్వర్ణోత్సవాల సందర్భంగా రూ.41 కోట్ల విరాళం అందించారు. భవిష్యత్ విద్యార్థుల ఆకాంక్షలకు మద్దతుగా ఐఐటీ-బాంబేలో క్రిటికల్ అకడమిక్ అండ్ రీసెర్చ్ ప్రాజెక్టుల నిర్వహణ కోసం 1998 బ్యాచ్ విద్యార్థులు ఈ విరాళం అందించారు. అర్హులైన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లతోపాటు స్టూడెంట్ ఎయిడ్ ఇన్షియేటివ్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మైక్రో ఫ్యాక్టరీ, శాస్త్రీయ సాంకేతిక ఆవిష్కరణలకు మార్కెట్ స్పేస్ ల్యాబ్స్ స్థాపించడానికి ఈ నిధులు ఖర్చు పెట్టాలని సూచించారు. అలాగే సెంటర్ ఫర్ మెషిన్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా మైండ్స్ (సీ-మైన్‌డీఎస్) లో ఎండోమెంట్ ఫండ్, ఫండ్ ప్రాజెక్టులను ప్రారంభించడానికి ఉపయోగించాలని సూచించారు.

ఈ విరాళం అందజేసిన వారిలో వెక్టర్ క్యాపిటల్ ఎండీ అనుపమ్ బెనర్జీ, సిల్వర్ లేక్ మేనేజింగ్ డైరెక్టర్ అపూర్వ సక్సేనా, గూగుల్ డీప్ మైండ్ ఏఐ రీసెర్చ్ దిలీప్ జార్జ్, గ్రేట్ లెర్నింగ్ సీఈఓ మోహన్ లఖంరాజు, పీక్ ఎక్స్‌వీ ఎండీ శైలేంద్ర సింగ్, అమెరికాస్ ఏ హెచ్‌సీఎల్ చీఫ్ గ్రోత్ ఆఫీసర్ శ్రీకాంత్ శెట్టి తదితర 200 మంది పూర్వ విద్యార్థులు ఉన్నారు. వీరిలో అత్యధికులు ప్రపంచవ్యాప్తంగా 100కి పైగా నగరాల్లో వివిధ స్టార్టప్ సంస్థల నుంచి కార్పొరేట్ సంస్థల్లో సేవలందిస్తున్నారు. ఈ సందర్భంగా ఐఐటీ బాంబే డైరెక్టర్ సుభాశిష్ చౌదరి మాట్లాడుతూ.. ఈ విరాళం తమ సంస్థలో ప్రపంచస్థాయి మౌలిక వసతుల కల్పన, పరిశోధనలు చేపట్టేందుకు ఉపకరిస్తుందన్నారు. వచ్చే ఏడేండ్లలో ప్రపంచంలోనే టాప్-50 విశ్వవిద్యాలయాల్లో 'ఐఐటీ-బాంబే'ను నిలిపేందుకు పూర్వ విద్యార్థుల చొరవ ఉపకరిస్తుందన్నారు.




## బీజేపీ ఎమ్మెల్యే సంచలన ప్రకటన..

### వచ్చే ఎన్నికలే నాకు చివరివి..

బెంగళూరు: రాష్ట్ర బీజేపీలో ఫైర్‌బ్రాండ్‌గా కొనసాగుతున్న ఏకైక నేత, విజయపుర ఎమ్మెల్యే బసనగౌడ పాటిల్ యత్నాళ్ సంచలన ప్రకటన చేశారు. సమాజంలో నైతికతతో కూడిన రాజకీయాలు అసాధ్యమని అందుకే ఒక నిర్ణయానికి వచ్చానని వచ్చే ఎన్నికలలో చివరి సారిగా పోటీ చేస్తానని ఆ తర్వాత ప్రత్యక్ష రాజకీయాలకు గుడ్‌బై చెబుతానన్నారు. శనివారం విజయపుర లో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో నైతికతతో కూడిన రాజకీయాలు అసాధ్యంగా మారుతున్నాయన్నారు. అప్పాజీ అని పిలవాలని, ఆర్థిక బలం ఉండాలని పైవారి ఇష్టాలకు అనుగుణంగా వ్యవహరించాల్సి ఉంటుందని అలా చేయక పోతే రాజకీయాలలో కొనసాగలేమన్నారు.



## కశ్మీర్‌లో ఉగ్రవాదుల ఘాతుకం..

### మసీద్‌లో ప్రార్ధనలు చేస్తున్న రిటైర్డ్ పోలీస్‌పై కాల్పులు..!



జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రవాదులు రెచ్చిపోతున్నారు. ఇటీవల ఆర్మీ వాహనాలపై దాడి చేశారు. తాజాగా బారాముల్లాలోని మసీద్‌లో ప్రార్ధనలు చేస్తున్న రిటైర్డ్ పోలీసు అధికారిపై ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. అజాన్ సందర్భంగా మసీదులో మహ్మద్ షఫీపై కాల్పులు జరుపడంతో మృతి చెందారని పోలీసులు తెలిపారు. ఆ తర్వాత సమాచారం అందుకున్న బలగాలు ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టాయి. బారాముల్లాలోని గంట్ముల్లాలో రిటైర్డ్ పోలీసు అధికారి మహ్మద్ షఫీ మసీదులో అజాన్ ప్రార్ధనలు చేస్తున్న సమయంలో ఉగ్రవాదులు కాల్పులు జరిపారని, తీవ్ర గాయాలతో ఆయన ప్రాణాలు కోల్పోయారని కశ్మీర్ జోన్ పోలీసులు ఎక్స్ (ట్విట్టర్) ద్వారా తెలిపారు. ఇటీవల లోయలో పోలీసులు, బలగాలపై వరుస దాడులు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో పుల్వామాతో పాటు జమ్మూకశ్మీర్‌లోని ఇతర ప్రాంతాల్లో భద్రతా బలగాలు తనిఖీలను ముమ్మరం చేశాయి. శ్రీనగర్‌లోని అన్ని ప్రధాన కూడళ్లలో పాటు ఎగ్జిట్ పాయింట్ల వద్ద మొబైల్ వాహన తనిఖీ కేంద్రాలు ఏర్పాటు చేశారు

# యువతిపై ఏడాదిగా ముగ్గురు పోలీసులు లైంగికదాడి.. కేసు నమోదు



జైపూర్: ముగ్గురు పోలీసులు ఒక యువతిపై ఏడాదిగా లైంగికదాడికి పాల్పడ్డారు. బాధితురాలు తన తల్లితో కలిసి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో ముగ్గురు పోలీసులపై కేసు నమోదు చేశారు. రాజస్థాన్‌లోని అల్వార్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. గత ఏడాది నవంబర్‌లో తాను మైనర్‌గా ఉన్నప్పుడు ముగ్గురు పోలీస్ కానిస్టేబుల్స్ తొలుత అత్యాచారం చేశారని 18 ఏళ్ల యువతి తెలిపింది. నాటి నుంచి ఏడాదిగా తనపై లైంగికదాడికి పాల్పడుతున్నట్లు ఆరోపించింది. ఈ విషయాన్ని ఎవరికైనా చెబితే తన సోదరుడిపై తప్పుడు కేసు నమోదు చేస్తామని ఆ పోలీసులు బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొంది.కాగా, అల్వార్ జిల్లా ఎస్పీ ఆనంద్ శర్మ ఈ సంఘటనపై వెంటనే స్పందించారు. నిందితులైన ముగ్గురు పోలీస్ కానిస్టేబుల్స్ రాయిని పోలీస్ స్టేషన్‌లో, రాజ్‌గఢ్ సర్కిల్ ఆఫీసర్ కార్యాలయంలో, మలఖేడా పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. వారిని పోలీస్ లైన్స్‌కు అటాచ్ చేశారు. నిందితులపై పోక్సో చట్టంతోపాటు సామూహిక లైంగికదాడి వంటి పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిలిం సర్టిఫికేషన్ సలహా కమిటీ బోర్డ్ మెంబర్ గా సుంకరనేని కోటేశ్వర్



కొడకండ్ల,డిసెంబర్24(అక్షరం న్యూస్):నిబద్ధతతో పనిచేసే ప్రతీ కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని బీజేపీ పార్టీ మరోమారు రుజువు చేసింది.దానిలో భాగంగా బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ గా ఉన్న కొడకండ్ల మండల కేంద్రానికి చెందిన సుంకరనేని కోటేశ్వర్ కు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిలిం సర్టిఫికేషన్ సలహా కమిటీ బోర్డ్ మెంబర్ గా నియమించారు.1977 లో ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన ఆయన బీజేవైఎం కొడకండ్ల బ్లాక్ కన్వీనర్ గా,బీజేపీ కొడకండ్ల మండల అధ్యక్షునిగా,వరంగల్ జిల్లా బీజేపీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా,వరంగల్ జిల్లా బీజేపీ ప్రచార కార్యదర్శిగా,జనగామ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షునిగా తదుపరి తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ సెల్ కో కన్వీనర్ గా ప్రస్తుతం బీజేపీ పాలకుర్తి అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ గా పనిచేస్తున్నారు. ఆదివారం రోజున కొడకండ్ల మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో సుంకరనేని కోటేశ్వర్ మాట్లాడుతూ

నా నియామకానికి సహకరించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మరియు కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డికి,బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కి,జనగామ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత రెడ్డికి, జనగామ జిల్లా పూర్వ ఇన్చార్జి పాపన్నకి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేవిలన్ రెడ్డికి,జనగామ జిల్లా ఇన్చార్జి యాపసితన్నకి అదేవిధంగా రాష్ట్ర నాయకులకు,జనగామ జిల్లా నాయకులకు నా యొక్క హృదయపూర్వక కృతజ్ఞతాభి వందనాలు తెలియజేస్తున్నానని, అదేవిధంగా నా నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి నమస్సుమాంజలులని,నాకు ఇచ్చిన ఈ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలియపరిచారు.

# విజయరమణరావును సన్మానించిన పెద్దపల్లి ఆర్యవైశ్య సంఘం



**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 24 అక్షరం న్యూస్**

పెద్దపల్లి పట్టణంలోని ఆర్యవైశ్య భవన్ లో పెద్దపల్లి శాసనసభ్యులుగా ఎన్నికైన సందర్భంగా చింతకుంట విజయరమణ రావును ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా విజయరమణరావు మాట్లాడుతూ నా గెలుపు కోసం మీ ఆర్యవైశ్య సంఘం వారి కృషి చాలా ఉందని అని తమరి వైశ్య సంఘంలోని నిరుపేదలకు ఇండ్ల నిర్మాణాల కోసం ప్రభుత్వం తరుపున నుండి నా వంతు సహాయ సహకారాలు ఉంటాయని గతంలో వ్యాపారాలకు ఇబ్బందులు తెచ్చిన ట్రేడ్ లైసెన్స్ ఫీజులను తగ్గించి మీ వ్యాపారాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకునే బాధ్యత నాది అని తెలిపారు పెద్దపల్లి నియోజకవర్గంలోని ఆర్యవైశ్యులకు అన్ని రకాలుగా సహాయ సహకారాలతో పాటు వైశ్య సంఘ అభ్యున్నతికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు ఆర్యవైశ్య సంఘం నాయకులు మహిళలు యువకులు మరియు తదితరులు పాల్గొన్నారు

# వేరువేరు కార్యక్రమంలో పాల్గొన్నా పరకాల ఎమ్మెల్యే : రేవూరి ప్రకాష్ రెడ్డి



**వరంగల్ జిల్లా/ వర్ధాల నియోజకవర్గం/ అక్షర న్యూస్**

: వరంగల్ మున్సిపాలిటీ పరిధిలోగల 17వ డివిజన్ బొల్లికుంట గ్రామం లోని మహేశ్వరి గార్డన్ లో జరిగిన బొల్లికుంట గ్రామ కాంగ్రెస్ పార్టీ వీరాభిమాని వలుగుల్ల రాజు కూతురు చి,, శ్రామికా దిప్తి నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించి దీవించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి.అనంతరం వరంగల్ హాస్పిటల్ ప్రక్కన యల్ బి నగర్ లో ఆనారోగ్యంతో మృతి చెందిన గుజ్జర్ జనార్ధన్ (ఫోటో గ్రాఫర్ అజయ్ తండ్రి) పార్థీవ దేహాన్ని సందర్శించి వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చినాడు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు వేరు వేరు కుటుంబాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు



# పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యం కావాలి...

-బీఆర్ఎస్ క్యాడర్ ను కడుపులో పెట్టుకుంటాం
-కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యుడు బోయినపల్లి వినోద్ కుమార్
గుమ్లాపూర్ లో చొప్పదండి మండల స్థాయి బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం
-ఐదేళ్లలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గములో బండి సంజయ్ ఎం అభివృద్ధి చేశారో చెప్పాలి
-మోసపూరిత హామీలు.. వారెంటీలేని గ్యారెంటీ ల పేరు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్
-బీఆర్ఎస్ పదేళ్ళలో చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి
-బీఆర్ఎస్ కార్యకర్తలు అధైర్యపడొద్దు..అందరికి అండగా ఉంటాం

## పార్లమెంట్ ఎన్నికలే లక్ష్యంగా పని చేయాలి



**కరీంనగర్ డిసెంబర్ 24 (అక్షరం న్యూస్)**

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ కార్యకర్తలు పని చేయాలని, బీఆర్ఎస్ కార్యకర్తలెవరు అధైర్యపడొద్దని..అందరిని కడుపులో పెట్టి చూసుకుంటామని కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యుడు బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు.చొప్పదండి మండల స్థాయి బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆధ్వర్యంలో గుమ్లాపూర్ శివారులోని ఓ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ సమావేశానికి గౌరవ మాజీ పార్లమెంటు సభ్యుడు బోయినపల్లి వినోద్ కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ల పాలనలో కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ పార్లమెంట్ నియోజకవర్గములో నయాపైసా అభివృద్ధి చేయలేదని అన్నారు. గసొంటి వ్యక్తిని ఎంపీగా చేసి ప్రజలు ఇప్పుడు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ఇక కాంగ్రెస్ మోసపూరిత సాధ్యం కాని వారంటీ లేని ఆరోగ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిందని, అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ లు అమలు చేస్తామన్న కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి నెల కావస్తున్నా ఇంకా అమలు చేయడం లేదన్నారు.ఆనాడు అరవై ఏళ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణా ప్రాంతం దోపిడీకి గురైందని పేర్కొన్నారు.మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అన్నీ రంగాల్లో ముందుకు తీసుకుపోయారని...కాంగ్రెస్ మాత్రం అభివృద్ధి చెందిన తెలంగాణను ఆగం చేస్తుందని విమర్శలు చేశారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు వందేళ్ల ముందు చూపులోనే తెలంగాణ రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు, విద్యుత్తు ప్రాజెక్టుల నిర్మాణం చేశారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 3 మెడికల్ కళాశాలలు మాత్రమే ఉండేవని ఇప్పుడు ప్రతి జిల్లాకు మెడికల్ కళాశాల ఏర్పాటు చేసి ప్రతి ఏడాదికి 10వేల మంది వైద్యులను చేసే విధంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారూ కృషి చేశారని పేర్కొన్నారు. తెలంగాణలో నిరుపేద, బడుగు,బలహీన,వెనుకబడిన కులాల వారందరి పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలనే సంకల్పంతో వెయ్యిపైగా గురుకులాలు ఏర్పాటు చేశారని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఎప్పుడూ అమలు చేస్తుందో చెప్పాలని....అధికారంలోకి రాగానే అన్నీ హామీలు అమలు చేస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి హామీలు ఏమయ్యాయని అన్నారు.తెలంగాణ ప్రాంతాన్ని కాంగ్రెస్. మళ్లీ ఏడాది చేస్తుందని దుయ్యబట్టారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికలే లక్ష్యంగా బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రతి ఇంటీకి వెళ్లి కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజలకు తెలియజెప్పాలని పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ గడ్డపై గులాబీ జెండా ఎగురవేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి, ఎంపీపీ రవిందర్, పీఏసీఎస్ చైర్మన్ మల్లారెడ్డి, ఏఎంసీ చైర్మన్ చుక్కారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సాంబయ్య, వినయ్, చంద్రశేఖర్ గౌడ్, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయండి

## - రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

### కొల్లాపూర్ నియోజకవర్గ నీటిపారుదలపై సచివాలయంలో అధికారులతో మంత్రి జూపల్లి సమీక్ష



**నాగర్ కర్నూల్ డిసెంబరు 24 (అక్షరం న్యూస్)**

నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాజెక్ట్ ల నిమిత్తం భూసేకరణ పనుల్లో వేగం పెంచాలని, మైనర్ ఇరిగేషన్ పనులు త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. డా. బీఆర్. అంబేద్కర్ సచివాలయంలో మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పరిధిలోని సింగోటం జలాశయం, జూరాల ఎడమ కాలువ పరిధిలోని గోపల్ దిన్నె జలాశయాల్ని కలిపే లింకు కెనాల్ పనుల పురోగతి, భూసేకరణపై మంత్రి జూపల్లి కృష్ణారావు సమీక్ష నిర్వహించారు.మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పరిధిలోని సింగోటం జలాశయం నుంచి జూరాల పరిధిలోని గోపల్ దిన్నె జలాశయం నింపడం ద్వారా దిగువనున్న 35వేల ఎకరాలకు సాగునీరు అందించడం లక్ష్యంతో లింకు కెనాల్ పనులకు రూపకల్పన చేశారు. అయితే నత్తనడకన పనులు కొనసాగుతుండటంపై మంత్రి ఆరా తీశారు. భూసేకరణలో జాప్యం కారణంగా పనులు ఆలస్యం అవుతున్నట్లు అధికారులు మంత్రికి వివరించారు.భూసేకరణ సమస్యలపై ఇప్పటికైనా నీటిపారుదల, రెవెన్యూ శాఖ అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని, పరిహారం సంగతి తేలితే పనులు వేగం అందుకునే అవకాశం ఉందని, ఆ దిశగా చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు.కెనాల్ నిర్మాణం వల్ల భూములు కోల్పోతున్న వాళ్లంతా చిన్న సన్నకారు రైతులేనని, వారికి సరియైన పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. దీనికి సంబంధించి ప్రతిపాదనలను వెంటనే రూపొందించి, నివేదికను సమర్పించాలని చెప్పారు. రెవెన్యూ అధికారుల సమన్వయంతో పని చేసి త్వరితగతిన భూసేకరణ ప్రక్రియ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని, దీనిపై తాను కలెక్టర్ తో కూడా మాట్లాడుతానని మంత్రి జూపల్లి తెలిపారు.సాధ్యమైనంత త్వరగా భూ సేకరణ ప్రక్రియను పూర్తి చేసి కెనాల్ పనులు చేపట్టే విధంగా దృష్టి సారించాలన్నారు. ఈ పనులు పూర్తైతే చివరి ఆయకట్టు వరకు నీరందుతుందని పేర్కొన్నారు. 1500 ఎకరాల ఆయకట్టుకు నీరందించే జిల్దార్ తిప్ప చెరువు పనుల పురోగతిపై మంత్రి ఆరా తీశారు.జిల్దార్ తిప్ప చెరువు నింపడానికి ప్యాకేజీ - 30తో పాటు బాచారం, యాపట్ల, మారేడ్ మాన్ దిన్నె, జిల్దార్ తిప్ప గ్రామాల పరిధిలోని ఆయకట్టుకు నీరందించే పనులకు సంబంధించి ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. నీటి లభ్యత ఉన్న చోట చెరువుల ద్వారా పూర్తిస్థాయిలో డిస్ట్రిబ్యూటర్ కింద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సాగునీరందించాలని పేర్కొన్నారు. ప్రధానంగా చెరువుల కింద ఎంత ఆయకట్టు ఉందో నీటిపారుదల శాఖ ఇంజనీర్లు, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో వాస్తవ వివరాలు అందించాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో ఎస్.ఇ. విజయ భాస్కర్ రెడ్డి, ఈఈ శ్రీనివాస్ రెడ్డి, సంజీవ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ సెంటర్‌లతో ప్రజలకు తిప్పలు

### ఆధార్ సెంటర్‌ల సంఖ్య పెంచాలని డిమాండ్
### జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలని ఆవేదన





**భద్రాచలం డిసెంబర్ 24 (అక్షరం న్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణంలో ఏర్పాటు చేసిన ఆధార్ సెంటర్ లతో భద్రాచలం ప్రజలు తిప్పలు పడుతూ తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఆధార్ కార్డు పది సంవత్సరాలు పూర్తయిన ఆధార్ కార్డులన్నింటిని అప్ డేట్ చేయాలని పిలుపునివ్వడంతో ప్రజలందరూ ఆధార్ సెంటర్ బాట పట్టారు. భద్రాచలం పట్టణంలో ప్రధాన పోస్ట్ ఆఫీస్ కార్యాలయం, యూనియన్ బ్యాంక్ లో ఆధార్ సెంటర్ లను ఏర్పాటు చేశారు. దీంతో భద్రాచలంలో సుమారు 50 నుంచి 60 వేల జనాభా గల భద్రాచలం పట్టణానికి కేవలం రెండు ఆధార్ సెంటర్ లు మాత్రమే కేటాయించడంతో ఒక వ్యక్తి ఆధార్ అప్డేట్ చేయడానికి సుమారు 20 నుంచి 30 నిమిషాల వరకు సమయం కేటాయించాల్సి వస్తుంది. దీంతో రద్దీ ఎక్కువైపోయి ఒక రోజులో 40 నుంచి 50 మందికి మాత్రమే ఆధార్ కార్డు అప్డేట్ కు అవకాశం కలుగుతోంది. దీనితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వృద్ధులు, చంటి పిల్లల తల్లులు క్యూ లైన్ లో నిలబడలేక అసహనానికి గురవుతూ ఆధార్ సెంటర్ల వద్ద నిత్యం ఒకరిపై ఒకరు గొడవలకు దిగుతున్నారు. అటు ఆధార్ ఆపరేటర్ పైకి సైతం వాగ్విదానికి దిగుతున్నారు. అధికారులు స్పందించి ఆధార సెంటర్ల సంఖ్యను పెంచాలని భద్రాద్రి ప్రజలు కోరుకుంటున్నారు.. విద్యార్థులకు, వృద్ధులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్న నేపథ్యంలో కలెక్టర్ దృష్టి సారించి వెంటనే ఆధార్ సెంటర్ లను ఎక్కువగా ఏర్పాటు చేయించాలని ప్రజలు కోరుకుంటున్నారు. గతంలో మీ సేవ కేంద్రాలలో కూడా ఆధార్ సెంటర్లను ఏర్పాటు చేయడంతో ఇబ్బంది లేకుండా ఎవరికి వారు కొత్త ఆధార్ కార్డు ఆన్ లైన్ చేసుకునేవారమని తప్పులను సరి చేసుకునేవారమని అందువల్ల ఇబ్బందులు లేకుండా ఉండేదని ప్రజల ఆరోపిస్తున్నారు. ఇకనైనా ఆధార్ సెంటర్ లను మీ సేవ కేంద్రాలకు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు

# నిమ్మపల్లిలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**రాజన్న సిరిసిల్ల/ స్టాపర్ డిసెంబర్ -24 (అక్షరం న్యూస్):**

కోనరావు పేట మండలం నిమ్మపల్లి గ్రామంలో పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. 2010-2011 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన విద్యార్థులు ఒకరినొకరు కలుసుకున్నారు. ఓకే పాఠశాలలు చదువుకున్న అందరూ ఒకచోట కలుసుకొని తమ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. 12 సంవత్సరాల తర్వాత ఒకరినొకరు కలుసుకోవడం ఆనందంగా ఉందని పూర్వ విద్యార్థులు అన్నారు. 12 సంవత్సరాల క్రితం నిమ్మ పెల్లి జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో చదువుకున్న తాము వ్యాపారవేత్తలుగా ప్రభుత్వ ఉద్యోగులుగా సెటిల్ అయ్యామని తెలిపారు.



# సంక్రాంతి బరిలో కొత్త సినిమాలు

### తగ్గేదే ..లేదంటున్న నిర్మాతలు

**హైదరాబాద్, డిసెంబర్24** అక్షరం న్యూస్

సంక్రాంతి పండగ తెలుగు సినిమా ప్రేక్షకులకి ఇంకా ప్రాముఖ్యమైనది. ఈ పండగకి తెలుగు సినిమాలు విడుదలవడం, ప్రేక్షకులు విపరీతంగా చూడటం, నిర్మాతలకి కాసుల వర్షం కురియడం పరిపాటి. అందుకనే సంక్రాంతికి మూడు నాలుగు సినిమాలు విడుదలవుతూ ఉంటాయి. అయితే అవి విడుదలైనప్పుడు రెండు సినిమాలు ఒకే తేదీలో కాకుండా ఒక్కోరోజు ఒక్కో సినిమా విడుదలయేటట్టు చూసుకుంటారు. కానీ ఈసారి ఎక్కువ సినిమాలు, అదే ఒకటే రోజు రెండు సినిమాలు విడుదలవడంతో నిర్మాతలు తెలుగు ఫిలిం ఛాంబర్ లో సమావేశం నిర్వహించారు. ఒకేరోజు అన్ని సినిమాలు విడుదల కాకుండా ఒకరోజు అటుఇటుగా విడుదల చేస్తే బాగుంటుందన్న అభిప్రాయం వచ్చింది. ఈ సమావేశం తెలుగు ఫిలిం ఛాంబర్ అధ్యక్షుడు దిల్ రాజు అధ్యక్షతన జరిగింది. సమావేశానికి నిర్మాతలు నాగవంశీ (గుంటూరు కారం), విశ్వ ప్రసాద్ (ఈగల్), శ్రీనివాస్ చిట్టూరి (నా సామి రంగ) హాజరు అయినట్టుగా తెలిసింది. 'హనుమాన్' నిర్మాత నిరంజన్ రెడ్డి ఈ సమావేశానికి రాలేదు, అతని కోసం ఒక అరగంటపాటు ఎదురుచూసినా అతను రాలేను అని చెప్పినట్టుగా సమాచారం. అయితే 'సైంధవ్' నిర్మాత సెన్సారు కార్యక్రమాల్లో బిజీగా ఉండటంతో దర్శకుడు శైలేష్ కొలను హాజరయినట్టుగా తెలిసింది. ఈ సినిమాలే కాకుండా ఇంకో రెండు డబ్బింగ్ సినిమాలు కూడా సంక్రాంతికి విడుదలవుతున్నాయి, కానీ ఇక్కడ తెలుగు సినిమాలకే ప్రాముఖ్యం ఇవ్వనున్నారు అని కూడా తెలుస్తోంది. ఈ సమావేశంలో జనవరి 12న విడుదలయ్యే 'గుంటూరు కారం', 'హనుమాన్' నిర్మాతలని ఒకరోజు ముందుకు జరపాలని సూచించారని తెలుస్తోంది. ఎందుకంటే ఒకేరోజు రెండు సినిమాలంటే రెవిన్యూ పోతుంది అనే ఉద్దేశంతో చెప్పారు, 'హనుమాన్' నిర్మాతలు తమకి హిందీ భాషతో ఒప్పందం అయి పోయింది అందుకని ముందుకు జరగడం కష్టం అని చెప్పినట్టుగా తెలిసింది. ఇక 'గుంటూరు కారం' నిర్మాతలు అలోచించి చెప్తాం అని అన్నట్టుగా తెలిసింది. 'నా సామి రంగ' నిర్మాత తమ సినిమా కథ సంక్రాంతి పండగ నేపథ్యంలో ఉంటుంది కాబట్టి, విడుదల వాయిదా వెయ్యడం కష్టం అని చెప్పారు. అయితే మిగతా సినిమాలన్నీ జనవరి 13, 14, 15 తేదీల్లో విడుదలవుతున్నాయి. మొతశ్తేంమీద ఈ సమావేశం చర్చలు అంత సానుకూలంగా జరగలేదనే చెప్పాలి.







# ఏషియన్ వీక్లీ జాబితాలో 25వ స్థానంలో ఎన్టీఆర్

**హైదరాబాద్, డిసెంబర్24** అక్షరం న్యూస్

'ఆర్ఆర్ఆర్'తో గ్లోబల్‌స్టార్‌గా అవతరించిన అగ్రహీరో ఎన్టీఆర్ మరో ఘనతను కూడా సొంతం చేసుకున్నాడు. ఆసియాలో 2023 టాప్ 50లో నిలిచిన నటుల జాబితాను 'ఏషియన్ వీక్లీ' ప్రకటించింది. అందులో 25వ స్థానాన్ని దక్కించుకున్నాడు. ఈ జాబితాలో షారుక్‌ఖాన్ ప్రథమ స్థానంలో నిలవగా, పలువురు బాలీవుడ్ నటులు కూడా ఇందులో చోటు దక్కించుకున్నారు. అయితే, తెలుగు సినిమా నుంచి ఈ జాబితాలో స్థానం సంపాదించుకున్న ఏకైక నటుడు ఎన్టీఆర్ మాత్రమే. 'ఈస్టర్న్ ఐ 2023' పేరిట ఈ జాబితాను విడుదల చేశారు. దీనితోపాటుగా అమెరికన్ మ్యాగజైన్ 'వెరైటీ' ఇటీవల ప్రకటించిన 500మంది అత్యంత ప్రతిభాశీలుర జాబితాలో తారక్, రాజమౌళీలకు చోటు దక్కడం విశేషం. ఇక సినిమాల విషయానికొస్తే ప్రస్తుతం తారక్ 'దేవర' సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో జాన్వీకపూర్ కథానాయిక. సైఫ్ ఆలీఖాన్ ప్రతినాయకునిగా నటిస్తున్నారు. కొసరాజు హరికృష్ణ నిర్మిస్తున్న ఈ ఫ్రాంచైజ్‌లో తొలిభాగం ఏప్రిల్ 5న విడుదల కానుంది.



# నిర్మాతల మండలి నుంచి సురేశ్ కొండేటి బహిష్కరణ

**హైదరాబాద్, డిసెంబర్24** అక్షరం న్యూస్

మామూలు స్థాయి నుంచి అగ్రనటుడు చిరంజీవి సహకరాంతో నిర్మాతగా ఎదిగిన సురేశ్ కొండేటిని నిర్మాతల మండలి బహిష్కరించింది. నిర్మాతల మండలి నుండి, తెలుగు ఫిలిం ఛాంబర్ నుండి అధికారికంగా బహిష్కరించినట్టు తెలుగు నిర్మాతల మండలి ప్రధాన కార్యదర్శి టి ప్రసన్న కుమార్ చెప్పారు. ఇప్పుడు అతను ఇక దేనిలోనూ సభ్యుడు కాదని, నిర్మాతగా, తెలుగు ఫిలిం ఛాంబర్ అఫ్ కామర్స్ సభ్యుడిగా, ఇంతవరకు అతను పొందిన రాయితీలు ఇకముందు నుండీ ఏవీ అతనికి ఇక రావని తెలిసింది. అతని తీరుతో చిత్రపరిశ్రమ తలెత్తుకోలేని దశకు వచ్చిందని భావిస్తున్నారు. ఇటీవల అగ్రనిర్మాత అల్లు అరవింద్ కూడా ఆయన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ..అతనికి తమకు ఎలాంటి సంబంధం లేదని ప్రకటించారు. మూవీ ఆర్టిస్టు అసోసియేషన్ మా అధ్యక్షుడు విష్ణు మంచు న్యూజిలాండ్‌లో తన సినిమా 'కన్నప్ప' షూటింగ్ లో బిజీగా ఉన్నందు వలన హైదరాబాదు వచ్చాక, సురేష్ కొండేటి మీద ఎటువంటి చర్య తీసుకోవాలనేది నిర్ణయం జరుగుతుందని తెలుస్తోంది. అక్కడ కూడా అతన్ని మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ (మా) నుండి బహిష్కరించే అవకాశాలు వున్నట్టుగా తెలిసింది. సంతోషం పత్రిక నడుపుతున్న సురేష్ కొండేటి గోవాలో నిర్వహించిన అవార్డుల వేడుక చాలా గందరగోళానికి గురవటమే కాకుండా, ఆ వేడుకకి వచ్చిన తెలుగు సినిమా సెలబ్రెటీలు, ఇతర భాషా నటీనటులు, సాంకేతిక నిపుణులు అందరూ ఎంతో ఇబ్బంది పడ్డారు. అవార్డుల వేడుకకు వచ్చిన అతిథులందరికీ ఎంతో అవమానం కూడా జరిగిందని తెలిసింది. ఈ వేడుక జరిపిన సురేష్ కొండేటి అవార్డుల వేడుక మధ్యలోనే బయటకి వెళ్ళిపోయినట్టుగా తెలుగు ఫిలిం ఛాంబర్ అఫ్ కామర్స్ ఒక ప్రకటనలో చెప్పింది. సురేష్ కొండేటి చేసిన కొన్ని తప్పుడు ప్రచారాల వలన ఎంతో చెడ్డ పేరు రావటంతో,సంజాయిషీ కోరుతూ తెలుగు ఫిలిం ఛాంబర్ అఫ్ కామర్స్, తెలుగు నిర్మాతల మండలి ఒక నోటీసు ఇచ్చినా తలబిరుసుతో జవాబు కూడా ఇవ్వలేదని తెలిసింది. నిర్మాతల మండలిలో చర్చించిన పిదప అందరూ ఏకగ్రీవంగా సురేష్ కొండేటిని బహిష్కరించాలని నిర్ణయం తీసుకున్నారని తెలిసింది.



# కనగరాజ్ బాటలో జైలర్ దర్శకుడు

హైదరాబాద్, డిసెంబర్24 అక్షరం న్యూస్

తమిళ చిత్రసీమలో ప్రస్తుతం ఉన్న స్టార్ దర్శకులలో నెల్సన్ దిలీప్ కుమార్ ఒకడు. ఒక ప్రైవేట్ టెలివిజన్‌లో అసిస్టెంట్‌గా కెరీర్ ప్రారంభించిన నెల్సన్ 2010లో దర్శకుడిగా ఎంట్రీ ఇచ్చాడు. నటుడు శింబుతో వెట్టై మన్నన్ అనే సినిమాను తీయగా.. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ అందుకుంది. ఇక ఈ సినిమా తర్వాత నయనతారను ప్రధాన పాత్రలో పెట్టి కొలమావు కోకిల అనే డార్క్ కామెడీ సినిమా తీసి విజయం అందుకున్నాడు. అనంతరం శివ కార్తికేయన్‌తో డాక్టర్ వరుణ్ సినిమా తీసి రూ.100 కోట్ల క్లబ్‌లో చేరాడు. ఇక రీసెంట్‌గా రజనీకాంత్ హీరోగా వచ్చిన 'జైలర్' సినిమాతో మరో బ్లాక్ బస్టర్ అందుకున్నాడు నెల్సన్. ఇదిలా ఉంటే.. లియో దర్శకుడు లోకేష్ కనగరాజ్ ప్రతిభావంతులైన సాంకేతిక నిపుణుల్ని ప్రోత్సహించడానికి నిర్మాణ రంగంలో అడుగుపెట్టిన విషయం తెలిసిందే. 'జి స్క్వాడ్' పేరుతో నిర్మాణ సంస్థను ప్రారంభించి ఫైట్ క్లబ్ అనే మూవీ కూడా తీశాడు. అయితే ఇప్పుడు లోకేష్ కనగరాజ్ బాటలో నెల్సన్ అడుగులు వేయబోతున్నాడు. నెల్సన్ తన దగ్గర పనిచేసే అసిస్టెంట్ డైరెక్టర్లకు అవకాశాలు ఇవ్వడానికి నిర్మాణ సంస్థను ప్రారంభించే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. తమిళంలో ప్రస్తుతం స్టార్ దర్శకుడిగా కొనసాగుతున్న నెల్సన్ నిర్మాణ రంగంలోనూ తన సత్తా చాటాలని భావిస్తున్నాడు. కాగా దీనిపై నెల్సన్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.




## సలార్ బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ అదుర్స్

**హైదరాబాద్, డిసెంబర్24** అక్షరం న్యూస్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కథానాయకుడిగా ప్రశాంత్‌నీల్ దర్శకత్వంలో తెరకెక్కిన తాజా చిత్రం 'సలార్. దేశవ్యాప్తంగా భారీ అంచనాల నడుమ శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చిన విషయం తెలిసిందే. ఈ సినిమాకు అంతటా పాజిటివ్ రెస్పాన్స్ రావడంతో భారీ ఓపెనింగ్స్ రాబడుతున్నది. అయితే ప్రశాంత్‌నీల్ సినిమాలలో పాటల కంటే బీజీఎం(బ్యాక్ గ్రౌండ్ స్కోర్)కే ఎక్కువ క్రేజ్ ఉంటుదన్న విషయం తెలిసిందే. కేజీఎఫ్ సినిమాలు బాక్సాఫీస్ వద్ద రికార్డు సృష్టించడానికి కూడా ముఖ్య కారణం బీజీఎం. రాఖీ ఎలివేషన్ అప్పుడు అయిన, గరుడ ఎంట్రీ సీన్ అయిన సినిమాను నడిపించింది బీజీఎం అని చెప్పకతప్పదు.ఇదిలావుంటే.. లేటెస్ట్‌గా వచ్చిన సలార్‌లో కూడా బీజీఎం ప్రధాన బలంగా పనిచేసింది. ముఖ్యంగా ప్రభాస్ ఎంట్రీ బీజీఎం గూస్ బంప్స్ తెప్పించింది. ఇక ఈ సినిమాకు ప్రధాన బలమైన బీజీఎంను తాజాగా చిత్ర యూనిట్ రిలీజ్ చేసింది. 'సౌండ్ ఆఫ్ సలార్' పేరుతో ఈ వీడియోను విడుదల చేయగా.. రవి బస్రూర్ సంగీత సారథ్యంలో రూపొందిన ఈ అద్భుతమైన సౌండ్ ట్రాక్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.

## డియర్ దేవా..బాక్సాఫీస్ ఫైర్




### సలార్‌పై చిరు ప్రశంసలు

**హైదరాబాద్, డిసెంబర్24** అక్షరం న్యూస్


పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం సలార్ భారీ అంచనాల నడుమ శుక్రవారం ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమాకు అంతటా పాజిటివ్ రెస్పాన్స్ రావడంతో భారీ ఓపెనింగ్స్ రాబడుతున్నది. దీంతో ప్రభాస్ ఫ్యాన్స్ తో పాటు ప్రేక్షకులు సైతం ఈ సినిమా చూసేందుకు బారులుతీరున్నారు. అయితే ఈ సినిమా చూసిన మెగాస్టార్ చిరంజీవి సలార్‌పై ప్రశంసలు కురిపించాడు. డియర్ దేవా (ప్రభాస్)కి ముందుగా శుభాకాంక్షలు తెలుపుతున్నాను. సలార్ సీజ్ ఫైర్ బాక్సాఫీస్ వద్ద అదరగొడుతుంది. అద్భుతమైన సినిమాను తెరకెక్కించిన దర్శకుడు ప్రశాంత్ నీల్ కు కుడోస్. పృథ్వీరాజ్ సుకుమారన్, శృతి హాసన్, జగపతి బాబు ఈ సినిమాలో అద్భుతంగా నటించారు. మిగతా టెక్నీకల్ టీం అంతా సినిమా కోసం ఎంతో కష్టపడ్డారు. ప్రతి ఒక్కరికీ అభినందనలు అంటూ చిరు ట్విట్టర్‌లో రాసుకొచ్చారు. ఇక ఈ మూవీకి చిరు రివ్యూ ఇవ్వడంతో ప్రభాస్ ఫ్యాన్స్ సంతోషంలో మునిగిపోతున్నారు.

## సలార్ మొదటిరోజు కలెక్షన్స్ టాప్

**హైదరాబాద్, డిసెంబర్24** అక్షరం న్యూస్

'సలార్' మొదటి రోజు కలెక్షన్ల విషయానికి వస్తే, ప్రభాస్ బాక్స్ ఆఫీస్ దగ్గర తన సత్తా మరోసారి చూపించాడు అని అర్థం అవుతోంది. నైజాం కింగ్ ఎవరంటే ప్రభాస్ అని టక్కున చెప్పేస్తారు, ఆలా వున్నాయి 'సలార్' మొదటి రోజు కలెక్షన్స్. నైజాం ఏరియాలో మొదటి రోజు సలార్ రూ.22.55 కోట్ల షేర్ కలెక్టు చేసి అల్ టైమ్ రెండో స్థానంలో నిలిచింది. మొదటి స్థానంలో 'ఆర్ఆర్ఆర్' రూ.23.35 కోట్ల షేర్ తో అగ్రస్థానంలో వుంది. అయితే 'ఆర్ఆర్ఆర్' మల్టీ స్టారర్ సినిమా అందులో రామ్ చరణ్, జూనియర్ ఎన్టీఆర్ ఇద్దరు కథానాయకులు, రాజమౌళి దర్శకుడు. ఈ 'సలార్' సినిమా మొత్తం ప్రభాస్ పవర్ మీదే నడిచింది, రెండో స్థానంలో నిలిచింది, ప్రభాస్ సత్తా ఏంటో తెలిసింది. ఇక రెండు తెలుగు రాష్ట్రాల్లో కలిపి ఈ సినిమా సుమారు రూ.40 కోట్ల షేర్ కలెక్టు చేసినట్టుగా ట్రేడ్ అనలిస్ట్లు చెపుతున్నారు. అలాగే ప్రపంచం మొత్తం మీద ఈ సినిమా సుమారు రూ.95 కోట్ల షేర్ కలెక్టు చేసి నెంబర్ వన్ సినిమాగా నిలిచిందని చెపుతున్నారు. గ్రాస్ పరంగా చూసుకుంటే ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా రూ.180 కోట్లు కలెక్టు చేసిందని అంటున్నారు.

## ఫోర్బ్స్ మ్యాగజైన్ కవర్‌పై చెర్రీ దంపతులు





**హైదరాబాద్, డిసెంబర్24** అక్షరం న్యూస్

టాలీవుడ్ మెగా హీరో రామ్ చరణ్ దంపతులు మరో అరుదైన ఘనత సాధించారు. తాజాగా వీరిద్దరూ ప్రతిష్టాత్మక ఫోర్బ్స్ మ్యాగజైన్ కవర్ పేజీపై దర్శనమిచ్చారు. అయితే ఇప్పటివరకు ఏ టాలీవుడ్ జంట ఇలా ఫోర్బ్స్ మ్యాగజైన్ కవర్ పేజీపై కనిపించలేదు. మొదటిసారి అరుదైన గౌరవాన్ని అందుకున్నారు రామ్ చరణ్ దంపతులు. దీంతో మెగా ఫ్యాన్స్ సంతోషంలో మునిగి పోతున్నారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్? మీడియాలో వైరల్‌గా మారాయి. ఫోర్బ్స్ మ్యాగజైన్ ఇంటర్వ్యూలో భాగంగా ఈ ఫొటో షూట్ జరుగగా.. సూపర్ కపుల్ అంటూ కవర్ పేజీపై క్యాప్షన్ ఇచ్చారు.

ఈ ఫొటోలో పింక్ కలర్ డిజైనర్ డ్రెసుల్లో చరణ్, ఉపాసన ఎంతో అందంగా కనిపిస్తున్నారు. రామ్ చరణ్. ఉపాసనల లవ్ స్టోరీ, వైవాహిక జీవితంలో ఒకరినొకరు ఎలా సపోర్ట్ చేసుకుంటున్నారు. క్లీంకార వారి జీవితంలోకి వచ్చాక ఎలాంటి మార్పులు వచ్చాయి అనేది ఈ ఇంటర్వ్యూలో వెల్లడించారు ఈ మెగా జంట.

## వసూళ్లు రాబట్టలేక పోతున్న డంకీ





**హైదరాబాద్, డిసెంబర్24** అక్షరం న్యూస్

బాలీవుడ్ స్టార్ హీరో షారుఖ్ ఖాన్ 'డంకీ' సినిమాతో మరోసారి అడియన్స్ ముందుకు వచ్చాడు ఈ కింగ్ ఖాన్. స్టార్ డైరెక్టర్ రాజ్ కుమార్ హిరాణి దర్శకత్వంలో షారుఖ్ నటించిన ఈ కామెడీ ఎంటర్‌టైనర్ డిసెంబర్ 21న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే ఈ సినిమా తొలి రోజు కలెక్షన్లు చూసుకుంటే.. బాక్సాఫీస్ వద్ద అంతగా సెన్సేషన్ సృష్టించలేకపోయింది. మొదటి రోజే పాజిటివ్ రెస్పాన్స్ అందుకున్న ఈ సినిమా కలెక్షన్స్ మాత్రం షారుఖ్ రేంజ్‌లో రాబట్టలేకపోయింది. ఈ సినిమా తొలి రోజు రూ.58 కోట్ల కలెక్షన్లు రాబట్టింది. ఇక షారుఖ్ కెరీర్‌లో అత్యంత లీస్ట్ కలెక్షన్స్ వచ్చింది ఈ సినిమాకే. మరోవైపు ప్రభాస్ 'ఆదిపురుష్' సినిమా కంటే 'డంకీ' తక్కువ కలెక్షన్స్ అందుకుందని ఇండస్ట్రీలో టాక్.

## సలార్ బ్లాక్ బస్టర్..ప్రభాస్ అదుర్స్

### తొలిరోజే చూసి యంగ్‌హీరోల కామెంట్స్

**హైదరాబాద్, డిసెంబర్24** అక్షరం న్యూస్




సెలబ్రెటీలు కూడా సలార్ సినిమాను తొలిరోజే చూసి థ్రిల్ అవుతున్నారు. టాలీవుడ్ యంగ్ హీరోలు నిఖిల్, నవీన్ పోలిశెట్టి అయితే సినిమా చూసి రివ్యూలు కూడా పెట్టేశారు. ఇప్పుడే సలార్ సినిమా చూశా. మాన్‌స్టర్ బ్లాక్‌బస్టర్ అంతే.. ప్రభాస్ ఒక అద్భుతం. అతను స్క్రీన్‌పై ఉన్నంతసేపు గూస్‌బంప్స్ వచ్చేస్తాయంటూ నిఖిల్ సిద్దార్థ ట్విట్టర్ (ఎక్స్) ద్వారా రివ్యూ ఇచ్చాడు. ఇంత అద్భుతమైన చిత్రాన్ని అందించినందుకు డైరెక్టర్ ప్రశాంత్ నీల్, హోంబలే ఫిలింస్‌కు కంగ్రాట్స్ చెప్పారు. అలాగే బ్లాక్‌బస్టర్ సలార్ మూవీని తప్పక చూడాలని ఫ్యాన్స్‌కు సజెస్ట్ చేశాడు. ఇక యంగ్ హీరో నవీన్ పోలిశెట్టి కూడా సలార్ చూసి తన అభిప్రాయాన్ని ట్విట్టర్ (ఎక్స్) ద్వారా పంచుకున్నాడు. సలార్ సినిమా థియేటర్ల దగ్గర ఎంతో జోష్ నింపిందని తెలిపాడు. చాలా రోజుల నుంచి అందరూ ప్రభాస్ అన్నను ఇలా చూడాలనే వెయిట్ చేస్తున్నారని అన్నాడు. చెప్పాను కదా బాక్సాఫీస్ బద్దలయిపోద్ది అని అంటూనే.. ప్రభాస్‌కు, సలార్ టీమ్‌కు కంగ్రాట్స్ చెప్పాడు.

## సలార్ ఓటిటికి అప్పుడే బిజినెస్

### 200కోట్లకు సొంతం చేసుకున్న నెట్‌ఫ్లిక్స్

**హైదరాబాద్, డిసెంబర్24** అక్షరం న్యూస్

'సలార్' డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకుంది. తెలుగుతో పాటు హిందీ, కన్నడ, మలయాళ, తమిళ భాషల్లో సినిమాను విడుదల చేశారు. నెట్‌ఫ్లిక్స్ ఓటీటీలో ఆ ఐదు భాషల్లోనూ సినిమా స్ట్రీమింగ్ కానుంది. 'సలార్' థియేటర్లలో విడుదల అయ్యే వరకు ఓటీటీ పార్ట్నర్ ఎవరు అనేది రివీల్ చేయలేదు. సిల్వర్ స్క్రీన్ మీద తమ డిజిటల్ పార్ట్నర్ నెట్‌ఫ్లిక్స్ అని అనౌన్స్ చేశారు. సుమారు 200 కోట్లకు అటు ఇటుగా డీల్ జరిగిందని టాక్. ఈ సినిమా డిజిటల్ రైట్స్ విషయంలో సరికొత్త రికార్డు క్రియేట్ చేసిందని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. థియేటర్లలో విడుదలైన ఎన్ని వారాలకు ఈ సినిమా ఓటీటీలో వస్తుందనేది కొన్ని రోజులు ఆగితే తెలుస్తుంది.

## జియోకు దక్కిన డంకీ ఓటిటి హక్కులు




**హైదరాబాద్, డిసెంబర్24** అక్షరం న్యూస్

షారుఖ్ ఖాన్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'డంకీ' గురువారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. ప్రస్తుతం పాజిటివ్ టాక్‌తో దూసుకెళుతుంది. దీంతో ఈ సినిమాను చూసేందుకు ఆడియెన్స్ ఆసక్తిని కనబరుస్తున్నారు. ఈ సినిమాకు ఓటీటీకి సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. ఈ సినిమాను ప్రముఖ ఓటీటీ దిగ్గజం జియో సినిమాస్ రూ.155 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసినట్లు సమాచారం. దీంతో రికార్డు ధరకు డంకీ ఓటీటీ రైట్స్ పోవడంతో షారుక్ ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇక ఈ సినిమా కథ విషయానికి వస్తే.. పంజాబ్‌లోని ఓ చిన్న గ్రామంలో నలుగురు స్నేహితులు ఇంగ్లండ్ వెళ్ళాలి అనుకుంటారు. అయితే వారు వెళ్లడానికి డబ్బు కానీ, వీసాలకి తగినంత చదువు కానీ ఉండదు. ఈ క్రమంలోనే ఆ ఊరికి వచ్చిన హార్డీ సింగ్ (షారుక్ ఖాన్) వారి పరిస్థితిని అర్థం చేసుకుని ఇంగ్లండ్ తీసుకెళుతానని చెబుతాడు. దీనికోసం హార్డీ ప్రణాళికలు చేస్తాడు. అయితే ఈ ఐదుగురిలో ఒకరికి మాత్రమే వీసా వస్తుంది. మిగిలినవారికి దారులు మూసుకుపోతాయి. ఈ క్రమంలోనే వారు ఇంగ్లండ్ వెళ్లడానికి అక్రమ మార్గం ఎంచుకుంటారు. దొంగతనంగా డంకీ ట్రావెల్ ద్వారా లండన్?కు వెళ్లాలి అనుకుంటారు. మరి వారి ప్రయత్నం ఎంతవరకు సక్సెస్ అయ్యింది? ఈ ప్రయాణంలో ఎదురైన ఇబ్బందులు ఏంటి? అసలు వాళ్ళు లండన్ కి ఎందుకు వెళ్ళాలి అనుకుంటున్నారు? అనేది అసలు కథ.

# బాహుబలి తరవాత మరో హిట్




**హైదరాబాద్, డిసెంబర్24** అక్షరం న్యూస్

సలార్ చిత్రంతో టాలీవుడ్ స్టార్ నటుడు ప్రభాస్ సూపర్ హిట్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. 'బాహుబలి' ఫ్రాంచైజీ తర్వాత ప్రభాస్ నుంచి ఆశించిన స్థాయిలో సినిమాలు రాలేదు. దీంతో చాలా కాలంగా ప్రభాస్ అభిమానులు హిట్ కోసం ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో ప్రేక్షకుల ముందుకొచ్చిన సలార్ చిత్రం సూపర్ హిట్ టాక్ సొంతం చేసుకుంది. దీంతో డార్లింగ్ అభిమానుల ఆనందాలకు అవధుల్లేకుండా పోయాయి. ఈ సినిమాను చూసేందుకు థియేటర్ల వద్దకు ఫ్యాన్స్ క్యూ కట్టారు. సినిమా థియేటర్స్ వద్ద టపాసులు పేల్చి తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు. పలు చోట్ల ప్రభాస్ భారీ కటౌట్స్ ఏర్పాటు చేసి పాలాభిషేకాలు చేసారు. డ్యాన్సులు, డప్పు చప్పుళ్లతో హోరెత్తించారు. కొన్ని చోట్ల థియేటర్స్ ముందు ప్రభాస్ పోస్టర్లు పెట్టి కొబ్బరికాయలు కొట్టి తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు. ఇందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కేజీఎఫ్ ఫ్రాంచైజీ లాంటి ఇండస్ట్రీ బ్లాక్ బస్టర్ హిట్టందించిన ప్రశాంత్ నీల్‌ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. సలార్‌లో శృతిహాసన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించగా.. జగపతిబాబు, బాబీ సింహా, ఈశ్వరీ రావు, శ్రియారెడ్డి, జాన్ విజయ్, సప్తగిరి, సిమ్రత్ కౌర్, పృథ్వీరాజ్ ఇతర కీలక పాత్రలు పోషించారు. మాలీవుడ్ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ వరదరాజ మన్నార్ ది కింగ్ పాత్రలో నటించాడు.

# ధనుష్ కెప్టెన్ మిల్లర్ ఫస్ట్ లుక్ రిలీజ్



**హైదరాబాద్, డిసెంబర్24** అక్షరం న్యూస్

కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ వరుస సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. వీటిలో ధనుష్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న మూవీ కెప్టెన్ మిల్లర్. అరుణ్ మథేశ్వరన్ దర్శకత్వం వహిస్తున్నాడు. యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతున్న కెప్టెన్ మిల్లర్ నుంచి లాంఛ్ ఫస్ట్ సింగిల్ కిల్లర్ లో ధనుష్ కెప్టెన్ మిల్లర్‌గా ఎర్రటి స్కార్ఫ్ కట్టుకొనిచేతిలో తుపాకీతో అగ్రెసివ్ లుక్‌లో కనిపిస్తూ ఔరా అనిపిస్తున్నాడు. థియేటర్లలో ప్రభాస్ మేనియా కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఇక నెక్ట్స్ ఫీవర్ ధనుష్‌దేనంటూ నెట్టింట కెప్టెన్ మిల్లర్ హ్యాష్ ట్యాగ్ ట్రెండింగ్ అవుతోంది. యాక్టింగ్ మాన్‌స్టర్ ధనుష్.. కెప్టెన్ మిల్లర్ ఆన్ ది వే అంటూ క్యూరియాసిటీ పెంచేస్తున్నారు నెటిజన్లు, మూవీ లవర్స్. ధనుష్ కామ్రేడ్ అవతార్‌లో కనిపిస్తూ.. సమరానికి అందరినీ మేల్కొలుపుతున్నట్టుగా ఉన్న కెప్టెన్ మిల్లర్ లుక్ ఇప్పటికే నెట్టింటిని షేక్ చేస్తోంది. ఈ చిత్రంలో కోలీవుడ్ భామ ప్రియాంక అరుళ్ మోహన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోండగా.. సందీప్ కిషన్, నివేదితా సతీశ్, అమెరికన్ యాక్టర్, ఆర్‌ఆర్‌ఆర్ ఫేం ఎడ్వర్డ్ సొన్నెన్‌బ్లిక్ ఇతర ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. విప్లవయోధుడు కెప్టెన్ మిల్లర్ స్ఫూర్తితో వస్తోన్న ఈ మూవీలో కన్నడ స్టార్ హీరో శివరాజ్ కుమార్ (మరో కీ రోల్‌లో నటిస్తున్నాడు. జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు. సత్య జ్యోతి ఫిలిమ్స్ తెరకెక్కిస్తున్న కెప్టెన్ మిల్లర్ తెలుగు, తమిళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. కెప్టెన్ మిల్లర్ ఆడియో రైట్స్‌ను పాపులర్ మ్యూజిక్ లేబుల్ సరిగమ సొంతం చేసుకుంది. పొంగళ్ కానుకగా జనవరి 2024లో రిలీజ్ కానుంది.

# మిర్చి రైతును వెన్నాడుతున్న నష్టాలు

### నకిలీ విత్తన విక్రేతలపై చర్యలు శూన్యం

**హైదరాబాద్, డిసెంబర్24** అక్షరం న్యూస్



మిర్చి రైతు కంట కన్నీరు కారుతోంది. కల్తీ, నకిలీలను సహించేదే లేదన్న ప్రభుత్వ పాలనలో వాటిని అమ్ముకొని రైతులను నిలువునా మోసం చేసిన కంపెనీలపై ఒక్క చర్య కూడా లేదు. కల్తీ మిర్చి నారు అమ్మిన నర్సరీలపై, డీలర్లపై కేసుల్లేవు. కంపెనీల నుండి నష్ట పరిహారం ఇప్పించాలని రైతులు రోడ్డెక్కితే పోలీస్ కేసులే తప్ప రైతులకు ఊరట దక్కలేదు.. కంపెనీలు, నర్సరీల నుండి పరిహారం ఇప్పించే బాధ్యత నుండి ప్రభుత్వం చేతులెత్తేసింది. మిర్చి రైతులు లబోదిబో మంటుండగా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లయినా లేదు. ఏటా నకిలీ, కల్తీ విత్తనాలు, నారు అమ్మిన వారిపై చర్యల విషయంలో ఇప్పటికీ తగిన విధానం లేకుండా పోయింది. కంపెనీలు, డీలర్ల మెడలు వంచి రైతులకు పరిహారం ఇప్పించాల్సిన సర్కారు మీనమేషాలు లెక్కిస్తోంది. నకిలీ కంపెనీలు స్వైర విహారం చేస్తున్నా ఊరూరా నెలకొల్పిన సచివాలయాలు, వలంటీర్లు, రైతుభరోసా కేంద్రాలు, పోలీసులు, విజిలెన్స్, ఇంటెలిజెన్స్ ఏంచేస్తున్నాయో తెలీదు. మిరప పండించిన రైతాంగం ఏటేటా కష్టాల సుడిగుండంలో చిక్కుకుంటోంది.

కల్తీ విత్తనాలు, నకిలీ నారు, అంతుబట్టని తెగుళు, అధిక వర్షాలు, వరదలు, మధ్య మధ్య వర్షాభావం కట్టకట్టుకొని ముప్పేట దాడి చేస్తున్నాయి. రైతులకు భారీ నష్టాలు మిగిల్చాయి. అచేతనావస్థలో పడ్డ లక్షలాది మంది రైతులు తమకు ప్రభుత్వమే దిక్కని వాపోతున్నారు. రాష్ట్రంలో సాగయ్యే వాణిజ్య పంటల్లో పత్తి తర్వాత అధిక విస్తీర్ణంలో వేసేది మిర్చినే. ఒక ఎకరాలో మిర్చి సాగుకు కనీసం రూ.లక్ష వరకు పెట్టుబడి అవుతుంది. అదే కౌలు రైతులకైతే ఇంకా అదనం. ఎకరాకు రూ.లక్ష వేసుకున్నా తక్కువలో తక్కువ రూ.2 వేల కోట్ల పెట్టుబడి నష్టం. ఉత్పత్తి నష్టాన్ని అంచనా వేస్తే రైతులకు జరిగిన నష్టం కొన్ని రెట్లు ఎక్కువ. మిర్చిని అధికంగా సాగు చేసిన గుంటూరు, ప్రకాశం, కర్నూలు, కృష్ణా, అనంతపురం జిల్లాల రైతులు ఈ నష్టాల్లో సింహభాగం భరిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో రైతులకు నష్ట పరిహారం, బీమా చెల్లిస్తేనే రైతుకు భరోసా దక్కుతుంది.. నకిలీ, కల్తీ విత్తనాలమ్ముతున్న అక్రమార్కులపై కఠిన చర్యలు చేపట్టక పోతే మార్కెట్లో వారు పెత్తనం చెలాయిస్తారు. ఈ సమస్యలపై అధ్యయనం చేసి ఆదుకోవాల్సి ఉంది.

# కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ముమ్మర పర్యటన...





### పరామర్శించి ఆర్థిక సాయం అందించిన ప్రసాద్ రెడ్డి

ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / డిసెంబర్ 24 /అక్షరం న్యూస్ :/

కూసుమంచి మండలంలో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన వారి ఇళ్లకు వెళ్లి కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. మండలంలోని గోపాలరావు పేట తురక గూడెం నరసింహులు గూడెం కూసుమంచి ఎర్రగడ్డ పాలేరు గురువాయి గూడెం లాల్ సింగ్ తండా సంధ్యా తండాల్లో పలు కుటుంబాలను ఓదార్చారు. ఆర్థిక సాయం అందించారు. రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ సమాచార శాఖల మంత్రి అయిన మీ శీనన్న ద్వారా అర్హులందరికీ సంక్షేమ లబ్ధి కలిగేలా చూస్తామన్నారు. అనంతరం సీతారామ ప్రాజెక్ట్ కాల్వ పరిశీలన నాయికన్ గూడెం తురకగుడెం నర్సింహుల గూడెం గ్రామాల సమీపంలో గల సీతారామ ప్రాజెక్ట్ కాల్వ తవ్వకం పనులను పొంగులేటి ప్రసాద్ రెడ్డి పరిశీలించారు. సర్వే ఇంజినీర్ తో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. సమీప గ్రామాల వారికి ఎలాంటి అభివృద్ధి పనులు కావాలన్నా చేయిద్దామని ప్రసాద్ రెడ్డి అభయం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు డీ.శ్రీనివాస్ రెడ్డి బజ్జూరి వెంకటరెడ్డి జొన్నలగడ్డ రవి సూర్యనారాయణ రెడ్డి, మట్టే గురువయ్య దరావతు నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా క్రైస్తవ సోదర,సోదరీమణులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు





- సర్వమతాల సంక్షేమనే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం
- 31వ డివిజన్ లో క్రైస్తవ సోదరిమణులకు క్రిస్మస్ కానుకలు పంపిణీ చేసిన : తుమ్మల యుగంధర్

ఖమ్మం జిల్లా/ కమాన్ బజార్ /డిసెంబర్.24/ అక్షరం న్యూస్

సర్వమతాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక 31వ డివిజన్లో కాంగ్రెస్ పార్టీ డివిజన్ నాయకులు వల్లేపు ఉపేందర్ ( లక్కీ) ఆధ్వర్యంలో క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని నిరుపేద మహిళలకు చీరెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తుమ్మల యుగంధర్ మరియు రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆఫీస్ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా తుమ్మల యుగంధర్ మాట్లాడుతూ క్రైస్తవ సోదర, సోదరీమణులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి గడపకు కాంగ్రెస్ ప్రవేశ పెట్టె పథకాలు అందేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కమర్తపు మురళి, రావూరి సైదు బాబు, చావా నారాయణరావు, మిక్కిలినేని మంజుల , నరేందర్, పోట్ల వీరేందర్, ఎం.డి. ఆశ్రీఫ్, బొమ్మ ఉదయ్ తదితర ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమరావతి..పోలవరంల కథ కంచికేనా?

- వైసిపి రాజకీయంతో కదలని ప్రాజెక్టులు
- మూడు రాజధానులతో ముచ్చటతో రాజధానికే ఎసరు



హైదరాబాద్,డిసెంబర్24అక్షరం న్యూస్

అమరావతి రాజధాని ఉద్యమానికి దీటుగా రాయలసీమ, ఉత్తరాంధ్రలో కృత్రిమ ఉద్యమాలను ప్రభుత్వ ప్రోత్సాహంతో ప్రారంభించాక కూడా ..మూడు రాజధానుల కల సాకారం కాలేదు. ఐదేళ్లు కావస్తున్నాయి. మరోమారు ఎన్నికలకు సమయం ఆసన్నమైంది. అయినా రాజధాని సమస్య తేలలేదు. పోలవరం పూర్తి కాలేదు. 'అమరావతి వద్దు – మూడు రాజధానులు ముద్దు' అని నినాదాలు చేయిస్తున్న వారు..చేసిన వారు కూడా ఇప్పుడు రాజధాని ఏదంటే చెప్పలేని దుస్థితిలో ఉన్నారు. కర్నూలులో హైకోర్టును ఏర్పాటు చేస్తే చాలు రాయలసీమ అంతా అభివృద్ధి చెందుతుందని ప్రజలను భ్రమింపచేసే ప్రయత్నాలు చేశారు. జగన్ అధికారంలోకి వచ్చి నాలుగున్నరేళ్లు దాటుతోంది. రాయలసీమలో అభివృద్ధికి సంబంధించి ఒక్క ప్రతిపాదన కూడా పురుడు పోసుకోలేదు. కొత్తగా ఒక్క పరిశ్రమకు కూడా శంకుస్థాపన జరగలేదు. నిజానికి రాయలసీమ అభివృద్ధి చెందాలంటే ముందుగా సాగునీటి వసతులు పెంచాలన్న డిమాండ్ను పక్కన పెట్టారు. ఆర్భాటంగా ప్రకటించిన రాయలసీమ ఎత్తి పోతల పథకం పురిట్లోనే ఆగిపోయింది. ఈ పథకాన్ని చేపట్టడానికి వీల్లేదని జాతీయ గ్రీన్ ట్రైబ్యునల్ తేల్చి చెప్పింది. రాయలసీమ అభివృద్ధిని కాంక్షించే మేధావులకు ఈ అంశం పట్టడం లేదు. రాయలసీమ ఎత్తిపోతల పథకానికి వ్యతిరేకంగా తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ ట్రైబ్యునల్లో పిటిషన్ వేసింది. ఈ వివాదాన్ని పరిష్కరించుకునే ప్రయత్నం మాత్రం చేయరు. రాయల సీమ మేధావులు కూడా ఈ విషయమై ముఖ్యమంత్రిని ప్రశ్నించడం లేదు. రాష్ట్రప్రజలంతా చెల్లించే పన్నులతో అమరావతినే అభివృద్ధి చేస్తే మిగతా ప్రాంతాలు ఏం కావాలని మంత్రులు ప్రకటనలు చేస్తూ వచ్చారు. ఇదంతా కేవలం జగన్ ఆదేశాలతోనే అని అనుకోవాల్సిందే. అందుకు తగ్గట్లుగా సమావేశాలతో ప్రజల్లో ప్రాంతీయ వాదాలను ఉసిగొల్పుతూ వచ్చారు. ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేసారు. అమరావతి రైతుల ఉద్యమం ప్రజల్లోకి వెళ్లడంతో కొత్త తరహా ఎత్తుగడలు వేసారు. అయిదేళ్ల క్రితం అన్ని రాజకీయపార్టీలూ అంగీకరించి నిర్మాణాలను కూడా ప్రారంభించిన రాజధాని అమరావతిని వివాదాస్పదం చేశారు. కులగజ్జి అంటూ రచ్చ చేశారు. అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలంటే మూడు రాజధానులు ఉండాలనే ఆచరణసాధ్యం కాని విధానాన్ని తెరమీదకు తెచ్చారు. విశాఖలో కార్యనిర్వాహక రాజధాని ఏర్పాటు చేస్తే రాయలసీమ ఎలా అభివృద్ధి చెందుతుందో ఆందోళన చేస్తున్నవారు చెప్పడంలేదు. హైదరాబాద్లో అభివృద్ధి అంతా సైబరాబాద్లో కేంద్రీకృతం అవుతోంది. బడా వ్యాపారసంస్థలు, సాఫ్ట్వేర్ కంపెనీలు కొలువుదీరడమే ఇందుకు కారణం అని వాదించారు. ఈ వాస్తవాన్ని మరుగుపరచి, ప్రజల్లో ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టడం ద్వారా అభివృద్ధిని పక్కన పెట్టారు. బటన్ నొక్కడం, డబ్బులు పంచడమే పాలన అన్న చందంగా ఐదేళ్లుగా కాలయాపన చేశారు. ముఖ్య మంత్రి జగన్ మూడు రాజధానులను అభివృద్ధి చేయాలని ఉంటే... తన వద్ద ఉన్న కార్యాచరణ ప్రణాళిక ఏమిటో చెప్పాలి. అమరావతికి భూములు ఇచ్చిన రైతుల సమస్యను పరిష్కరించకుండా మూడు రాజధానుల విషయంలో ప్రకటనలు చేయడం ఎంతవరకు సబబో చెప్పాలి.

## ప్రభుత్వం కీలక నిర్ణయం...

- ఉమ్మడి 10 జిల్లాలకు ఇన్చార్జి మంత్రులు నియామకం.
- వరంగల్ కు పొంగులేటి.
- నల్లగొండకు తుమ్మల.





ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / డిసెంబర్ 24/ అక్షరం న్యూస్ :/

ప్రజా పరిపాలన నిర్వహణకు రాష్ట్రంలోని 10 ఉమ్మడి జిల్లాలకు ప్రభుత్వం ఇంచార్జి మంత్రులను నియమించింది. వరంగల్ జిల్లాకు రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని. నల్గొండ జిల్లాకు రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నియమిస్తూ ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు.

## నేడు మంత్రి పొంగులేటి సింగరేణి ఎన్నికల ప్రచారం..



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / డిసెంబర్ 24 / అక్షరం న్యూస్ :/

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం ఐ ఎన్ టి యూ సి కార్మిక యూనియన్ కు మద్దతు గా సింగరేణి ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. ఈ మేరకు ఆ వివరాలను మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి తెలిపారు. పర్యటనలో భాగంగా ఉదయం 07.00 గంటలకు ఇల్లందు నియోజక వర్గంలోని ఇల్లందు పట్టణంలో ఉదయం 09.30 గంటలకు కొత్తగూడెం నియోజకవర్గంలోని కొత్తగూడెం పట్టణంలో, మధ్యాహ్నం 02.00 గంటలకు పినపాక నియోజక వర్గంలోని మణుగూరు మండలంలోసాయంత్రం 06.30గంటలకు సత్తుపల్లి నియోజక వర్గంలోని సత్తుపల్లి మండలంలో సింగరేణి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని తెలిపారు. కావున ఆయా నియోజకవర్గాల నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని మంత్రి పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

## క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొన్న తుమ్మల యుగేందర్.



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్/ డిసెంబర్ 24/ అక్షరం న్యూస్:/ ఆదివారం ఖమ్మం నగరంలో18 వ డివిజన్ బెరాక చర్చ్ నందు జరిగిన క్రిస్టమస్ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించిన రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగేందర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రిస్టమస్ పర్వదినాన ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని రాబోయే అయిదు సంవత్సరాలలో ప్రశాంతమైనఅభివృద్ధి చెందిన ఖమ్మం నగరాన్ని మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో చూడబోతున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో చర్చ్ బాధ్యులు రెవరెండ్ ఐ.ప్రవీణ్ కుమార్,యస్.స్టీఫెన్ డివిజన్ కార్పరేటర్ మందడపు మనోహర్ వసంత లక్ష్మి కార్పొరేటర్లు కమర్తపు మురళి చావానారాయణరావు మిక్కిలినేని మంజుల నరేందర్ రావూరి సైదు బాబు పోట్ల వీరేందర్ మహ్మద్ అశ్రీఫ్ మహ్మద్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు మంత్రి పొంగులేటి క్రిస్మస్ శుభాకాంక్షలు..




ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / డిసెంబర్ 24/ అక్షరం న్యూస్:/

ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. యేసుక్రీస్తు జన్మించిన రోజును క్రిస్టియన్లు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారని చెప్పారు. ప్రజలందరూ సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని ఏసుక్రీస్తు చల్లని దీవెనలు ప్రజలకు ఎల్లప్పుడూ మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. నిరుపేదలు పండుగను ఘనంగా జరుపుకునేందుకు ప్రభుత్వం క్రిస్మస్ బహుమతులు అందచేసినట్లు వారు చెప్పారు.

## 31 కుటుంబాలకు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పరామర్శ...

### నేలకొండపల్లి మండలంలో విస్తృత పర్యటన.



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / డిసెంబర్ 24/ అక్షరం న్యూస్ :/

కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఆదివారం నేలకొండపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు. వివిధ కారణాలతో ఇటీవల మృతి చెందిన 31 కుటుంబాల వారిని పరామర్శించారు. గువ్వల గూడెం ఆచార్లగూడెం ఆరెగూడెం రాజేశ్వరపురం శంకరగిరితండా ముటాపురం చెన్నారం మండ్రాజుపల్లి సుర్దేపల్లి రామచంద్రాపురం నేలకొండపల్లి గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన కుటుంబ సభ్యులను పరామర్శించారు. అధైర్య పడోద్దని మీకు పొంగులేటి శీనన్న అండగా ఉంటారని అభయం ఇచ్చారు. రాష్ట్ర మంత్రిగా శీనన్న అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పిస్తారని ఏ సాయం కావాలన్నా వచ్చి నేరుగా కల వచ్చు అని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమాల్లోనాయకులు కొడాలి గోవింద్ ఎంపీపీ వజ్జా రమ్య శాఖమూరి రమేష్, నెల్లూరి భద్రయ్య గుదిమళ్ళ మధు బెల్లం కృష్ణమూర్తి బెల్లం వాసు జావా కృష్ణమూర్తి మామిడి వెంకన్న బోయిన వేణు జెర్రీపోతుల అంజని తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ వ్యవహారంలా పార్లమెంట్ సమావేశాలు

హైదరాబాద్,డిసెంబర్24అక్షరం న్యూస్

ఈ శీతాకాల పార్లమెంట్ సమావేశాలు కూడా ఎలాంటి ప్రయోజనకరంగా లేకుండా ముగిసాయి. ఒకరోజు ముందే ముగించడం ద్వారా..అధికార బిజెపి మమ అనిపించింది. మూకుమ్మడిగా ఎంపిలను సభనుంచి వెలివేయడం ద్వారా బిజెపి మరో చరిత్ర సృష్టించింది. మొత్తంగా సమస్య ఏదైనా కావచ్చు.. చర్చించడానికి వారు సిద్దంగా లేరని రుజువు చేసుకున్నారు. సమస్య ఏదైనా చర్చించడమే పార్లమెంటరీ ప్రజాస్వామ్యం. ఓ రకంగా ఇది అధికార విపక్షాల ఉమ్మడి వైఫల్యంగా చెప్పుకోవాలి. ఇరు పక్షాలు పంతాలకు, పట్టింపులకు పోయి సభా సమయాన్ని వృధా చేయడంతో పాటు, ప్రజల ఆకాంక్షలను తుంగలో తొక్కారు. తిలాపాపం తలా పిడికెడు అన్న చందంగా ఎవరికి వారు సమస్యలపై చర్చకు ముందుకు రావడంలేదు. విపక్షాలకు సమాధానం ఇవ్వకుండా అనుకున్న బిల్లులను ప్రవేశ పెట్టి ప్రభుత్వం చేతులు దులుపు కుంటూ వస్తున్నా గమనించడం లేదు. ప్రధాని మోడీ సభకు రాకుండా, చర్చలో పాల్గొనకుండా ఉండడం అలవాటు చేసుకు న్నారు. అనేకానేక కార్యక్రమాల్లో ఆయన బిజీగా ఉంటూ రానున్న ఎన్నికలపై దృష్టి సారించారు. నిజానికి పార్లమెంటులో ఉండి సమస్యలపై చర్చించి, సమాధానం ఇవ్వాల్సిన పెద్దాయన ఇంత బాధ్యతా రహితంగా ఉండడడం సరైనదేనా అన్నది ప్రజలు ఆలోచించాలి. ప్రజాసమస్యలు చర్చించడానికి అత్యున్నత వేదిక అయిన పార్లమెంట్ ఇలా వృధాగా ముగియడం వల్ల నష్టపోతున్నది ప్రజలే. అవసరమైతే ప్రభుత్వాన్ని నిలదీయడానికి వీలు కల్పించే అవకాశం ఉన్నా..ఆందోళనలతో సభా సమయాన్ని వృధా చేసుకున్న విపక్షాలను కూడా క్షమించరాదు. తాము పట్టిన కుందేటికి మూడే కాళ్లు అన్నచందంగా విపక్షాలు చర్చలకు అవకాశం ఉన్న అంశాలను, అవకాశాలను వదులుకుంటున్నారు. గెలిపించాం కదా అని తమ ఇష్టానుసారం పార్లమెంట్‌ను నడిపించాలని చూశారు. ఇరుపక్షాలు ఉడుంపట్టుతో ఈశీతాకాలపార్లమెంట్ సమావేశాలు కూడా ఎలాంటి చర్చలు లేకుండా ముగిశాయి. మొత్తంగా చర్చకు అవకాశం కల్పించరాదన్న ధోరణిలో అధికార బిజెపి ఉంటే..చర్చ చేయకుండా రచ్చ చేసి బయటకు రావాలన్న విపక్షాల ధోరణి కారణంగా ప్రజలు బిక్కమొహం వేయాల్సి వచ్చింది. అందుకే ఇరుపక్షాల తీరు ఆందోళన కరంగా ఉంటోంది. ప్రజల సమస్యలను చర్చించాల్సిన చట్టసభల్లో అలాంటి ప్రయత్నాలు జరగడం లేదని వరుసగా జరుగుతున్న పార్లమెంట్ సమావేశాలు రుజువు చేశాయి. ఎదుటి వారి విమర్శలకు ప్రతి విమర్శలు చేయడమెలా అన్న వ్యూహంలో సాగుతున్నాయి. దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై ఏనాడూ చర్చకు అవకాశం రావడం లేదు. విపక్షం అంటే విమర్శించడం..అధికార పక్షం అంటే సమాధానం దాట వేయడం అన్న చందంగా మన చట్టసభలు సాగుతున్న తీరు పార్లమెంట్ వ్యవస్థకు



మచ్చగా మారుతున్నది. పార్లమెంటును దేవాలయంగా పోల్చిన నేతలు దానిని అపవిత్రం చేస్తున్నారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం విపక్షాల బాధ్యత. దానిపై చర్చించడం ప్రభుత్వ బాధ్యత. కానీ ఈ రెండూ నెరవేరకుండానే పార్లమెంట్ సమావేశాలు సాగుతున్న తీరు ప్రజలను ఆవేదనకు గురి చేస్తోంది. అధికారంలో ఉన్నవారే పెద్ద మనసుతో, పట్టువిడుపుల ధోరణిని ప్రదర్శించడం వల్ల ప్రజలకు మేలు జరుగు తుంది. కానీ ఇరు పక్షాలూ భీష్మించుకొని పార్లమెంటరీ ప్రతిష్టంభనకు కారణమైతే అందుకు ప్రజలు ఏమను కోవాలి. ఎందుకు ఓటేసామని అనుకోవాలి. ఇలాంటి వారిని తాము చట్టసభలకు ఎందుకు పంపామా అని తలదించుకోవాలి. ఇలాంటి వారిని ఎన్నుకోవడం అవసరమా అని ఆత్మపరిశీలన చేసుకోవాలి.ఈసారి కూడా పార్లమెంట్ శీతాకాల సమావేశాలు పెద్దగా ఎలాంటి చర్చ లేకుండా ముగించేయడం ఓ రకంగా అధికార బిజెపి అహంకారానికి అద్దం పట్టాయి. అలాగే విపక్ష సభ్యుల మొండి వైఖరిని ప్రస్ఫుటం చేశాయి. పార్లమెంట్

భద్రతపై చర్చకు పట్టుబట్టడం తప్ప విపక్షాలు సాధించింది కూడా ఏమీలేదు. ఏ పార్టీ అధికారం లో ఉన్నా భద్రత విషయంలో అప్రమత్తత అన్నది భద్రతాబలగాలు చూసుకుంటాయి. భద్రతా బలగాలు ఎల్లవేళలా అప్రమత్తంగానే ఉంటారన్నది పార్లమెంట్ సభ్యులు తెలుసుకోవాలి. కాపలాకాస్తున్న భద్రతా బలగాలు తమ ప్రాణాలను ఒడ్డి సభ్యులను రక్షిస్తుంటారు. అయితే అప్పుడప్పుడు అనుకోని సంఘటనలు జరుగుతాయి.

ఈ సమావేశాల సందర్భంగా ఓ ఇద్దరు దుండగులు చేసిన దుశ్చర్యను పట్టుకుని పార్లమెంట్ సమావేశాలనే ప్రతిష్టంభన చేయడం ద్వారా విపక్షం తన బాధ్యతను విస్మరించింది. అధికార పార్టీ కూడా ఇదే కోరుకుంది. చర్చకు వారెప్పుడూ సిద్దంగా లేకపోవడం ఈ పదేళ్ల కాలం నుంచి చూస్తున్నాం. ఇకపోతే ప్రభుత్వానికి ఎలాగూ ప్రజల సమస్యలపై చిత్తశుద్ధి లేదు. కనీసం విపక్షం అయినా వ్యూహాత్మకంగా వ్యవహరించలేక పోయింది. దేశం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై సర్కార్‌ను నిలదీయడంలో విఫలమయ్యారు. అధికార పక్షం కోరుకున్నట్లుగానే రచ్చచేసి సమావేశాలకు అర్థం లేకుండా ముగించేశారు. ప్రజల సమస్యలపై చర్చించాలన్న లక్ష్యం లేకుండా సమావేశాలు సాగుతున్న తీరు చూస్తుంటే... ఎందుకీ పార్లమెంట్ సమావే శాలు అని అనుమానం కలుగుతోంది. నిరంతరం సభను స్తంభింపచేయడమే తమ విజయమని విపక్షాలు భావిస్తున్నట్లుగా ఉంది. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించాల్సిన అత్యున్నత వేదిక తన బాధ్యతను చేపట్టడంలో విఫలమవుతోందా అని ఆలోచించే సమయం వచ్చింది. కరోనా మళ్లీ విజృంభిస్తోంది. ప్రజలకు కేంద్రం మరోమారు హెచ్చరికలు చేసింది. కరోనా కేసులు పెరగడం ప్రపంచాన్ని ఆందోళన కలిగిస్తోంది. దీనిపై చర్చకు పట్టు బట్టాల్సింది. ధరల పెరుగుదల, ద్రవ్యోల్బణం, పెరుగుతున్న వడ్డీరేట్లు, జిఎస్టీ వడ్డింపులు తదితర ఎన్నో సమస్యలను ప్రజలు ఎదుర్కొంటు న్నారు. వీటిపై ప్రభుత్వాన్ని నిలదీసేలా సమస్యలపై చర్చకు వ్యూహాం లేకుండా విపక్షం వ్యవహరించడం సిగ్గుచేటు. మొత్తంగా ఈ పార్లమెంట్ శీతాకాల సమావేశాలు కూడా ఎలాంటి ఫలితాలన్ని చూపకుండా పోయాయనే చెప్పుకోవాలి. చట్టసభల్లో చర్చల కన్నా వాదోపవాదాలు, గందరగోళాలే ఎక్కువ సమయం వృధా జరుగుతోంది. పార్లమెంట్ సభ్యులను ఎన్నుకున్నది ఇందుకేనా అన్న ఆవేదన ప్రజలకు కలుగుతోంది. అధికార పక్షం, ప్రతిపక్షం అన్న తేడా లేకుండా ఎవరికి వారు తమకు తోచిన విధంగా పార్లమెంట్ సమావేశాలను సాగకుండా దోహదపడ్డారు. సమస్యలను చర్చించడమే చట్టసభలకు, సభ్యులకు మహోన్నత లక్ష్యం కావాల్సి ఉండగా గందనగోళం సృష్టించి సభలను వాయిదా వేయించడమే తమ లక్ష్యంగా ముందుకు సాగాయి. పార్లమెంట్ శీతకాల సమావేశాలు తీరు చూసినప్పుడు ఆవేదన కలగక మానదు.

# చలికాలం ఆరోగ్య సమస్యలు

- **కొత్త వేరియంట్ హెచ్చరికలపైనా భయాలు**
- **అప్రమత్తంగా ఉండాలంటున్న వైద్యులు**

హైదరాబాద్,డిసెంబర్24అక్షరం న్యూస్



చలికాలంలో అనేక రకాల అనారోగ్య సమస్యలు వేధిస్తుంటాయి. సీజన్స్ మారినప్పుడు వ్యాధుల ప్రభావం మరింత పెరుగుతుంటాయి. చలికాలంలో చాలా మంది ఎక్కువగా జలుబు సమస్యతో ఇబ్బంది పడుతుంటారు. ఎక్కువగా చల్లటి వాతావరణంలో ఉండడం వలన గొంతు సమస్యలు.. ముక్కు దిబ్బడ, జలుబు చేయడం వంటివి కలుగుతుంటాయి. ఈ క్రమంలో మళ్లీ కరోనా వ్యాప్తి అంటూ వార్తలు వస్తున్నాయి. మాస్కులు ధరించాలని, అప్రమత్తంగా ఉండాలి కేంద్రం హెచ్చరించింది, అందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిందే. కొత్త వేరియంట్ రాకముందే జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరిస్తున్నారు. అలాగే ఈ సీజన్లో అనారోగ్య సమస్యలను నియంత్రించు కోవడం ఎంత ముఖ్యమో.. శరీరాన్ని వెచ్చగా ఉంచుకోవడం అంతే ముఖ్యం. ఇక జలుబును తగ్గించు కునేందుకు ప్రతిసారీ సప్లిమెంట్స్ కాకుండా.. ఇంట్లో ఉండే ఆహార పదార్థాలతోనూ ఈ సమస్యను తగ్గించుకోవచ్చు. శీతాకాలంలో రోగ నిరోధక శక్తి ఎక్కువగా ఉంటే.. అనారోగ్య సమస్యలు మాత్రమే కాకుండా.. జుట్టు, చర్మ, సమస్యలు తగ్గుతాయి. అలాగే ఈ సీజన్లో ఉష్ణోగ్రతలు పడిపోవడం వలన కీళ్ల నొప్పులు ఇబ్బంది కలిగిస్తాయ. ఉసిరి, నెయ్యి, బజ్రా, ఖర్జూరం, బాదం, ఆవాలు, పచ్చి కూరలు మొదలైనవాటి వలన ఈ సమస్యలను తగ్గించు కోవచ్చు. చలికాలంలో జలుబును తగ్గించి వెచ్చగా ఉంచే పదార్థాలు వాల్ నట్స్, బాదంపప్పు. వాల్ నట్స్ వేడిని కలిగిస్తాయి. దీంతో శరీరం వెచ్చగా ఉండడం మాత్రమే కాదు. నాడీ వ్యవస్థ మెరుగ్గా ఉంటుంది. చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. పిల్లలకు వెచ్చిన బట్టలువేసినట్లుగానే వయసుపైబడ్డ వారు సైతం వెచ్చిన బట్టలు వేసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

# క్రిస్మస్‌కు ముస్తాబైన మెదక్ చర్చి

**విద్యుద్దీపాలతో ధగధగలు**





హైదరాబాద్,డిసెంబర్24అక్షరం న్యూస్

ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన, అత్యుత్తమ కట్టడాల్లో ఒక్కటైన మెదక్ సీఎస్ఐ చర్చి క్రిస్మస్ శోభను సంతరించుకున్నది. విదద్యుద్దీపాలతో అందంగా అలంకరించారు. భక్తులు చర్చిలో ప్రార్థనలకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. క్రిస్మస్ వేడుకలను కనుల విందుగా జరిపేందుకు కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేసారు. చర్చిని విద్యుత్‌దీపాలతో అంగరంగ వైభవంగా ముస్తాబు చేసారు. 25న జరిగే క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. క్రిస్మస్ వేడుకలకు మెదక్ నుంచే కాకుండా తెలంగాణలోని పలు జిల్లాల నుంచి, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భక్తులు, పర్యాటకులు తరలివస్తుంటారు. అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేసినట్లు చర్చి కమిటీ సభ్యులు తెలిపారు. ఇక చర్చి ప్రాంగణంలో వివిధ రకాల గృహ అలంకరణ, ఆటబొమ్మల దుకాణాలు వెలిశాయి. రంగుల రాట్నం, మినీ ఈత కొలనులు, జంపింగ్ గేమ్స్, మినీసర్కస్, మినీరైల్, పిల్లలు ఆడుకునే ఆట బొమ్మలను ఏర్పాటు చేశారు. శనివారం నుంచే ప్రార్థనలు మొదలయ్యాయి. వేలాదిగా క్రిష్టియన్లు తరలి వస్తున్నారు.

# ప్రేమతత్వమే ఏసు మార్గం



**• క్రీస్తు జన్మించిన రోజునే క్రిస్మస్**


హైదరాబాద్,డిసెంబర్24అక్షరం న్యూస్

ఏసు క్రీస్తు పుట్టిన రోజును క్రిస్మస్‌గా జరుపుకుం టారు. ఏసుక్రీస్తు జన్మదిన సందర్భంగా క్రైస్త్రవులు జరుపుకునే పండుగ క్రిస్మస్. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రైస్త్రవులు దీన్ని ఎంతో పవిత్రంగా భావిస్తారు. జీసస్ జన్మించి నేటికి రెండు వేల ఏళ్లు దాటినా కరుణామయుడుగా, దయామయుడుగా ఆయన క్రైస్తవుల ఆరాధనలను అందుకుంటున్నాడు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రైవ్రస్తవులు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండుగ క్రిస్మస్. క్రీస్తు జన్మించిన రోజు కావడం వల్లే క్రిస్మస్ జరుపుకుంటున్నారు. ఏసు అంటే రక్షకుడు అని అర్థం. క్రిస్‌మస్ క్రైస్త్రవులకు ముఖ్యమైన పండగ. దేవుడు కొలువుదీరేది ఆత్మలో అయితే... దానికి మార్గం– క్రీస్తు బోధించిన ప్రేమతత్వం, కరుణ, క్షమ. 'సంపూర్ణ మానవత్వమే మనిషిని మహాపురుషుడిగా, దైవస్వరూపుడిగా మారుస్తుంది'– ఇదే క్రిస్మస్ పర్వదినం ద్వారా సమస్త మానవాళికి అందే శుభసందేశం. కొంతమంది క్రైస్త్రవులు డిసెంబర్ 25న, మరికొంత మంది ఆర్థడాక్స్ చర్చిలకు చెందిన క్రైస్త్రవులు జనవరి 7న క్రిస్టమస్‌ను జరుపుకుంటారు. రెండు వేల ఏళ్ల కిందట రోమ్ సామ్రాజ్యాన్ని పాలించే ఆగస్టస్ సీజర్ తన రాజ్యంలో ఎంత మంది జనాభా ఉన్నారో లెక్కించాడు. సులభంగా ఈ లెక్కలు సేకరించడానికి వీలుగా ప్రజలందరూ ఎవరి స్వగ్రామాలకు వాళ్లు డిసెంబరు 25 తేదీలోగా చేరుకోవాలని ఆజ్ఞాపించాడు. అదే సమయంలో రోమన్ సామ్రాజ్యంలోని నజరేతు పట్టణంలో ఉండే మేరీతో జోసెఫ్‌కు పెళ్లి కుదిరింది. ఒక రోజున మేరీకి గాబ్రియేల్ అనే దేవదూత కలలో కనబడి 'ఓ మేరీ! నీవు దైవానుగ్రహం పొందావు. కన్యగానే గర్భం దాల్చి ఓ కుమారునికి జన్మనిస్తావు. నీకు పుట్టే బిడ్డకు ఏసు అని పేరు పెట్టాలి. అతడు దేవుని కుమారుడు' అని చెప్పాడు. నజరేయుడైన యేసుగా కూడా పిలవబడే ఈయన క్రైస్త్రవ మత మూల పురుషుడు. ఇందులో క్రీస్తు అన్న పదము గ్రీకు భాషలో క్రీస్తోస్ ('ఆభిషిక్తుడు') అనే అర్థం వచ్చే పదం నుండి పుట్టిన ముకుటం. ఇది హీబ్రూలో 'మెసయ్యా'కు సమానార్థము కలపదము. రెండువేల సంవత్సరాల క్రితం సంగతి. ఒక అభాగ్యురాలు, సమాజ నిరాపేక్షకు గురైన ఒక స్త్రీ ఆ జనం ఎదుట దోషిగా నిలబడింది. ఆమె చుట్టూ ఉన్నవారి చేతుల్లో రాళ్ళు. పాపం చేసినవారిని రాళ్ళతో కొట్టి చంపడం ఆ దేశంలో ఉన్న దారుణమైన ఆచారం. ఇంతలో వారి మధ్యలోకి ఒక ఆజానుబాహువు వచ్చాడు. ఆయన ముఖంలో తేజస్సు. రాళ్ళతో కొట్టబోతున్నవారు ఒక్కక్షణం ఆగారు. 'మీలో పాపం చేయనివారెవరు? పాపం చేయని వారు ఎవరైనా ఉంటే, ముందుగా వారే రాయి విసరండి' అన్నాడాయన. అంతా ఒక్కసారి వెనుతిరిగారు. వారి చేతుల్లోని రాళ్ళు కింద పడ్డాయి. ఆమె చేతులు జోడించి ఆయన ముందు మోకరిల్లింది. ఆయనే ప్రభువైన యేసుక్రీస్తు. పాపం చేసినవారికి శిక్ష విధించడం కాదు. పాపమే మరణించాలి. అలా జరిగితే పాపంలేని మనిషి పాపరహితుడై యేసుక్రీస్తులా మారతాడని దేవుని నమ్మకం. అందుకే నశించిన దాన్ని వెదికి రక్షించే నిమిత్తం ఆయన తన అద్వితీయ కుమారుడైన యేసు క్రీస్తును ఈలోకానికి పంపాడని విశ్వసిస్తారు. అలా సమస్త మానవాళి పాపపరిహారార్థం దేవుడు నరుడిగా జన్మించిన పవిత్రమైన రోజే క్రిస్మస్. యేసుక్రీస్తు జన్మించినప్పుడు ఆకాశంలో ఒక నక్షత్రం వెలసింది. ఆ నక్షత్రాన్ని అనుసరించి వెళ్ళి బాలయేసును దర్శించిన ముగ్గురు జ్ఞానులు పరమానంద భరితులయ్యారు. ఆ సంతోషానికి గుర్తుగా వారు బాలయేసుకు మూడు కానుకలను సమర్పించారు. అవి బంగారము, బోళం, పరిమళ సాంబ్రాణి. వారు సమర్పించిన బంగారం క్రీస్తు ప్రభువు పరిశుద్ధతకు, పవిత్రతకు చిహ్నంగా కనబడుతుంది. బోళం సమర్పణకు సూచన. తండ్రి అయిన దేవుడు తన కుమారుడైన యేసుక్రీస్తును ప్రేమతో సమర్పించిన రీతిలో అందరూ ఒకరిపట్ల మరొకరు ప్రేమానురాగాలు కలిగి ఉండటం, ద్వేషాన్ని విడనాడటం క్రిస్మస్ పర్వదినం ప్రాముఖ్యం. ఇక ఆనాడు జ్ఞానులు కానుకగా సమర్పించిన పరిమళ సాంబ్రాణిని ఆరాధనకు సూచనగా లేఖనాలు పేర్కొంటాయి. అహంకారంతో అవమానం, వినయ విధేయతలతో జ్ఞానం కలుగు తాయి. నీ కన్నతండ్రి హితోపదేశం విను, నీ తల్లి వృద్ధాప్యంలో ఉంటే ఆమెను నిర్లక్ష్యం చేయకు– ఇవి క్రీస్తు పలికిన అమృత వాక్కులు. తప్పిపోయిన గొర్రె వంటి అమాయక ప్రజలను వెదికి రక్షించేందుకు ఈ లోకంలోకి వచ్చిన ప్రభువుగా ఆయనను కీర్తిస్తారు. ఇందుకు సాదృశ్యంగా ఆయన జన్మించినప్పుడు ఆ శుభవర్తమానం అమాయకులైన గొర్రెల కాపరులకే ముందుగా తెలియడం ఆశ్చర్యానుభూతి కలిగించే విషయం.

# చంద్రశేఖర్ గుప్తాను వరించనున్న ఆలయ చైర్మన్ పీఠం..?

- సమర్థవంతమైన నాయకుడిగా గుప్తాకు పేరు..
- కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలం నుండి సేవలు

**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 24 (అక్షరం న్యూస్):** గత 30 సంవత్సరాల సుదీర్ఘకాలం నుండి కాంగ్రెస్ పార్టీలో వివాదాలు లేని నాయకుడిగా పేరు తెచ్చుకున్న, స్నేహశీలి, మృదుస్వభావి కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తాను కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి ఆలయ చైర్మన్ పీఠం వరించనున్నట్లు సమాచారం. భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా కాంగ్రెస్ పార్టీలో సమర్థవంతమైన నాయకుడిగా పేరు తెచ్చుకున్నారు. వివాదరహితుడిగా పేరు తెచ్చుకున్న చంద్రశేఖర్ గుప్తాకే ఆలయ చైర్మన్ పదవి ఇవ్వాలని మండల వ్యాప్తంగా జోరుగా చర్చ నడుస్తుంది. గతంలో ఆలయ చైర్మన్ గా పనిచేసిన అనుభవం తో పాటు అన్ని వర్గాల వారిని ఆదరించడంలో ముందుండే నాయకుడు. భీమదేవరపల్లి మండలంలోని కాంగ్రెస్ నాయకుల్లో ఆలయ చైర్మన్ స్థాయికి తగ్గ ఒకరిద్దరు నాయకుల్లో చంద్రశేఖర్ గుప్తా మొదటి స్థానంలో ఉంటాడు. స్థానిక ఎమ్మెల్యే, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి అతి సన్నిహితుడైన చంద్రశేఖర్ గుప్తా కే ఆలయ చైర్మన్ పదవి దక్కుతుందని మండల ప్రజలు అభిప్రాయపడుతున్నారు. భీమదేవరపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ కి గడ్డు పరిస్థితులు ఉన్న సమయంలో చంద్రశేఖర్ గుప్తా పార్టీకి అండగా నిలిచి కార్యకర్తలను కాపాడుకున్నారు. కొత్తకొండ ఆలయ చైర్మన్ పదవికి ఉండవలసిన అన్ని అర్హతలు చంద్రశేఖర్ గుప్తాకే ఉన్నాయని, చైర్మన్ పీఠానికి గుప్తానే సరైన నాయకుడని పలువురు రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. ఒక పక్క కొత్తకొండ వీరన్న జాతర పనులు చకచకా జరుగుతున్నాయి. జాతరకు సమయం దగ్గర పడుతుండడంతో చైర్మన్ పదవిపై మండల వ్యాప్తంగా సర్వత్ర ఆసక్తి నెలకొని ఉంది. కాగా మంత్రి పొన్నం ప్రభాకర్ కొత్తకొండ ఆలయ చైర్మన్ గా కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తాను ప్రకటించనున్నట్లు సమాచారం.



# యువత స్వయం శక్తితో ఎదగాలి..

- ట్రాఫిక్ నింధనలను పాటించాలి
- ఎస్సై రఘుపతి

**జనగామ జిల్లా/రఘునాధపల్లి/( అక్షరం న్యూస్) డిసెంబర్ 24:** యువత స్వయం శక్తితో ఎదిగి సమాజంలో ఉన్నత స్థితికి ఎదగాలని ప్రతి డ్రైవర్ ట్రాఫిక్ నిబంధలను పాటించి డ్రైవింగ్ చేస్తు సురక్షితంగా గమ్యాన్నికి చేరాలని ఎంపీపీ మేకల వరలక్ష్మి జడ్పీటీసీ బొల్లం ఆజయ్ ఎస్సై రఘుపతి అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం టూర అండ్ ట్రావెల్స్ పై చేతుమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాహానం కల్గిఉన్న ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్ కల్గి ఉండాలన్నారు. మద్యం సేవించి వాహానం నడుపరాదని ఏదేని ప్రమాదాలు జరిగితే మన పై ఆధారపడి ఉన్న కుటుంబసభ్యులు ఆనాధాలుగా మిగులుతారని దీని పై అవగహనకల్లి ఉండాలన్నారు. ట్రావెల్స్ కు వచ్చే ప్రయాణికుల పట్ల డ్రైవర్స్ మర్యాదగా నడుచుకుం టు వారిని గమ్యస్థానాలకు చేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎర్రోళ్ల కుమార్ గౌడ్, నాయకులు నామల బుచ్చయ్య, కొయ్యడ మల్లేష్, కావటి యాదగిరి, విజయభాస్కరెడ్డి, సందీప్ రెడ్డి, రేస్ కుమార్ గుడి రాంరెడ్డి, కోళ్ల రవిగౌడ్ వివిధ గ్రామాల డ్రైవర్స్, ఓనర్స్ తదితరులుపాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి బేస్బాల్ పోటీలకు ఆల్ ఫోర్స్ విద్యార్థులు

**సుల్తానాబాద్,పె(ద్దపల్లి జిల్లా) డిసెంబర్ 24. అక్షరం న్యూస్:** మారుమూల గ్రామీణ ప్రాంతాల నుంచి రాష్ట్ర జాతీయస్థాయి పోటీలో పాల్గొనే క్రీడాకారులుగా ఆల్ఫోర్స్ విద్యార్థులు ఎదుగుతున్నారని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా అండర్ 14 బేస్బాల్ బాలబాలికల విభాగంలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు సుల్తానాబాద్ ఆల్ ఫోర్స్ పాఠశాల నుంచి నుంచి 9 మంది క్రీడాకారులు ఎంపికయ్యారని తెలిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆదివారం సుల్తానాబాద్ లో ప్రత్యేకంగా క్రీడాకారులను అభినందించారు ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కేవలం పట్టణ ప్రాంతానికి పరిమితమైన బేస్బాల్ క్రీడలో ఆల్ఫోర్స్ పాఠశాల విద్యార్థులకు శిక్షణ ఇప్పించడంతో గ్రామీణ ప్రాంతాల నుంచి సైతం రాష్ట్ర జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు ఎదుగుతున్నారని తెలిపారు కరీంనగర్లో జరిగిన ఎస్జిఎఫ్ అండర్ 14 ఎంపిక పోటీల్లో బాలికల విభాగంలో బిరుదు మనస్వి, వైసిక ప్రణవి ప్రియాన్ను సహస్ర శ్రీ లు ఎంపిక కాగ బాలుర విభాగంలో వినిష్ రావు శశిధర్ భరద్వాజ్ కృష్ణ చైతన్యలు ఎంపికయ్యారని తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లాలోని తొర్రూర్ లో ఆదివారం నుంచి జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటున్నారని తెలిపారు. అక్కడ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావాలని క్రీడాకారులకు సూచించారు అభినందించిన వారిలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.



# నీటిపారుదల శాఖ అధికారులతో ఎమ్మెల్యే సమావేశం



**పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 24 అక్షరం న్యూస్:** నీటి పారుదల శాఖ ఈఎన్సి వెంకటేశ్వర్లు మరియు ఎస్ ఈ సత్యరాజ్ చంద్ర తో పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు సమీక్ష నిర్వహించారు. పెద్దపల్లి పట్టణంలోని ఆర్&బి గెస్ట్ హౌస్ లో నీటి పారుదల శాఖ ENC గారితో మరియు SE గారితో సమీక్ష నిర్వహించి పెద్దపల్లి నియోజకవర్గంలో రైతులు పండించే పంటల కోసం. SRSP D83 మరియు D 86 కాలువల ద్వారా ఈ నెల 25 వ తేదీ నుంచి వార బందు ప్రకారం రైతులు వేసే పంటలకు నీరు ఇవ్వటం జరుగుతుంది అని తెలిపారు. రైతు పంటల సాగు దృష్ట్యా గతంలో ఉన్నటువంటి 8 రోజుల నీటి పారుదలకు బదులుగా రేపటి నుండి మొదటి విడతగా 12 రోజులు నీటిని అందించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు.దఈ కార్యక్రమంలో నీటి పారుదల శాఖ అధికారులు, గోపగాని సారయ్య గౌడ్, అంతటి అన్నయ్య గౌడ్, MD కలీం, సజ్జు, ఆంజనేయ రావు గుజ్జుల కుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ‘ప్రజా పాలన’ కార్యక్రమాల పై అధికారు లకు సిఎం దిశానిర్దేశం

- కలెక్టర్లు, ఎస్పీలతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశం
- సమావేశానికి హాజరైన అదనపు కలెక్టర్ లు ఎన్ ఖీమ్యా నాయక్, పూజారి గౌతమి ,అదనపు ఎస్పీ చంద్రయ్య



**రాజన్న సిరిసిల్ల బ్యూరో/24, డిసెంబర్ (అక్షరం న్యూస్):** జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఆదివారం హైదరాబాద్ లోని డా. బీఆర్ అంబేడ్కర్ సచివాలయంలో తొలిసారిగా సమావేశం అయ్యారు. ఈ సమావేశానికి రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి అదనపు కలెక్టర్ లు ఎన్ ఖీమ్యా నాయక్, పూజారి గౌతమి, అదనపు ఎస్పీ చంద్రయ్యలు హాజరయ్యారు. సమావేశం లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... ఈనెల 28వ తేదీ నుంచి 6వ తేదీ వరకు ప్రజాపాలన నిర్వహించనున్నట్లు తెలిపా రు. రాష్ట్రంలోని అన్ని గ్రామాలు, మున్సిపల్ వార్డులలో సభలు నిర్వహిస్తా మని.. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు.. తిరిగి మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సభలు నిర్వహిస్తామ న్నారు. వీటితో పాటు ప్రభుత్వం ప్రకటిం చిన 100 రోజుల్లో ఆరు గ్యారంటీల అమలు, పాలనా యంత్రాంగాన్ని గ్రామ స్థాయికి తీసుకొని పోయే ‘ప్రజా పాలన’ కార్యక్రమా లపై అధికారులకు సిఎం దిశా నిర్దేశం చేశారు. కొత్త ప్రభుత్వం ఏర్పాట య్యాక, పాలనా వ్యవస్థలో అత్యంత కీలకమైన కలెక్టర్ లు, ఎస్పీ లతో సీఎం సమావేశం కావడం ఇదే తొలిసారి.

## సోలార్ సిగ్నల్ బోర్డులు ఏర్పాటు



**కరీంనగర్/సైదాపూర్,డిసెంబర్24(అక్షరం న్యూస్):**మండలలోని హుస్నాబాద్ హుజురాబాద్ ప్రధాన రహదారిలో దుద్దెనపల్లి గ్రామ శివారులో
రోడ్డు ప్రమాదాలు జరగకుండా
సోలార్ సిగ్నల్ బోర్డులు మండలంలోని దుద్దనపల్లి గ్రామానికి చెందిన సాఫ్ట్ వేర్ ఇంజనీర్ కామినేని రాజేశ్వరరావు(ఎన్ఆర్ఐ) కామినేని శోభారాణి,భర్త కీర్తిశేషులు జనార్దన్ రావు గార్ల జ్ఞాపకార్థం మేరకు ఆదివారం సైదాపూర్ ఎస్సై జన్ను ఆరోగ్యం చొరవతో ఏర్పాటు చేశారు.ముఖ్యఅతిథిగా హాజరైన హుజురాబాద్ ఏసిపి ఎల్ జీవన్ రెడ్డి చేతుల మీదుగా కుటుంబ సభ్యుల సమక్షంలో ఏసీపి జీవన్ రెడ్డి సైదాపూర్,దుద్దెనపల్లి,రోడ్డు మార్గంలో రెండు ప్రమాద హెచ్చరిక సోలార్ సిగ్నల్ బోర్డులు,రోడ్డు మూలమలుపు వద్ద 24 సోలార్ సిగ్నల్ బ్రింకర్స్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎసిపి జీవన్ రెడ్డి మాట్లాడుతూ... ఎన్ఆర్ఐ రాజేశ్వరరావు తన సొంత రూపాయలతో ప్రమాదక హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయనను ఘనంగా శాలువ తో సన్మానించి మరింత ప్రజాసేవకు అంకితం కావాలని,ఎన్ఆర్ఐ లకు యువకులకు గ్రామస్తులకు ఏసిపి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ సంతోష్ కుమార్,ఎస్సై ఆరోగ్యం సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ తక్కలపల్లి రవీందర్రావు



**వరంగల్ జిల్లా/ ఖానాపురం మండలం/ డిసెంబర్ 24 అక్షరం న్యూస్:** మండలంలోని మంగళవారి పేట బోడి మీద తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఖానాపూర్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూక్య భాను తతా భూక్య హేమ్లు మరణించగా వారి భౌతిక కాయనికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను ఓదార్చిన కాంగ్రెస్ పార్టీ నర్సంపేట నియోజకవర్గ క న్వీనర్ మాజీ ఎంపీపీ తక్కలపల్లి రవీందర్ రావు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మండల పార్టీ నాయకులు అనుబంధ సంఘాల నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు సీనియర్ నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# మిత్రుని కుటుంబానికి చేయూత

**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), డిసెంబరు 24, అక్షరం న్యూస్:** సుల్తానాబాద్ మండలం మంచరామి గ్రామానికి చెందిన బూత్కూరి శ్రీనివాస్ ఇటీవల మరణించగా వారితో పాటు కనుకుల హర్షా హై స్కూల్ లో 10వ తరగతి వం-కు కలిసి చదువుకున్న తోటి స్నేహితులు మృతుడి కుమార్తె పేరున నగదును పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాజిట్ చేసి సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో బూత్కూరి శ్రీనివాస్ తో కలిసి హర్ష స్కూల్ లో కలిసి చదివిన స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టుకు పరామర్శ



**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 24 (అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామానికి చెందిన మండల విలేఖరి మాడుగుల సంతోష్ కుమార్ ను జర్నలిస్టు యూనియన్ నాయకులు మాట్ల హరికుమార్ ఆదివారం పరామర్శించారు. ఇటీవల అనారోగ్యానికి గురై, హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేయించుకున్నాడు. కాగా శనివారం ఆస్పత్రి నుండి డిశ్చార్జ్ అయి ఇంటికి వచ్చిన ఆయనను కలిసి, తన ఆరోగ్య పరిస్థితిని గూర్చి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వృత్తినే నమ్ముకొని బతుకుతున్న జర్నలిస్టులను ప్రభుత్వం ఆదుకొని, భీమా సౌకర్యం వంటి ప్రయోజనాలు చేకూరేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయనతో భీమదేవరపల్లి మండల జర్నలిస్టులు కనకం వెంకటేష్, మాడుగుల రామకృష్ణ ఉన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మధుమేహ, బీపీ పరీక్షలు




**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 24 అక్షరం న్యూస్:** రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి వారి ఆధ్వర్యంలో 180వ డయబెటిక్ టెస్టింగ్ క్యాంపు ని కల్వచర్ల లోని వేణుగోపాల స్వామి ఆలయం వద్ద ఆదివారం ఉదయం 7.30 గంటల నుండి 9.30 గంటల వరకు నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపులో 179 మందికి మధుమేహం, బ్లడ్ ప్రెజర్ పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపు లో పెద్దపల్లి డయబెటీస్ క్యాంప్స్ కో ఆర్డినేటర్ లయన్ డాక్టర్ గంప రోహిత్ పాల్గొని బీపీ, మధుమేహ పరీక్షలు నిర్వహించి షుగర్, బీపీ తో బాధపడుతున్న వారికి ఉచిత మందులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి అధ్యక్షులు లయన్ సాదుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డయబెటీస్ ప్రపంచంలో వేగంగా విస్తరిస్తుందని డయబెటీస్ అవగాహనా లేక చాలా మంది వారిలో డయబెటీస్ ఉందన్న విషయం కూడా తెలియకుండా జీవిస్తున్నారని ఈ సందర్భంలో లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రపంచవ్యాప్తంగా డయబెటీస్ పై యుద్ధాన్ని ప్రకటించి ఉచితంగా డయబెటీస్ టెస్ట్ లను చేస్తూ అవగాహనా కల్పిస్తున్నామని అన్నారు. లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి ఆధ్వర్యంలో ప్రతీ రోజు క్యాంపులను నిర్వహిస్తూ ప్రజల్లో డయబెటీస్ పై అవగాహనా కల్పిస్తూ తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరిస్తున్నామని అన్నారు. ఈ వ్యాధిని అరికట్టడానికి 180 క్యాంపు ల ద్వారా 12,975 మందికి ఇప్పటివరకు ఉచిత పరీక్షలు నిర్వహిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ, లయన్స్ క్లబ్ సభ్యులు గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ జులై 1 వ తేది నుండి ఇప్పటివరకు 180 డయబెటీస్, బీపీ క్యాంపుల ద్వారా ప్రజల్లో చైతన్య%శీ% నింపుతున్న లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి ఉపాధ్యక్షులు లయన్ మీసాల సత్యనారాయణ, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే మొలుగూరి మనవరాలును ఆశీర్వదించిన ఎమ్మెల్యే రేవూరి



**హనుమకొండ/ పరకాల /డిసెంబర్ 24, అక్షరం న్యూస్:** పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి మనవరాలు నూతన వస్త్ర అలంకరణ కార్యక్రమం ఆదివారం పరకాల పట్టణంలోని లలిత కన్వెన్షన్ లో నిర్వహించగా ఈ కార్యక్రమానికి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. వారితోపాటు పరకాల వివిధ పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి

**హనుమకొండ/ పరకాల /డిసెంబర్ 24, అక్షరం న్యూస్:** పరకాల పట్టణం లలిత కన్వెషన్ లో జరిగిన మాజీ శాసనసభ్యులు మొలుగూరి బిక్షపతి మనవరాలు చిరంజీవి దిష్ణశ్రి నూతన వస్త్ర అలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి, ఇర్సడ్ల సదానందం, మొలుగూరి శ్రీనివాస్, దుబాసి వెంకటస్వామి, కసాగాని రాజ్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# క్రిస్మస్ వేడుకలకు పోలీసుల డేగకన్ను...!?


- భారీ భద్రత ఏర్పాటు...
- క్రిస్మస్ జాతర పై కమాండ్ కంట్రోల్ సి.సి. కెమెరాలు, డ్రోన్ కెమెరాలు
- జిల్లా అదనపు ఎస్.పి.అడ్మిన్ ఎస్. మహేందర్


**మెదక్ బ్యూరో /డిసెంబర్ 24(అక్షరం న్యూస్):** ప్రపంచ ప్రసిద్ది సి.ఎస్.ఐ. చర్చ్ లో క్రిస్మస్ వేడుకల సందర్భంగా భారీ బందోబస్త్ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా అదనపు ఎస్.పి.అడ్మిన్ . ఎస్. మహేందర్ అన్నారు. జిల్లా అదనపు ఎస్.పి.అడ్మిన్.ఎస్. మహేందర్ పర్యవేక్షణలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్.పి.అడ్మిన్.ఎస్. మహేందర్ మాట్లాడుతూ... ఆసియాలోనే అతి పెద్ద చర్చి మెదక్ లో ఉందని, చర్చిని చూసేందుకు, ఇక్కడ ప్రార్థనలు చేసేందుకు లక్షలాది మంది భక్తులు సందర్శించడం జరుగుతుందని, కావున ఈ జాతరలో భక్తులకు ఆటంకం కలుగకుండా, వాహనాల పార్కింగ్ గురించి, ట్రాఫిక్ నియంత్రణ గురించి పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అదేవిధంగా మూడు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో ఎలాంటి అవాచనీయ సంఘటనలు జరగకుండా మొత్తం 4 సెక్టార్ లను ఏర్పాటు చేసి జిల్లా అదనపు ఎస్.పి. గారి పర్యవేక్షణలో నిజామాబాద్,వికారాబాద్, సంగారెడ్డి,కామారెడ్డి జిల్లాల సిబ్బందిలో ముగ్గురు డి.ఎస్.పి.లు, 14 మంది సి.ఐ./ఆర్.ఐ.లు, 56 మంది ఎస్.ఐ./ఆర్.ఎస్.ఐ.లు, ఎ.ఎస్.ఐ./ హెడ్ కానిస్టేబుల్ లు 83 మంది, కానిస్టేబుల్ లు 175 మంది, మహిళా సిబ్బంది 75 మంది, హెూం గార్డులు 129 మంది, మరియు 8 అక్సెస్ కంట్రోల్ టీంలు, 4 దే బైనాకులర్ టీంలు, 2 రోప్ పార్టీలు, స్పెషల్ పార్టీలు, క్రైమ్ టీమ్,షీ టీమ్స్, ఎ.ఆర్. సిబ్బంది, కలిపి మొత్తం దాదాపు 535 మందితో పటిష్టమైన బందోబస్తు విధులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ జాతర బందోబస్త్ ను కమాండ్ కంట్రోల్ సి.సి. కెమెరాల మరియు డ్రోన్ కెమెరా ద్వారా నిఘా ఏర్పాటు చేశామన్నారు. అలాగే జాతరకు వచ్చే భక్తులు తమ యొక్క వాహనాలను ఎక్కడపడితే అక్కడ పార్కింగ్ చేయకుండా పార్కింగ్ కోసం కేటాయించిన స్థలాల్లోనే తమ వాహనాలను నిలుపుకోవాలని తెలిపినారు. అదేవిధంగా తమ వెంట తీసుకోని వచ్చే వస్తువులను జాగ్రత్తగా ఉంచుకోవాలని, అపరిచితులను నమ్మి తమ యొక్క వస్తువులను ఇవ్వరాదని అన్నారు. జాతరలో ఎవరైనా చిన్న పిల్లలు తప్పిపోయినట్లయితే చర్చ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పోలిస్ కంట్రోల్ రూమ్ లో వారి వివరాలు తెలిపాలని, అనుమానితంగా వుండే వస్తువులు, వ్యక్తులు పరిసర ప్రాంతాల్లో కనిపిస్తే వెంటనే పోలిస్ కంట్రోల్ రూమ్ లో తెలపాలని అన్నారు. జాతరలో భద్రతలో భాగంగా బి.డి.టీం, డాగ్ స్వాడ్ లను ఏర్పాటు చేయడం జరిగినదని, భద్రతలో విషయంలో ఎలాంటి రాజీపడకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని, అలాగే భద్రత విషయంలో ప్రజలు పోలిసు వారికి సహకరించాలని కోరారు. క్రిస్మస్ వేడుకలకు చర్చి సందర్శించే భక్తులు సుఖ సంతోషాలతో పండుగను జరుపుకోవాలని, సామాజిక దూరం పాటించాలని, ఈ సందర్భాగా జిల్లా ప్రజలకు అదనపు ఎస్.పి. గారు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపినారు. అదేవిధంగా సిబ్బంది కూడా సామాజిక దూరం పాటిస్తూ ప్రతి ఒక్కరూ మాస్కులను తప్పనిసరిగా దరించాలని సూచించారు. ఈ సంధర్భంగా బందోబస్త్ కు వచ్చిన సిబ్బందికి డ్యూటి లు వేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మెదక్ డి.ఎస్.పి. శ్రీ ఫణీంద్ర గారు, తూప్రాన్ డి.యెస్.పి శ్రీ.యాదగిరి రెడ్డి గారు మరియు ఏ.ఆర్. డి.ఎస్.పి. రంగ నాయక్ గార్లు, మరియు మెదక్ మరియు తూప్రాన్ సబ్ డివిజన్ల సి.ఐ., ఎస్.లు, మెదక్ జిల్లా ఏ.ఆర్. సిబ్బంది మరియు నిజామాబాద్, కామారెడ్డి, సంగారెడ్డి,వికారాబాద్ జిల్లాల సిబ్బంది ఉన్నారు.

**భారీ భద్రత ఏర్పాట్లు... ఎస్పీ రోహిణి ప్రియదర్శిని....**

మెదక్ పట్టణంలో గల సి.ఎస్.ఐ. చర్చ్ లో ప్రతిష్టాత్మకంగా జరిగిన క్రిస్మస్ వేడుకలు భారీ పోలీసు బందోబస్త్ నడుమ ప్రశాంతంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్.పి. శ్రీమతి పి.రోహిణి ప్రియదర్శిని ఐ.పి.ఎస్. అన్నారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ ... క్రిస్మస్ వేడుకలు సందర్భంగా మెదక్ పట్టణంలో గల ఆసియా ఖండంలోనే అతిపెద్ద చర్చిని చూసేందుకు, ప్రార్థనలు జరిపేందుకు భక్తులు సందర్శించడం జరిగిందని, ఈ జాతరలో భక్తులకు ఎలాంటి ఆటంకం కలుగకుండా, ఇబ్బందులు పడకుండా కుటుంబ సమేతంగా సుఖసంతోషాలతో వేడుకలు జరుపుకున్నారు అని తెలిపినారు. అలాగే వాహనాల పార్కింగ్ విషయంలో, ట్రాఫిక్ నియంత్రణలో పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పిక్ పాకేటింగ్, స్నాచింగ్ లాంటివి జరగకుండా పకడ్బందిగా చర్యలు తీసుకోవడం జరిగిందని, అలాగే తప్పిపోయిన చిన్నపిల్లల గురించి పోలిస్ కంట్రోల్ రూమ్ కుడా ఏర్పాటు చేసి తప్పిపోయిన చిన్నపిల్లలను సురక్షితంగా వారి తల్లితండ్రులకు, బందువులకు అప్పజెప్పటం జరిగిందని, పటిష్టమైన భద్రతా చర్యల కారణం ఎలాంటి అవాచనీయ సంఘటనలు జగలేదని ఈ సందర్భంగా తెలిపారు. ఈ ఉత్సవాల్లో ఎలాంటి అవాచనీయ సంఘటనలు జరగకుండా విధులు నిర్వహించిన పోలిస్ సిబ్బందిని అభినందించారు.





# ఇద్దరు ఎమ్మెల్యేలను సన్మానించిన క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కలువల శ్రీనివాస్





- చెన్నూరు ఎమ్మెల్యే వివేక్,బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ లకు ఘన సత్కారం

**మంచిర్యాలబ్యూరో/రామకృష్ణాపూర్, డిసెంబరు24,(అక్షరం న్యూస్) :** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రామకృష్ణాపూర్ పట్టణంలో గల సిఎస్ఐ చర్చిలో ఆదివారం చేపట్టిన ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ జి.వివేక్ వెంకటస్వామి అలాగే బెల్లంపల్లి ఎమ్మెల్యే జి.వినోద్ వెంకటస్వామిలను క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్టు కలువల శ్రీనివాస్ ఆ ఇద్దరు శాసనసభ్యులకు శాలువా కప్పి పుష్పగుచ్చం సమర్పించి ఘనంగా సత్కరించారు.ఆ సందర్భంగా కేక్ కట్ చేసి చర్చి క్రైస్తవులకు ఇద్దరు ఎమ్మెల్యేలు బహుమతులు సమర్పించారు.అనంతరం ఆ ఇద్దరూ ఎమ్మెల్యేలు క్రైస్తవులను ఉద్దేశించి అక్కడి వేదికపై ప్రసంగించారు.ఆ కార్యక్రమంలో సిఎస్ఐ చర్చి పాస్టర్ జాషువా,పాస్టర్ కోడి ఇర్మియ,చర్చి కమిటీ సెక్రటరీ డోలకల దేవిడ్,చర్చి కమిటీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు జనక్ ప్రసాద్,క్రైస్తవ ఆలయ సోదరీ సోదరులు,యువతీ యువకులు,చిన్నపిల్లలు,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నా గెలుపునకు కృషి చేసిన కుల బాంధవులకు రుణపడి ఉంటా....!

- ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడుతా.
- నా జీవితం ఉన్నంతవరకు వేములవాడ గడ్డ రుణం తీర్చుకుంటా.
- మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్.

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, డిసెంబర్ - 24 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని మున్నూరు కాపు సంఘంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిధి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు తన గెలుపునకు ప్రత్యేక కృషి చేసిన తన కుల బంధావులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ అండదండతో సంఘ అభివృద్ధికీ ప్రత్యేక కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నిరుపేదలు నేరుగా నా ఇంటికి రావచ్చుని, వారి సమస్యల పట్ల కృషి చేస్తానని, గృహలక్ష్మి పథకం కింద నిరుపేదలైన లబ్ధిదారులకు స్థలముంటే ఐదు లక్షల 4 వేల రూపాయలు అందించడానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుందని, త్వరలోనే వారికి లబ్ధి చేకూరుతుందని ఆయన అన్నారు. అనంతరం ఆయనను శాలువాలతో గజమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు బింగి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు వారాల దేవయ్య, ప్రధాన కార్యదర్శి సోమినేని మహేష్,ఉపాధ్యక్షులు కోయినేని బాలయ్య,ఉప్పుల దేవరాజు,ఆకుల శ్రీనివాస్, వరి లక్ష్మీనారాయణ,కోశాధికారి రామతిర్థపు వెంకన్న, నామాల శేఖర్, తోట వెంకటేశం, మున్నూరు కాపు ప్రచార కార్యదర్శి తోట అనీల్, కుల జాతీయ నాయకులు చిలుక రమేష్, మాజీ అధ్యక్షులు మరియు కులబాందవులు పాల్గొన్నారు.



## పాత్రికేయ మిత్రుని రిసెప్షన్‌కు హాజరైన ఖానాపూర్ మండల ప్రెస్ క్లబ్ సభ్యులు



**వరంగల్ జిల్లా/ఖానాపురం మండలం/డిసెంబర్ 24 అక్షరం న్యూస్:** మండలంలోని మంగళవారిపేట గ్రామానికి చెందిన సామాజిక తెలంగాణ పాత్రికేయుడు షేక్ హైమద్ రేష్మ దంపతుల రిసెప్షన్ కు హాజరై ఆశీర్వదించిన ఖానాపూర్ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బొడిగ మల్లేశం,గౌరవ అధ్యక్షుడు శ్రీను,ప్రధాన కార్యదర్శి గంగాధర్,సహయ కార్యదర్శి భరత్, కోశాధికారి షేక్ యాకుబ్ పాషా,సభ్యులు జలిక లింగన్న, సురేష్,భరత్ తదితరులు పాల్గొని ఆశీర్వదించారు

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) డిసెంబర్ 24 అక్షరం న్యూస్:** మండలంలోని కల్వచర్ల గ్రామానికి చెందిన నౌండ్ల లక్ష్మి కుటుంబానికి ఆదివారం రామగిరి సేవా సమితి సభ్యులు 5 వేల రూపాయిల ఆర్థిక సహాయం అందజేశారు. లక్ష్మి అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆమె భర్త రామస్వామి కి మాజీ జెడ్పీటీసీ గంట వెంకట రమణా రెడ్డి చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఆసం రాజు,మంథని రవీందర్, ఆసం మల్లేష్, రొడ్డ సందీప్, ఆసం అజయ్, ఆసం రమేష్, సి హెచ్ సాయి తేజ,యాట ప్రకాష్, యాట అనిల్, సుద్దాల శేఖర్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు

## గోదావరిఖని అమ్మాయికి సెన్సర్ బోర్డు సభ్యురాలిగా అవకాశం

**- అభినందించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్.**



**- సెన్సర్ బోర్డు సభ్యురాలిగా సిఫారసు చేసిన కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డికి,ఎంపి బండి సంజయ్ కుమార్ కు ధన్యవాదాలు తెలిపిన హరిప్రియ.**

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 24/అక్షరం న్యూస్:** గోదావరిఖని హనుమాననగర్ కు చెందిన అమ్మాయి నాయిని హరిప్రియకు కేంద్ర ఫిలిం సెన్సర్ బోర్డు సభ్యురాలిగా కేంద్ర సమాచార శాఖ నియమించారు. ఈ మేరకు కేంద్ర సమాచార శాఖ మంత్రిత్వ శాఖ నుండి ఆదేశాలు జారీ చేశారు.నాయిని హరిప్రియ హైదరాబాదు లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో జర్నలిజం పోస్టు గ్రాడ్యుయేషన్ (పీజీ)చేశారు.అలాగే హరిప్రియ హైదరాబాదులో కొన్ని చానల్స్ లలో జర్నలిస్టుగా పనిచేశారు.కాగా నాయిని హరిప్రియకు సెన్సర్ బోర్డు సభ్యురాలిగా నియామకం జరిగినందుకు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అభినందించారు.అలాగే ఇండియన్ జర్నలిస్టు యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు నాయిని మధునయ్య,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తగరం శంకర్,జిల్లా జర్నలిస్టు యూనియన్ అధ్యక్షులు ఏ రవీందర్ రెడ్డి,కోశాధికారి సిరిమల్ల మధు తదితరులు హరిప్రియకు శుభాకాంక్షలు తెలియజేశారు.కాగా తన నియమాకానికి సహకరించిన కేంద్ర మంత్రి,రాష్ట్ర భాజపా అధ్యక్షులు జీ కిషన్ రెడ్డి,కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్ లకు హరిప్రియ ధన్యవాదాలు తెలిపారు.

## సి.యం. రిలీఫ్ ఫండ్ శాంక్షన్ కాపీని బాదితులకు అందచేసిన ఎమ్మెల్యే. నాయిని...



**హన్మకొండ జిల్లా /పశ్చిమ నియోజకవర్గం /అక్షరం న్యూస్ :**హన్మకొండ లోని 57 వ డివిజన్ సమ్మయ్య నగర్ కు చెందిన పి. రాజేష్ కి కిడ్నీ చేడిపోగా అతను కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్ కొరకు నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స నిమిత్తం చేరడం జరిగింది. హాస్పిటల్ వైద్యులు కిడ్నీ డోనర్ అయిన అతని తండ్రి పి. సత్యనారాయణ మరియు తనయుడుడికి కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్ కొరకు 10 లక్షలు ఖర్చు అవుతాయని డాక్టర్ చెప్పటంతో బాధితులు స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ని కలిసి తమ సమస్యను విన్నవించగా వెంటనే వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ స్పందించి రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి ముఖ్యమంత్రి సహాయనిధి కింద రూ.5 లక్షలు వైద్య ఖర్చుల కొరకు మంజూరు చేయించాడు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు బంక సంపత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు ఘన స్వాగతం పలికిన రుద్రంగి గ్రామ ప్రజలు....!

**- అడుగడుగునా ఆది కి మంగళ హారతులతో ఆడపడుచుల నీరాజనం.**

**- ఇది నా విజయోత్సవ ర్యాలీ కాదు-నేను మీకు తెలుపుతున్న కృతజ్ఞతా ర్యాలీ: ఎమ్మెల్యే ఆది.**

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, డిసెంబర్ – 24 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా గెలుపొంది ప్రభుత్వ విప్ గా బాధ్యతలు స్వీకరించి మొట్టమొదటిసారిగా తాను పుట్టిన సొంత గ్రామమైన రుద్రంగికి విచ్చేసిన ఆది శ్రీనివాస్ కి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వాగతం పలికారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి ర్యాలీగా అంబేద్కర్ ఏరియా నుండి హనుమాన్ వీధి గుండా ఇందిరా చౌక్ నుండి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం వద్ద మొక్కులు సమర్పించుకొని బస్టాండ్ వరకు చేరుకున్నారు, ఈ ర్యాలీలో మహిళలు అడుగడుగునా మంగళహారతులతో ఆది శ్రీనివాస్ కు స్వాగతం పలుకుతూ వారి ఆనందాన్ని వ్యక్తం చేశారు, వీధుల్లో కలియ తిరుగుతూ ప్రతి ఒక్కరిని పేరుపేరునా పలకరిస్తూ వారికి తన తరపున ధన్యవాదాలు తెలియజేస్తూ వచ్చారు.

ఆటపాటలతో మహిళలు ఇటు యువకులు బృందంగా డాన్సులు చేస్తూ ర్యాలీ మొత్తం ఆనందోత్సాహంతో నిండిపోయింది రుద్రంగి మండల రైస్ మిల్ అసోసియేషన్ తరపున ఎమ్మెల్యే ఆది శ్రీనివాసును గజమాలతో సత్కరించారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఢిల్లీకి రాజైన తల్లికి కొడుకే అన్నట్టుగా నేను ఏ పదవిలో ఉన్న ఏ హెూదాలో ఉన్న గ్రామ ప్రజల ఆశీర్వాదంతో శ్రీ లక్ష్మీనరసింహస్వామి కృపతో వచ్చాయని మీ ఆదరభిమానాలు ఎల్లప్పుడూ ఉండాలని ఎప్పటిలాగే మీకు అందుబాటులో ఉంటానని రుద్రంగి గ్రామంలో వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతానని ప్రభుత్వపరమైన కార్యక్రమాలు అసెంబ్లీ సమావేశాలు ఉండడం చేత మీ మధ్యలోకి రావడానికి కాస్త ఆలస్యం జరిగిందని తెలియజేశారు.











# అంతరాలు లేని సమాజమే ధ్యేయం..



**- ఘనంగా సిపిఐ 99 వ వార్షికోత్సవాలు**

**- హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కలపల్లి శ్రీనివాసరావు**

**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 24 (అక్షరం న్యూస్):** దేశ సంపద ప్రజలందరికీ చెందాలని, వర్గ రహిత సమాజ నిర్మాణానికి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 99 సంవత్సరాలుగా ఈ దేశ ప్రజలకు స్వతంత్ర ఫలాలు అందాలని సుదీర్ఘ కాలంగా పోరాటాల నిర్వహిస్తుందని తక్కలపెల్లి శ్రీనివాసరావు అన్నారు.భారత కమ్యూనిస్టు పార్టీ ( సిపిఐ) 99వ వార్షికోత్సవాలను భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలో జెండాను ఆవిష్కరించారు. అనంతరం తక్కలపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ సిపిఐ పార్టీ సమా సమాజ స్థాపన కోసం అంతరాలు లేని నవ సమాజ నిర్మాణం కొరకు 1925 డిసెంబర్ 26న ఉత్తర ప్రదేశ్ లోని కాన్పూర్ పుట్టింది. దేశ వ్యాప్తంగా దున్నేవానికే భూమి కావాలని భూ పోరాటాలు నడిపి పేదలకు లక్షలాది ఎకరాలు భూమిని పంచిందన్నారు.

కుల,మత తత్వానికి, మతోన్మాదానికి వ్యతిరేకంగా శాంతి కోసం దేశవ్యాప్తంగా ప్రజలను చైతన్యపరిచిందన్నారు.

అదేవిధంగా తెలంగాణ ప్రాంతంలో నైజాం వెట్టిచాకిరి బానిసత్వం వ్యతిరేకంగా దొరల గడీల నుండి 3000 గ్రామాలను విముక్తి చేసి పది లక్షల ఎకరాలను పేదలకు పంచి 4,500 మంది సీపీఐ నాయకులు కార్యకర్తలు రక్త దర్పణం చేసిందని అన్నారు.

హనుమకొండ జిల్లాలో భారీ పరిశ్రమలు ఇళ్ల స్థలాలు పక్కా ఇల్లు నిర్మించుటకు కృషి చేయాలని యువత ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వం విద్య,వైద్యం అందించాలని అండర్ డ్రైనేజీ దేవాదుల ప్రాజెక్టు అసంతృప్తిగా మిగిలి ఉన్న దాన్ని పూర్తి చేయుటకు పోరాటాలు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, నాయకులు కొంగల రామచంద్రారెడ్డి, మంచాల తిరుపతి, మార్పు కృష్ణారెడ్డి, ఆదరి రమేష్ , రావుల తిరుపతి, గోడ బాలరాజు, చుంచు కుమారస్వామి, ఉపేందర్, రవి, సరిత తదితరులు పాల్గొన్నారు.



# ఇష్టరాజ్యాంగా నిధులు దుర్వినియోగం చేసిన టీబీజీకేఎస్



- ఏఐటీయూసీ తప్పుడు ప్రచారాలు నమ్మొద్దు
-ఐఎన్టియుసి తోనే కార్మికులకు మెరుగైన వేతనాలు
- కార్మికులకు ఇచ్చిన 6 గ్యారంటీలు తప్పకుండా అమలు చేస్తాం
- గడియారం గుర్తుకు ఓటేసి ఐఎన్టీయూసీ ని భారీ మెజారిటీతో గెలిపించండి
- ఐఎన్టియుసి ఆర్జీ 3 ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) డిసెంబర్ 24 అక్షరం న్యూస్:** అసమర్థత టిబిజికెస్ యూనియన్ తోనే కార్మికులకు అన్యాయం జరిగిందని ఇష్ట రాజ్యాంగ కార్మికుల నిధులు వినియోగం చేసిన ఘనత టీబీజీకేఎస్ కే దక్కుతుందని ఐఎన్టియుసి ఆర్జీ 3 ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి అన్నారు.ఆదివారం రామగిరి మండలం సెంటినరీ కాలనీలో ని ఐఎన్టీయూసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరి సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 3 లక్షలకు పైగా ఉన్న బొగ్గు గని కార్మికులకు చేతన సవరణలో కార్మికుల ప్రయోజనాలను కాపాడి మెరుగైన వేతన సవరణ జరిగేలా చూడటంలో జాతీయ కార్మిక సంఘం ఐఎన్టీయూసీ చురుకైన పాత్ర పోషించిదని అసమర్థత టిబిజికెస్ తోనే గతంలో టీ బిజి కేస్ యూనియన్ అసమర్థతతో రాజకీయ జోక్యం పెరిగి సింగరేణి సంస్థ కు సంబంధించిన నిధులను దుర్వినియోగం చేయడమే కాకుండా, ఈ ప్రాంతాన్ని అంతా కూడా నిర్వీర్యం చేసినారని అన్నారు....ఏఐటీయూసీ యూనియన్ కూడా గతంలో అనేకమైన తప్పుడు ఒప్పందాల మీద సంతకం చేసింది అని అన్నారు. ఆ యూనియన్ కు మాకు ఎటువంటి పొత్తు లేదని తెలియజేశారు.

గతంతో వాళ్లతోని పొత్తు పెట్టుకున్నందుకు గెలిచిన భూపాలపల్లి, మందమర్రి ఏరియాలో ఒక్కరికి కూడా పిట్ కమిటీలో గాని, మైన్ కమిటీలో గాని, జీఎం కమిటీలో గాని స్థానం ఇవ్వకపోగా దురుద్దేశంతో ఐఎన్టీయూసీని ఇబ్బంది పెట్టిన విషయాన్ని వివరించారు, ఏఐటీయూసీ నాయకులు దురుద్దేశంతో కార్మికులకు ఐ న్ టీయూసీ పొత్తు ఉంటుందని తప్పుడు సమాచారం ఇస్తున్నారు, కాబట్టి కార్మికులు గమనించాలని కోరినారు, అలాగే టీబీజీకేఎస్ అగ్ర నాయకులు ఐఎన్టియుసి లో కి వస్తానన్న ధూప్ ప్రచారాలను నమ్మొద్దని వారిని ఐఎన్టీయూసీలోకి రానివ్వరని తెలిపారు. ఐ ఎన్ టి యు సి గెలిచిన తర్వాత చేయబోయే పనులు గురించి వివరించారు. అందులో ఆరు గ్యారెంటీలను కార్మికులకు వివరించారు.

నూతన అండర్ గ్రౌండ్ బొగ్గు గనులను ప్రారంభించి నిరుద్యోగులకు ఉద్యోగం కల్పిస్తామని, సింగరేణి బొగ్గు గనుల ప్రైవేటీకరణను అడ్డుకుంటామని, సింగరేణి కార్మికులు అందరికీ సొంత ఇంటి పథకం కింద 250 గజాల ఇంటి స్థలం 20 లక్షల వడ్డీ లేని రుణం ఇప్పిస్తామని, మహిళా కార్మికులకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి గౌరవప్రదమైన ఉద్యోగం ఇప్పిస్తామన్నారు. కార్మికులు ఉద్యోగులు ఆలోచించి అమూల్యమైన ఓటును గడియారం గుర్తుకు వేసి ఐఎన్టీయూసీని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సీనియర్ కార్యదర్శులు ఎన్ శ్రీనివాసరావు, కార్యదర్శి సందెల కుమార్, పిట్ సెక్రటరీ ఉయ్యాల కుమారస్వామి, పివి గౌడ్, ఓడేటి చంద్రశేఖర్, ఓదేలు, సమ్మిరెడ్డి, నారాయణ, రవీందర్, శ్రీనివాస్ రెడ్డి, పెద్ది సమ్మయ్య, కాసిం, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో రాజకీయ జోక్యం, ప్రభుత్వ జోక్యం ఉండరాదు..

- ఐ ఎన్ టి యు సి లో నుంచి టీబీజీకేఎస్లోకి టీబిజీకేఎస్ నుండి ఐఎన్టిఈసిలోకి చేరుతూ దొంగలందరూ ఒకే చోట ఉన్నారు.
- రాజకీయ పార్టీల జోక్యంతో ఉన్న యూనియన్లను నమ్మకండి. వందేళ్లకు పైగా సుదీర్ఘ చరిత్ర కలిగిన కార్మికుల పక్షంగా నిలబడే ఏఐటీయుసి చుక్క గుర్తుకు ఓటు వేసి గెలిపించండి.
- ఏఐటీయూసీ అధ్యక్షులు సీతారామయ్య.



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 24/అక్షరం న్యూస్:** సింగరేణిలో రాజకీయ జోక్యం ప్రభుత్వ జోక్యం ఉండరాదని రాజకీయ పార్టీలకు అనుబంధంగా ఉన్న కార్మిక సంఘాలైన టీబీజీకేఎస్ ఐఎన్టీయూసీ లతో కార్మికులకు అన్యాయం జరుగుతుంది తప్ప న్యాయం జరగదని ఆ రెండు యూనియన్లు ఒక యూనియన్ నుండి ఇంకో యూనియన్లకు మారుతూ దొంగలందరూ ఒకే చోట చేరారని కార్మికులు గమనించి కార్మికుల పక్షాన నిలిచే సుదీర్ఘ పోరాటాల త్యాగాల చరిత్ర కలిగిన ఏఐటీయూసీ చుక్క గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ యూనియన్ అధ్యక్షులు సీతారామయ్య కార్మిక వర్గాన్ని కోరారు.

ఆదివారం గోదావరిఖని భాస్కరరావుభవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీతారామయ్య తో పాటు రాష్ట్ర ఐ టి సి అధ్యక్షులు యూసఫ్ లు మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్న సమయంలో గుర్తింపు సంఘం గా ఉన్న టీబీజీకేఎస్ కార్మికులకు ఓరుగపెట్టింది ఏమీ లేదని సింగరేణి నిధులను స్వాహా చేసి సంస్థలు దివాలా తీసింది అని కొత్తగా భూగర్భ ఘనులను ప్రారంభించలేదని వారన్నారు అదేవిధంగా గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా ఐఎన్టీయూసీ సింగరేణి దివాలా తీసేందుకు ప్రయత్నించిందని రాజకీయ పార్టీల జోక్యంతో ఉన్న టీబీజీకేఎస్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఐఎన్టియూసి లో ప్రభుత్వం పై ఒత్తిడి తేలేదని ప్రభుత్వ జోక్యం రాజకీయ పార్టీల జోగ్యంతో ఆ యూనియన్లు కార్మికులకు న్యాయం చేయలేదని కాంగ్రెస్ నుండి టీబీజీకేఎస్లోకి టీబీజీకేఎస్ నుండి ఐఎన్టీయూసీ లోకి చేరుతున్న దొంగలు అందరూ ఒకే చోట కూడుతున్నారని ఇలాంటి యూనియన్లను కార్మిక వర్గం నమ్మవద్దని వందేళ్లకు పైగా ఎన్నో ఉద్యమ పోరాటాలు కార్మికుల పక్షాన నిలిచి ప్రాణ త్యాగాలు చేసిన ఏఐటియుసి నాయకత్వాన్ని ప్రశ్నించే గొంతును గెలిపించాలని అధికారం ఉన్నా లేకున్నా నిరంతరం కార్మిక సమస్యలపై పోరాటాలు సమ్మె చేసి హక్కుల సాధన దిశగా ఉద్యమిస్తున్న ఏఐటియుసి చుక్క గుర్తుకు ఓటు వేసి ఈనెల 27న జరిగే గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసిని గెలిపించాలని వారు కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేశారు యాజమాన్య తొత్తు సంఘాలకు బుద్ధి చెప్పాలని సింగరేణి కార్మిక గుర్తింపు సంఘం ఎన్నికలను అన్ని విధాల అడ్డుకునేందుకు వాయిదా వేసేందుకు ప్రయత్నించిన 11 కార్మిక సంఘాలను చిత్తుగా ఓడించాలని కార్మికుల పక్షాన నిలబడుతూ న్యాయమైన డిమాండ్ల కోసం పోరాడుతూ ప్రతికణం కార్మిక సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఉద్యమిస్తున్న ఏఐటిసి చుక్క గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కార్మిక వర్గాన్ని కోరారు విలేకరుల సమావేశంలో కేంద్ర కమిటీ నాయకులు కవ్వంపల్లి స్వామి,ఆరెల్లి పోచం,కన్నం లక్ష్మీనారాయణ మడ్డి ఎల్లయ్య గౌడ్, రంగు శ్రీనివాస్,మోహన్,గోవర్ధన్, ప్రభుదాస్,గోడిసెల నరేష్,భోగ సతీష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## గౌరవ డాక్టరేట్ అందుకున్నా ఆరుముళ్ళ రాజు

- సేవా దృక్పథంతో అవార్డు కైవసం



**మంచిర్యాలబ్యూరో,డిసెంబరు24,(అక్షరం న్యూస్):** సింగరేణిలో వార్డ్ అసిస్టెంట్ గా పని చేస్తున్నా జేసీ ఆరుముళ్ళ రాజు సోక్రటీస్ సోషల్ యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ పొందారు.ఆ క్రమంలో చూస్తే..మంచిర్యాల జిల్లా కేంద్రంలోని శ్రీరాంపూర్ లో గల విశ్వశాంతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో రాజు పదవ తరగతి వరకు చదువుకున్నాడు.దాంతో ఆర్ముల్ల రాజు 2010 నుంచి ఇప్పటివరకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఆ నేపథ్యంలోనే 2013లో సెవెన్ స్టెప్స్ యూత్ క్లబ్ ప్రారంభించి అనేక సేవా కార్యక్రమాలు ఆయన నిర్వహించడం జరిగింది.అలాగే బాక్సింగ్ క్రీడాకారుడిగా కోచ్గా కూడా ఎంతోమంది క్రీడాకారులను తయారు చేశాడు.కాగా ఉస్మానియా యూనివర్సిటీ నుంచి సివిల్ ఇంజనీరింగ్ లో మాస్టర్ డిగ్రీ పొందినటువంటి రాజు వివిధ ఇంజనీరింగ్ కాలేజీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా సైతం పని చేస్తూ కొన్ని వందల మంది విద్యార్థులకు దిశా నిర్దేశం చేసాడు.అయితే 2018లో సింగరేణి ఉద్యోగంలో చేరిన పిమ్మట ఆ బొగ్గు సంస్థలా సింగరేణి మజ్దూర్ అసోసియేషన్ స్థాపించి అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.అదేవిధంగా జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ ద్వారా సింగరేణిలోని వీటీసీలో చాలావరకు మోటివేషన్ క్లాసులు,బ్లడ్ డొనేషన్ క్యాంపులు పాఠ్యపుస్తకాల పంపిణీ అవయదానాలు పలు రకాల సేవ కార్యక్రమాలు చేసినందుకుగాను సోక్రటీస్ సోషల్ యూనివర్సిటీస్ నిర్వాహకులు జేసీ ఆరుమూళ్ళ రాజు యొక్క సేవా దృక్పథం గుర్తించి ఆయనకు గౌరవ డాక్టరేట్ ను అందించడం జరిగింది.

## సింగరేణి ఎన్నికల్లో బిఎంఎస్ కాగడ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

- సీఎం పిఎఫ్ 900 కోట్ల స్వాహా కుంభకోణంపై సిబిఐ విచారణ చేపట్టాలి.
- కార్మికులకు న్యాయమైన సమస్యలు పరిష్కరించే యూనియన్ నే గెలిపించండి.
- బి ఎం ఎస్ అధ్యక్షులు కొత్త కాపు లక్ష్మారెడ్డి.



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 24/అక్షరం న్యూస్:** ఈనెల 27న సింగరేణి వ్యాప్తంగా జరిగే గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే యూనియన్ నే కార్మికులు గెలిపించాలని సింగరేణి కార్మికుల మనుగడ కోసం జీవితాంతం గుర్తుండేలా జేబీసీసీఐ ఒప్పందం చేసిన బిఎంఎస్ కాగడ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ యూనియన్ అధ్యక్షుడు కొత్త కాపు లక్ష్మారెడ్డి కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం గోదావరిఖని గాంధీ నగర్ లోని బిఎంఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలకు జరుగుతున్న ఎన్నికల్లో రాజకీయ జోక్యం లేని రాజకీయాలకు అతీతంగా కార్మికులకు ఏ యూనియన్ అయితే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారో ఆ యూనియన్ నే గెలిపించాలని కోరారు.సీఎం పిఎఫ్ ధన్బాద్ హెడ్ ఆఫీస్ లో 900 కోట్ల స్వాహా కుంభకోణం జరిగిందని దీనిపై సిబిఐ విచారణ చేపట్టాలని తమ యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టామని మిగతా యూనియన్లు కార్మికుల న్యాయమైన సీఎం పిఎఫ్ గురించి ఏనాడు ప్రశ్నించలేదని ఆరోపించారు. జేబీసీసీఐ 10వ వైజ్ బోర్డు 11వ వెజ్ బోర్డ్ ఒప్పందాలలో ఏఐటియుసి,బిఎంఎస్ చారిత్రాత్మక ఒప్పందం చేసి కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చిందని అన్నారు.సింగరేణి కార్మికుల ఓట్లు అభ్యర్థించే హక్కు కేవలం ఈ రెండు కార్మిక సంఘాలకే ఉందని అన్నారు.సింగరేణి కార్మికుల గుర్తింపు సంఘం ఎన్నికలలో వాయిదా వేసేందుకు సిఐటియు హెచ్ఎంఎస్ ఐఎన్టీయుసీలు కుట్రలు పన్నాయని ఎన్నికల నిర్వహణ కోసం ఏఐటియుసి నిరంతర పోరాటం చేసిందని వారు గుర్తు చేశారు.సింగరేణి క్యాంటీన్లో నాణ్యమైన అల్పాహారం అందించడం లేదని అత్యాధునిక సాంకేతికంగా అభివృద్ధి చెందిన దేశంలో సింగరేణి కార్మికులకు ఇప్పటికీ ట్రంకు పెట్టెను ఇనుప పెట్టెను ఇవ్వడం యాజమాన్యం సిగ్గుచేటని ఇప్పటికైనా కార్మికులకు డ్రెస్సింగ్ రూమ్ దుస్తులు మార్చుకునే గదులను వస్తువులను భద్రపరిచేందుకు ఇనుప పెట్టెలు కాకుండా నాణ్యమైన సామాగ్రి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.సింగరేణి కార్మికుల ఇన్కమ్ టాక్స్ పెర్క్స్ పై కేంద్రంతో ఒప్పించి అమలు చేసే బిఎంఎస్ ను ఆదరించి కాగడ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు.ఈ విలేకరుల సమావేశంలో పుల్యాల రాజి రెడ్డి హెచ్ఎంఎస్ నాయకులు యాదగిరి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య నిత్యన్న సత్రం సంఘం ఆత్మీయ సమ్మేళ కార్యక్రమంలో పాల్గొన్న ఆది...!

- ఆర్యవైశ్యులకు అండగా ఉంటానన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, డిసెంబర్ - 24 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ఆర్యవైశ్య నిత్యన్నదాన సత్రం ఆత్మీయ సమ్మేళ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులను ఉద్దేశించి ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల్లో తన గెలుపునకు కృషి చేసిన సంఘ సభ్యులకు ఆయనే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో సంఘ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని ఆర్యవైశ్య సంఘ నాయకులకు ఆయన హామీ ఇచ్చారు. ఏలాంటి సమయంలో నైనా అండగా ఉంటానని తన సేవలు వినియోగించుకోవాలని వారికి ఆయన సూచించారు. అనంతరం సంఘ సభ్యులు ఎమ్మెల్యే ఆది శ్రీనివాసు కు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బుస్స శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొత్తపెల్లి శ్రీనివాస్, క్యాషియర్ కట్కమ్ కిషన్, కార్యదర్శి కట్కూరి శ్రీనివాస్, ఫుడ్ కమిటీ చైర్మన్ బుస్సా దశరథం, రెనలేషన్ చైర్మన్ నగబోతు రవీందర్, సేవ కమిటీ చైర్మన్ కటకం జనార్ధన్, ఫుడ్ కమిటీ డైరెక్టర్ ధైత సతీష్ కుమార్, ఆడిట్ నల్ల ప్రభాకర్, మేనేజర్ మదూరి శ్రీనివాస్, అగ్రహారం ఆలయ మాజీ చేర్మెన్ పాత రమేష్, పట్టణ ప్రముఖ డాక్టర్ మనోహర్, కాంగ్రెస్ నాయకులు ధైత కుమార్, బాశెట్టి రవీందర్, చీకోటి శ్రీహరి, కొత్త అనిల్, ఆర్యవైశ్య సంఘ నాయకులు కటకం నాగరాజు, పబ్బ నాగరాజు, చేపూరి శ్రీనివాస్, చీకోటి అశోక్, నాయకులు పాల్గొన్నారు.





